RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

తెలంగాణ తల్లి

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in



ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :203 గురువారం , సెప్టెంబర్ 13, 2025, పేజీలు -20 వెల :5/-

## జూబ్లీహిల్స్ బై పోల్ అంతు చిక్కని సైలెంట్ ఓటింగ్...!

- తమదే గెలుపు అంటూ కాంగ్రెస్ మెజార్టీ లెక్కలు.
- ఓటర్లు అనుకూల తీర్పు ఇచ్చారంటూ బిఆర్ఎస్.
- బీజేపీకి తగ్గిన ఓటు ఎవరికి మళ్లింది...?




**తెలంగాణపత్రికబ్యూరో,తెలంగాణపత్రిక:** జూబ్లీహిల్స్ బైక్ పోల్ ముగిసింది. మెజార్టీ ఎగ్జిట్ పోల్స్ కాంగ్రెస్ కే అనుకూలంగా ఇచ్చాయి.ఇక తమదే గెలుపు అంటూ కాంగ్రెస్ మెజార్టీ లెక్కలు వేస్తోంది.బీఆర్ఎస్ కే ఓటర్లు అనుకూల తీర్పు ఇచ్చారంటూ ఆ పార్టీ నేతలు విశ్లేషణ చేస్తున్నారు.బీజేపీకి మాత్రం గతం కంటే ఈ సారి ఓటింగ్ తగ్గినట్లు సర్వే సంస్థలు చెబుతున్నాయి. బీజేపీకి తగ్గిన ఓటు ఎవరికి మళ్లింది. అదే విధంగా సర్వేకు అంతుచిక్కని విధంగా కొంత ఓటింగ్ ఉన్నట్లు ప్రధాన పార్టీలు అంగీకరిస్తున్నాయి. మరి,ఆ ఓటింగ్ ఎవరికి మళ్లింది, డివిజన్ల వారీగా పార్టీల లెక్కలు ఏంటీ, ఇప్పుడు ఇదే అసలు ఫలితంలో కీలకంగా మారబోతోంది.ప్రతిష్ఠాత్మకంగా మారిన జూబ్లీహిల్స్ పోరులో ఎగ్జిట్ పోల్స్ కాంగ్రెస్ వైపే మొగ్గు



చూపాయి. కాంగ్రెస్ కే ఓటర్లు పట్టం కట్టారని మెజార్టీ సంస్థలు తేల్చాయి.రెండు నుంచి ఎనిమిది శాతం వరకు కాంగ్రెస్ కు బీఆర్ఎస్ కంటే ఆధిక్యత ఉంటుందని అంచనా వేసాయి.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో 48.24 శాతం పోలింగ్ జరిగింది. కాంగ్రెస్ తొలి నుంచి ఇక్కడ వ్యూహాత్మకంగా వ్యవహరించటంతో పాటుగా ఎంఐఎం మద్దతుతో మిగతా2లో

## కాళేశ్వరం పునరుద్ధరణ పై కసరత్తు



### ఎలా ముందుకు వెళ్లాలన్న దానిపై చర్చలు
### అధికారులతో సచివాలయంలో మంత్రి ఉత్తమ్ సమీక్ష

**తెలంగాణ పత్రిక ప్రతినిధి**

కాళేశ్వరం పునరుద్ధరణపై శాస్త్రీయ విధానంలో చేపట్టేందుకు కసరత్తు చేస్తున్నామని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. భారీ వ్యయంతో నిర్మించిన ఆనకట్టల పునరుద్ధరణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు. అయితే ఎలా ముందుకు వెళ్లాలన్న దానిపై కసర్తతు జరుగుతోందన్నారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టల పునరుద్ధరణకు శాస్త్రీయ, సాంకేతిక విధానంలో కసరత్తు జరుగుతోందని మంత్రి ఉత్తమ్ తెలిపారు. ఆనకట్టల పునరుద్ధరణ సహా నీటిపారుదలశాఖకు సంబంధించిన వివిధ అంశాలపై ఉన్నతాధికారులు, ఇంజనీర్లతో మంత్రి సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. గత బిఆర్ఎస్




హయాంలో భారీ వ్యయంతో నిర్మించిన ఆనకట్టల పునరుద్ధరణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు. మేడిగడ్డ ఆనకట్ట దెబ్బతినడానికి..అన్నారం, సుందిళ్ల ఆనకట్టలో లీకేజీలకు గల కారణాలు, వైఫల్యాలను విజిలెన్స్, ఎన్డీఎస్ఏ, జ్యుడీషియల్ కమిషన్ నివేదికలు పేర్కొన్నాయని తెలిపారు. డిజైన్లు - నిర్మాణం - నిర్వహణలో లోపాలు, సరైన నమూనా అధ్యయనాలు లేకపోవడాన్ని ఎన్డీఎస్ఏ నివేదిక ప్రధానంగా ప్రస్తావించిందని.. ఆర్థికపరమైన అవకతవకలు, ప్రణాళికాలోపాలను జ్యుడీషియల్ కమిషన్ పేర్కొందని -మిగతా2లో




## కాళేశ్వరంపై విచారణ జనవరికి వాయిదా

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** కాళేశ్వరం కమిషన్‌పై విచారణను హైకోర్టు జనవరి రెండో వారానికి వాయిదా వేసింది. ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయడానికి 4 వారాల గడువు ఇచ్చింది. ప్రభుత్వ కౌంటర్‌కు సమాధానం ఇచ్చేందుకు పిటిషనర్లకు మరో 3 వారాలు గడువు ఇచ్చింది. కేసీఆర్‌తోపాటు హరీశ్‌రావు -2లో

## బిఆర్ఎస్, కాంగ్రెస్ దొందూదొందే

- -ఇరు పార్టీల పాలనలో నల్లగొండకు అన్యాయం
- -కృష్ణాజలాలు అందించడంలో రెండు ప్రభుత్వాలు విఫలం
- -ఆస్పత్రిలో కనీస వసతులు కల్పించలేక పోయారు
- -జాగృతిజనం బాటలో కవిత ఘాటు విమర్శలు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణ వచ్చాక కూడా నల్లగొండ జిల్లాకు కృష్ణా జలాలు అందలేదని నల్లగొండ జిల్లా కేంద్రంలో కల్వకుంట్ల కవిత మీడియాతో మాట్లాడుతూ అన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు నల్లగొండ జిల్లాకు సాగునీరు అందించడంలో విఫలం అయ్యాయి. ప్రభుత్వాలను అడిగేందుకు, నిలదీసేందుకే జాగృతి జనం బాట చేపట్టామని అన్నారు. జాగృతి జనం బాట'లో భాగంగా నల్లగొండ జిల్లాలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పర్యటిస్తున్నారు. -2లో



## మేడారంలో మంత్రుల పర్యటన

- పనులను పర్యవేక్షించిన మంత్రులు
- భక్తులకు ఇబ్బంది లేకుండా సకాలంలో పూర్తికి చర్యలు




**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** మేడారంలో భక్తులకు అసౌకర్యం కలుగకుండా నిర్మాణ పనులు జరుగుతున్నాయని.. అనుకున్న సమయానికి పనులు పూర్తి చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. పదికోట్ల మంది భక్తులు వచ్చినా దర్శనానికి ఇబ్బందులు లేకుండా పనులు చేస్తున్నామని



తెలిపారు. మేడారంలో తెలంగాణ మంత్రులు పర్యటించారు. బుధవారం మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ మేడారం చేరుకుని... అక్కడి పునర్నిర్మాణ పనులను పరిశీలించారు. ఆపై వనదేవతలను దర్శించుకున్నారు. అనంతరం మంత్రులు మీడియాతో మాట్లాడారు. ఆదివాసీల మనోభావాలను గౌరవిస్తూ పనులు చేస్తున్నామని... ఆదివాసీ పూజారులఆలోచనతోనే పనులు జరుగుతున్నాయని మంత్రి -మిగతా2లో



## ఢిల్లీ చేరుకున్న ప్రధాని మోడీ

### ఆస్పత్రిలో క్షతగాత్రులకు పరామర్శ

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఢిల్లీ పేలుడు ఘటనలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బుధవారంనాడు పరామర్శించారు. రెండ్రోజుల భూటాన్ పర్యటన ముగించుకుని వచ్చిన ప్రధాని ఆ వెంటనే లోక్‌నాయక్ జయప్రకాష్ ఆసుపత్రికి వెళ్లారు. బాధితులతో నేరుగా మాట్లాడి త్వరగా కోలుకోవాలని అభిలషించారు. వైద్యులు, అధికారులతో మాట్లాడారు. బాధితుల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రధాని రాక కోసం -మిగతా2లో

## స్టార్టప్‌లు పెట్టేవారికి ప్రోత్సాహం

### యువత కొత్త ఆలోచనలతో రావాలి
### మంత్రి శ్రీధర్‌బాబు పిలుపు



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** యువత సరికొత్త ఆలోచనలతో ముందుకు రావాలని మంత్రి శ్రీధర్‌బాబు పిలుపునిచ్చారు. ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలని అన్నారు. ఎన్నో అవకాశాలు ఉన్నాయని, వాటిని అందిపుచ్చు కోవాలన్నారు . రాయదుర్గం టీ హబ్‌లో నిర్వహించిన ఔత్సాహిక పారిశ్రామికవేత్తల సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు.సాహసాలు చేసినప్పుడే మిగతా2లో

## బాంబు పేలుళ్లపై విమర్శలు అర్థరహితం

### సోషల్ మీడియా విమర్శలపై మండిపడ్డ ఎంపి




**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఢిల్లీ ఎర్రకోట బాంబు పేలుళ్ల ఘటనని పలువురు ప్రముఖులు తీవ్రంగా ఖండిస్తున్నారు. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వానికి పలువురు సోషల్ మీడియా వేదికగా మద్దతు తెలుపుతున్నారు. అయితే పేలుళ్ల ఘటనలో ఎవరున్నా వదలబోమని ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీవ్రంగా హెచ్చరించిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో మొత్తం 12 మంది చనిపోయారు. అయితే, ఢిల్లీ బాంబు పేలుళ్ల ఘటనపై బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఘటనపై సోషల్ మీడియాలో బీజేపీ ప్రభుత్వంపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా బుధవారం సంగారెడ్డిలోని మిగతా2లో

## ఉగ్రకుట్రలో పాల్గొన్న వారంతా వైద్యులే

### టెర్రర్ మాడ్యూల్ వెనక ఇమామ్ ఇర్ఫాన్ అహ్మద్
### పోలీసుల అదుపులో కాశ్మీర్‌కు చెందిన అహ్మద్

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఫరీదాబాద్‌లో భద్రతాధికారులు నిర్వహించిన ఆపరేషన్‌లో ఉగ్ర కుట్రల్లో భాగమైనవారు వైద్యులని తేలడం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. తాజాగా ఈ టెర్రర్ మాడ్యూల్ వెనక ఉన్న ప్రధాన సూత్రధారిని కూడా అధికారులు గుర్తించారు. అతడే ఇమామ్ ఇర్ఫాన్ అహ్మద్. జమ్మూకశ్మీర్ పోలీసులు ఇప్పటికే ఇర్ఫాన్‌ను అరెస్టు చేశారు. అతడి గురించి ఆరాతీయగా.. కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఇర్ఫాన్‌ది జమ్మూకశ్మీర్‌లోని షోపియాన్ ప్రాంతం. వైద్య విద్యార్థులకు ఉగ్రవాద భావజాలాన్ని నూరిపోయడంలో కీలక పాత్ర పోషించినట్లు తెలుస్తోంది. గతంలో అతడు శ్రీనగర్‌లోని మిగతా2లో

## పాడి కౌశిక్ రెడ్డిపై పోలీస్ కేసు



**తెలంగాణపత్రికప్రతినిధి:** హైదరాబాద్ మధురానగర్ పీఎస్‌లో పాడి కౌశిక్ రెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేశారు. మంగళవారం ఎన్నికల సంద ర్భంగా యూసఫ్‌గూడ వద్ద కౌశిక్ రెడ్డి హల్చల్ చేశారు. తన అనుచరులతో కలిసి మహమ్మద్ ఫంక్షన్ హాల్లోకి కౌశిక్ రెడ్డి దూసుకెళ్లారు. పోలీసు లు వద్దని చెప్పినా వినకుండా కౌశిక్ రెడ్డి లోపలికి నెట్టుకెళ్లారు. దీంతో ఉద్రిక్తతలు రెచ్చగొట్టే ప్రయత్న ం చేశారంటూ కౌశిక్‌పై కేసు నమోదయింది. ట్రేస్ పాస్‌తో పాటు న్యూసెన్స్ కేసును కూడా మధురానగర్ పోలీసులు నమోదు చేశారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS

# ఢిల్లీ చేరుకున్న ప్రధాని మోడీ

**-మొదటి పేజీ తరువాయి:** ప్రధాని రాక కోసం ఆసుపత్రి ప్రధాన ద్వారం వద్ద మీడియా వేచి ఉండటంతో ఆయన ఆసుపత్రిలో వెనుక వైపునున్న ప్రత్యేక గేటు ద్వారా లోపలకు వెళ్లారు. ఢిల్లీలో పేలుడుకు బాధ్యులైన వారిని విడిచిపెట్టే ప్రసక్తే లేదని, వారిని చట్టం ముందు ఉంచుతామని పేలుడు ఘటన అనంతరం మోదీ స్పష్టం చేశారు. ఢిల్లీ పేలుడు దుర్ఘటనలో 12 మంది ప్రాణాలు కోల్పోగా, 20 మందికి పైగా గాయపడ్డారు. ఈ ఘటనపై ఎన్ఐఏ దర్యాప్తు చేపట్టింది. ఈ క్రమంలో ఆసపత్రికి చేరుకున్న వెంటనే చికిత్స పొందుతున్న వారిని నేరుగా పరామర్శించారు. వారికి ధైర్యం చెప్పారు.

# స్టార్టప్‌లు పెట్టేవారికి ప్రోత్సాహం

**-మొదటి పేజీ తరువాయి:** సాహసాలు చేసినప్పుడే విజయం దక్కుతుందని పేర్కొన్నారు. ఉన్నత స్థానానికి చేరుకోవాలనే లక్ష్యం పెట్టుకుని ఆ దిశగా కష్టపడాలన్నారు. చిన్న, మధ్యతరహా పరిశ్రమలను ప్రోత్సహించేందుకు కొత్త విధానం తెచ్చినట్లు వివరించారు. వీటి ద్వారా స్వం శక్తులుగా ఎదగాలన్నారు. అంకుర పరిశ్రమలు రూ.వంద కోట్ల టర్నోవర్‌కు చేరుకోవాలి. స్టార్టప్‌లకు సాయం చేసేందుకు మా ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఇవాళ ప్రపంచమంతా మనవైపు చూస్తోంది. వినూత్న ఆలోచనలతో ముందుకొచ్చే వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుంది. ఇతర దేశాల్లోని అవకాశాల కోసం చూడవద్దు. ఇతర దేశాలు మనపై ఆధారపడే స్థితిక మనం ఎదగాలని శ్రీధర్‌బాబు అన్నారు.

# ఉగ్రకుట్రలో పాల్గొన్న వారంతా వైద్యులే

**-మొదటి పేజీ తరువాయి:** జమ్మూకశ్మీర్ పోలీసులు ఇప్పటికే ఇర్ఫాన్‌ను అరెస్టు చేశారు. అతడి గురించి ఆరాతీయగా.. కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఇర్ఫాన్‌ది జమ్మూకశ్మీర్‌లోని షోపియాన్ ప్రాంతం. వైద్య విద్యార్థులకు ఉగ్రవాద భావజాలాన్ని నూరిపోయడంలో కీలక పాత్ర పోషించినట్లు తెలుస్తోంది. గతంలో అతడు శ్రీనగర్‌లోని ప్రభుత్వ వైద్యకళాశాలలో పారామెడికల్ సిబ్బందిగా పని చేశాడు. నౌగామ్‌లోని ఓ మసీదులో కలిసిన విద్యార్థులతో సంబంధాలు కొనసాగించాడు. పాక్‌కు చెందిన జైషే మహమ్మద్ ఉగ్ర సంస్థ నుంచి ప్రేరణ పొందిన ఇర్ఫాన్.. ఫరీదాబాద్‌లోని వైద్య విద్యార్థులకు ఉగ్రవాద భావజాలాన్ని నూరిపోసినట్లు తెలుస్తోంది. జైషేకు సంబంధించిన వీడియోలను పదేపదే విద్యార్థులకు చూపించినట్లు సమాచారం. ఇంటర్నెట్ కాల్స్‌తో అఫ్గానిస్థాన్‌లోని కొంతమందితో సంప్రదింపులు జరిపినట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఉగ్రవాద భావజాలాన్ని విద్యార్థుల్లో అణువణువునా నింపినట్లు నిఘా వర్గాలు పేర్కొన్నాయి. డాక్టర్ ముజమ్మిల్, ఉమర్‌లు ఈ మిషన్‌లో చురుగ్గా ఉన్నట్లు తెలుస్తోంది. మొత్తం మాడ్యూల్‌ను ఇర్ఫాన్ రూపొందించినట్లు నిఘా వర్గాలు తెలిపాయి. ఈ మాడ్యూల్ బయటపడిన నేపథ్యంలో భయాందోళనకు గురైన ఉమర్ దిల్లీ పేలుడుకు కారణమైనట్లు తెలుస్తోంది. ఉమర్‌కు ఇర్ఫాన్‌తో ప్రత్యక్ష సంబంధాలు ఉన్నట్లు వెల్లడైంది. ఇక, ఇటీవల అరెస్టయిన డాక్టర్ షాహిన్ ఈ మాడ్యూల్‌కు ఫైనాన్షియర్‌గా ఉన్నట్లు నిఘా వర్గాలు తెలిపాయి.

# దొంగతనం చేస్తూ పట్టుబడ్డ బిటెక్ విద్యార్థి

**-జల్సాలకు అలవాటు పడి దొంగగా అవతారం**

**సూర్యాపేట,తెలంగాణ పత్రిక :**

ఏపీకి చెందిన ఓ యువకుడు ఈజీ మనీ కోసం తెలంగాణలో చోరీలు చేస్తూ పట్టుబడ్డాడు. అయితే నిందితుడు పోటీ పరీక్షలు రాసినా.. ఉద్యోగం రాకపోవడంతో.. జల్సాలకు అలవాటు పడి చోరీలు చేస్తున్నాడు. సూర్యాపేట జిల్లాలోని వేపల సింగారంలో చోరీ చేసి పారిపోతుండగా.. పోలీసులు పట్టుకున్నారు. ప్రస్తుతం నిందితుడిని పీఎస్ కు తరలించారు. ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి మండలం భీమవరం గ్రామానికి చెందిన పెనుగొండ మల్లికార్జున్ రెడ్డి బీటెక్ పూర్తి చేశాడు. కాంపీటేటివ్ ఎగ్జామ్స్ కు ప్రిపేర్ అయినప్పటికి ఉద్యోగం రాలేదు. దీంతో జల్సాలు, ఈజీ మనీ కోసం చోరీలు చేస్తున్నాడు. అయితే దొంగతనం చేసిన సొమ్ముతో బెట్టింగ్ ఆడి.. డబ్బులు పోగొట్టుకునే వాడు. ఈ క్రమంలో సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ మండలం వేపలసింగారంలో దొంగతనానికి పాల్పడ్డాడు. గ్రామంలోని ముడెం గోపిరెడ్డి ఇంటికి తాళం వేసి వ్యవసాయ పొలం వద్దకు వెళ్లాడు. ఇదే అదునుగా భావించిన మల్లికార్జున్ రెడ్డి తాళం పగలగొట్టి బీరువాలో ఉన్న బంగారు ఆభరణాలు, రూ.90 వేల నగదు దొంగిలించాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న హుజూర్‌నగర్ పోలీసులు సీసీ కెమెరాలను పరిశీలించి దర్యాప్తు ప్రారంభించారు. చోరీ చేసిన సొమ్మును అమ్మేందుకు వెళుతుండగా.. అక్కడే వాహనాలు తనిఖీలు చేస్తున్న పోలీసులకు అనుమానాస్పదంగా కనిపించాడు. దీంతో మల్లికార్జున్ రెడ్డిని అదుపులోకి తీసుకుని విచారించారు. గతంలో ఖమ్మం జిల్లా చింతకాని మండల పరిధిలోని ప్రొద్దుటూరు, సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం అమీనాబాద్‌లో తాళాలు వేసిన ఇళ్లను టా-గ్గెట్ చేసి నగదు, బంగారాన్ని దొంగిలించినట్లు పోలీసులు వెల్లడించారు. అనంతరం నిందితుడి నుంచి 51.78 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.2,85,000 నగదు, బైక్, ఫోన్ స్వాధీనం చేసుకున్నారు పోలీసులు.

# ఆత్మాహుతి దాడిలో మరో కారు

**-గుర్తించిన కారు కోసం గాలింపు**

**న్యూఢిల్లీ,తెలంగాణ పత్రిక :**

ఎర్రకోట దగ్గర పేలుడు ఘటనపై దర్యాప్తు ముమ్మరమైంది. ఈ ఆత్మాహుతి దాడి ఘటనలో ముష్కరులు మరో కారును కూడా ఉపయోగించినట్లు నిఘా సంస్థలు కనిపెట్టాయి. వీరు ఉపయోగించినట్టు భావిస్తున్న ఎరుపురంగు ఎకోస్పోర్ట్ కారు కోసం పోలీసులు ప్రస్తుతం గాలిస్తున్నారు. ఈ కారు డాక్టర్ ఉమర్ పేరుతో రిజిస్టర్ అయిందని, కారు నెంబర్ డిఎల్ 10సికె 0458 అని నిఘా సంస్థలు గుర్తించాయి. దీంతో అన్ని పోలీస్ స్టేషన్లు, పోలీస్ పోస్టులు, బోర్డర్ చెక్‌పాయింట్లను పోలీసులు అప్రమత్తం చేశారు. ఢిల్లీ పేలుడు ఘటనతో సంబంధం ఉన్న జైష్ మాడ్యూల్ నుంచి పోలీసులు రాబట్టిన సమాచారం ప్రకారం టెర్రర్ ఆపరేటివ్స్ అయిన డాక్టర్ ఉమర్, అమీర్‌లు ఢిల్లీ నుంచి మరో రెండు కార్లు సేకరించినట్టు బయటపడింది. ఉగ్ర కుట్రలో ఈ కార్లను ఉపయోగించినట్టు అనుమానిస్తున్నారు.

# జూబ్లీహిల్స్ బై పోల్ అంతు చిక్కని సైలెంట్ ఓటింగ్...!

**-మొదటి పేజీ తరువాయి:** తగ్గిన బీజేపీ ఓట్ షేర్ ఏకపక్షంగా కాకుండా, కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య చీలి ఉండే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం.బీజేపీ ఓటు ఎవరికి ఎక్కువగా టర్న్ అయితే ఆ పార్టీకి మెజార్టీ ఖాయంగా కనిపిస్తోంది.మెజార్టీ ఎగ్జిట్ పోల్స్ 4 నుంచి 5 శాతం వరకు కాంగ్రెస్ కు లీడ్ ఉన్నట్లు మెజారిటీ ఎగ్జిట్ పోల్స్ సంస్థలు అభిప్రాయపడ్డాయి. ఎర్రగడ్డలో కాంగ్రెస్, బీఆర్ఎస్ కు సమానంగా ఓట్లు పడ్డాయని,బోరబండలో తమకే అధిక్యం ఉంటుందని చెబుతున్న బీఆర్ఎస్ నేతలు, షేక్ పేటలో వచ్చే మెజార్టీ మిగిలిన ప్రాంతాల్లో వచ్చిన నష్టం భర్తీ చేస్తుందని విశ్లేషిస్తున్నారు.కాగా,రెండు శాతం వరకు ఏ పార్టీకీ, సంస్థకు అంతు చిక్కని సైలెంట్ ఓటింగ్ జరిగిందని పార్టీలు లెక్కలు వేస్తున్నాయి.దీంతో ఎగ్జిట్ పోల్స్ అంచనాలు నిజమవుతాయా లేదా తుది ఫలితం ఏంటనేది మరింత ఉత్కంఠ పెంచుతోంది.

# కాళేశ్వరం పునరుద్ధరణపై కసరత్తు

**-మొదటి పేజీ తరువాయి:** డిజైన్లు - నిర్మాణం - నిర్వహణలో లోపాలు, సరైన నమూనా అధ్యయనాలు లేకపోవడాన్ని ఎన్డీఎస్ఏ నివేదిక ప్రధానంగా ప్రస్తావించిందని.. ఆర్థికపరమైన అవకతవకలు, ప్రణాళికాలోపాలను జ్యుడీషియల్ కమిషన్ పేర్కొందని తెలిపారు. అవకతవకలు, నిర్లక్ష్యం వహించినందుకు కొందరు అధికారులు, ఏజెన్సీలపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని విజిలెన్స్ సిఫారసు చేసిందని మంత్రి పేర్కొన్నారు. రాజకీయ పరంగా, ఇంజనీర్ల స్థాయిలోనూ లోపాలు ఉన్నాయన్న మంత్రి.. ఆనకట్టలను సాంకేతిక విధానంలో సరిచేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. సీడీఓ లోపాలను కూడా విచారణ సంస్థలు ఎత్తిచూపినందున నైపుణ్యం కలిగిన సాంకేతిక సంస్థలు, కన్సల్టెంట్ల సేవలు వినియోగించుకోవాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. కన్సల్టెన్సీ సేవల కోసం పలు సంస్థలు ముందుకొచ్చాయని, 3 తుదిదశకు అర్హత సాధించాయన్న మంత్రి.. ఐఐటీ లాంటి సంస్థలతో కలిసి పనిచేసే వాటికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ సీడబ్ల్యూపీఆర్ఎస్ అవసరమైన పరీక్షలు చేస్తోందని, వరద ఉధృతి తగ్గిన వెంటనే మరో 15, 20 రోజుల్లో జియోఫిజికల్, హైడ్రాలిక్ పరీక్షలు ప్రారంభమవుతాయని తెలిపారు.

# మేడారంలో మంత్రుల పర్యటన

**-మొదటి పేజీ తరువాయి:** ఆదివాసీ పూజారుల ఆలోచనతోనే పనులు జరుగుతున్నాయని మంత్రి వెల్లడించారు. గతంలో మేడారంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని.. సీఎం రేవంత్ రెడ్డి వచ్చాక మేడారం అభివృద్ధి జరుగుతోందని మంత్రి కొండా సురేఖ అన్నారు. ఈ అభివృద్ధి చరిత్రలో నిలిచిపోతుందన్నారు. మేడారం జాతరను జాతీయ పండుగగా గుర్తించాలని.. దీనిపై కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కలిసి ప్రధాన మంత్రిని నరేంద్ర మోడీని ఒప్పించాలని మంత్రి సీతక్క కోరారు. మేడారం మహాజాతర నాటికి పనులు పూర్తవుతాయని.. జాతర నాటికి పనులు పూర్తి చేస్తామని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అన్నారు. మేడారం అంటే తమ బంధం, భక్తి, భావోద్వేగం, బాధ్యత అని మంత్రి సీతక్క చెప్పుకొచ్చారు. మేడారంలో పది తరాలకు సరిపడ అభివృద్ధి చేస్తామన్నారు. దీక్షతో, బాధ్యతతో జాతరనాటికి పనులు పూర్తి చేస్తామని వెల్లడించారు. కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. దేవుడిపై రాజకీయాలు చేయొద్దని హితవుపలికారు. గతంలో వేసిన షెడ్లను తొలగించి పక్కకు పెట్టామన్నారు. మేడారంలో ఎలాంటి ప్రతిమలు లేకపోయినా కోట్లాది మంది భక్తులు తరలివస్తున్నారన్నారు. సమ్మక్క - సారలమ్మ ఆదివాసీల అస్థిత్వానికి సంకేతమని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

# బిఆర్ఎస్, కాంగ్రెస్ దొందూదొందే

**-మొదటి పేజీ తరువాయి:** ఈ సందర్భంగా నల్గొండ జిల్లా కేంద్రంలో తన ఫ్లెక్సీలను తొలగించడంపై స్పందించారు. ఫ్లెక్సీలు తొలగించడానికి కవిత తప్పు పట్టారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పెద్ద మంత్రి అనుకున్నా అని విమర్శించారు. ప్రజా సమస్యలు ప్రస్తావిస్తే.. ఫ్లెక్సీలు తొలగిస్తారా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలను తాను ప్రస్తావిస్తున్నా అని, చేతనైతే ప్రభుత్వం సమస్యలను త్వరగా పరిష్కరించాలన్నారు. నల్లగొండకు కల్వకుంట్ల కవిత రానున్న నేపథ్యంలో ఆమె అభిమానులు కటౌట్‌లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన కటౌట్‌లు, ఫ్లెక్సీలను మున్సిపల్ సిబ్బంది తొలగించింది. ? 'సుంకిశాల లిఫ్ట్ ఇరిగేషన్ కాంట్రాక్టర్‌పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ఎస్ఎల్‌బీసీ ఘటనపై విచారణ జరగాలి. నాగార్జున సాగర్ ఎడమ కాలువను రాష్ట్ర ప్రభుత్వం తమ అధీనంలోకి తీసుకోవాలి. కృష్ణా జలాలను నల్లగొండకు తీసుకురాకపోతే.. భూ నిర్వాసితులతో ముఖ్యమంత్రి ఇల్లు ముట్టడిస్తాం' అని అన్నారు. 'బీఆర్ఎస్‌ను తిట్టి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. అయినా కూడా కాంగ్రెస్ అదే నిర్లక్ష్యం చేస్తుంది. సీఎం ఆదేశాలను కలెక్టర్‌లు పట్టించుకోవడం లేదు. మా ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ ఆసుపత్రిలో ఎపిడ్యూరల్ మెడిసిన్ అందివ్వకపోవడం బాధ అనిపించింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఎపిడ్యూరల్ మెడిసిన్‌ను ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉంచాలి. కాంగ్రెస్ ప్రభుత్వం భూదాన్ భూములను స్వాధీనం చేసుకోవాలి. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ ఎప్పుడు అందుబాటులోకి తీసుకువస్తారో సీఎం చెప్పాలని కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని కవిత విమర్శించారు.గత 12 ఏళ్లలో పూర్తి స్థాయిలో జిల్లాకు కృష్ణా జలాలు అందాయో లేదో ఆలోచించాలని అన్నారు. సుంకిశాల రిటైనింగ్ వాల్ కూలిపోతే కాంట్రాక్టర్‌ను ఒక్క మాట అనలేదని.. ప్రాజెక్టుల పరిశీలనలో తాము వెళ్తే నిర్వాసితులు కన్నీరు పెడుతున్నారన్నారు. ఇదేనా బంగారు తెలంగాణ అని ప్రశ్నించారు. నల్గొండ జీజీహెచ్ మెటర్నిటీ వార్డులో కనీస వసతులు లేవన్నారు. ఐసీయూలో ఒక్కో బెడ్‌కు ఇద్దరిని పడుకోబెడుతున్నారని తెలిపారు. ప్రసవ సమయంలో ఇచ్చే ఎపిడ్యూరల్ మందు లేకపోవడం బాధాకరమని కవిత అన్నారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఎప్పుడు పూర్తి అవుతుందని ప్రశ్నించారు. భూదాన్ భూములు ఎందుకు వెనక్కి తీసుకోలేదని నిలదీశారు. నాగార్జున సాగర్ రైట్ బ్యాంక్ ఏపీ చేతిలో ఉందని.. లెఫ్ట్ బ్యాంక్ పూర్తిగా సెంట్రల్ చేతులో పెట్టారన్నారు. సామాజిక తెలంగాణ రావాల్సి ఉందని... అందుకోసం తెలంగాణ జాగృతి పోరాడుతుందని స్పష్టం చేశారు. 20 శాతం తేమ ఉన్నా పత్తిని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులను ఇబ్బందులు పెడుతోన్న నిబంధనలను సడలించాలన్నారు. కాగా.. నల్గొండ పట్టణంలో పర్యటించిన కవిత.. .జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించి రోగులతో మాట్లాడారు. కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అయితే కవిత పర్యటన నేపథ్యంలో నల్గొండలో హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలను జాగృతి నాయకులు ఏర్పాటు చేశారు. కానీ రాత్రికి రాత్రే హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలను మున్సిపల్ అధికారులు తొలగించారు. దీనిపై కవిత స్పందిస్తూ.. నల్గొండలో కోమటిరెడ్డికి తనకు పంచాయతీ లేదని.. కానీ తన ఫ్లెక్సీలు తొలగించారని మండిపడ్డారు. అరెస్టు చేసిన జాగృతి నాయకులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై స్పందించేందుకు నల్గొండ వచ్చానని... పాలిటిక్స్ చేసేటప్పుడు గట్టి వాళ్లనే జాగృతి పోటీలో నిలబెడుతోందని అన్నారు. జాగృతి నాయకులతో పెట్టుకున్నోళ్లు బాగుపడలేదని కవిత వ్యాఖ్యలు చేశారు.

# బాంబు పేలుళ్లపై విమర్శలు అర్థరహితం

**-మొదటి పేజీ తరువాయి:** సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా బుధవారం సంగారెడ్డిలోని ఐబీ నుంచి కలెక్టరేట్ వరకు 'సర్దార్ - ఏక్తా' పాదయాత్ర జరిగింది. ఈ పాదయాత్రలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు, బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రఘునందన్‌రావు మాట్లాడారు. బాంబు పేలుళ్లతో బీజేపీకీ ఏం సంబంధమని ప్రశ్నల వర్షం కురిపించారు. ఎన్నికలు వస్తే బ్లాస్టులు జరుగుతు న్నాయని కొంతమంది



సోషల్ మీడియాలో నీచంగా మాట్లాడుతున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇంతకంటే దేశద్రోహం ఇంకొక్కటి ఉండదని స్పష్టం చేశారు. పేలుళ్లకు కారణమైన వారి వెనుక బీజేపీ హస్తం ఉందని ఎవరైతే నీచంగా మాట్లాడుతున్నారో.. ఈ విషయాన్ని వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని హితవు పలికారు. అలాంటి వ్యక్తులను ఎవరూ సమర్థించవద్దని సూచించారు. చేతిలో ఫోన్ ఉందని కొంతమంది ఇష్టం వచ్చినట్లుగా పోస్టులు పెడుతున్నారని మండిపడ్డారు. బాంబులు పేల్చాలని ఓ వర్గం వాళ్లు కుట్ర పన్నారని ఎంపీ రఘునందన్ రావు ఆరోపించారు.

# వేములవాడలో దర్శనాలు నిలిపివేత

**ఆగ్రహం వ్యక్తం చేసిన భక్తులు**

**వేములవాడ,తెలంగాణ పత్రిక :**

ఆలయ విస్తరణ పనులు కొనసాగుతుండడంతో వేములవాడ రాజరాజేశ్వరస్వామి ఆలయం లో భక్తుల దర్శనాలను నిలిపివేశారు. ఆలయ అధికారులు ముందస్తు ప్రకటన లేకుండా దర్శనాలు నిలిపివేయడంతో భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆలయం ఎదుట స్వామివారి దర్శనం కోసం బుధవారం తెల్లవారుజామున భక్తులు నిరీక్షించారు. ఆలయ ప్రధాన గేటుకు కూడా అధికారులు తాళం వేయడంతో భక్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన గేటు నుంచి ఆలయం లోపలికి వెళ్లకుండా అడ్డంగా రేకులు ఏర్పాటు చేశారు అధికారులు. ఈ నేపథ్యంలో భక్తులు ఆలయం ఎదుట ఆందోళనకు దిగారు. అయితే, రాజన్న ఆలయం ఎదుట ప్రచార రథంపై స్వామివారి దర్శనం కల్పించారు. ఎల్ఈడీ తెరపై స్వామివారి దర్శనం భక్తులకు కల్పించేలా ఏర్పాట్లు చేశారు. ఆలయ విస్తరణలో భాగంగా ఇప్పటికే భీమేశ్వరాలయంలో భక్తులకు దర్శనాలు కల్పిస్తున్నారు రాజరాజేశ్వరస్వామి స్వామి ఆలయ అధికారులు. ఎంతో దూరం నుంచి వచ్చి స్వామివారికి మొక్కు చెల్లిందమని వస్తే ఆలయ అధికారులు ఇలా చేయడం భావ్యం కాదని భక్తులు మండిపడుతున్నారు. ఇంత చలిలోనూ స్వామివారి దర్శనం కోసం వేచి చూస్తున్నామని.. అయినా అధికారులు కనికరించడం లేదని భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లాలో వరద బాధితులకు ఆర్థిక సాయం

-సిరిసిల్ల ప్రతినిధి, నవంబర్ 12, తెలంగాణ పత్రిక



రాష్ట్రవ్యాప్తంగా మోంథా తుఫాను కారణంగా కురిసిన భారీ వర్షాలు, వరదలతో తీవ్ర నష్టం సంభవించిన నేపథ్యంలో ప్రభుత్వం తక్షణ సహాయ చర్యలు ప్రారంభించింది. రెవిన్యూ (డిజాస్టర్ మేనేజ్‌మెంట్) విభాగం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్విండ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేస్తూ, వరదల వల్ల నష్టపోయిన ఇళ్ల పునరుద్ధరణకు ప్రభుత్వం మొత్తం రూ.12.99 కోట్ల నిధులు విడుదల చేసింది. ఈ నిధులు నేరుగా బాధిత కుటుంబాల బ్యాంకు ఖాతాల్లో జమ చేయబడనున్నాయి.జిల్లా కలెక్టర్ల నివేదికల ప్రకారం, రాజన్న సిరిసిల్ల జిల్లాలో మొత్తం 19 ఇండ్లు దెబ్బతిన్నాయి. ప్రతి ఇంటికి రూ.15,000 చొప్పున ప్రభుత్వం మొత్తం రూ.2.85 లక్షల ఆర్థిక సాయాన్ని మంజూరు చేసింది.ఈ నిధులను డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ ద్వారా బాధిత కుటుంబాలకు అందించేందుకు రెవిన్యూ శాఖ చర్యలు ప్రారంభించింది.మోంథా తుఫాను సమయంలో అక్టోబర్ 27 నుంచి 30 వరకు రాష్ట్రంలోని 16 జిల్లాలు భారీ వర్షాలు, వరదలతో తీవ్రంగా ప్రభావితమవగా, బాధితుల పునరావాసానికి ప్రభుత్వం వేగవంతమైన చర్యలు చేపట్టింది

## ఒడిశా కాంగ్రెస్ ఇంచార్జ్ 'జెట్టి'కి శుభాకాంక్షలు తెలిపిన మంచికలపూడి

-కూకట్‌పల్లి నవంబర్ 12 (తెలంగాణ పత్రిక)



కేజీఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు జెట్టి కుసుమకుమార్ ఏఐసీసీ కార్యదర్శిగా, ఒడిశా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గా నియమితులైన సందర్భంగా హైదర్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మంచికలపూడి భానుప్రసాద్ బుధవారం నగరంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భానుప్రసాద్ మాట్లాడుతూ, నిరంతర సేవ, క్రమశిక్షణ, పార్టీ పట్ల కుసుమకుమార్ కు ఉన్న నిబద్ధత ఈ ప్రతిష్టాత్మక పదవిని అందించాయని చెప్పారు. కుసుమకుమార్ నాయకత్వంలో దేశం, పార్టీ, కమ్మ కమ్యూనిటీకీ మరింత బలాన్ని చేకూర్చాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హైదర్ నగర్ డివిజన్ కు చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు



జాతీయవాణి/దమ్మపేట(నవంబర్ 12):

దమ్మపేట మండల పరిధిలోని దమ్మపేట గ్రామంలో బుధవారం జాతీయ పశు వైద్య నియంత్రణ పథకంలో భాగంగా పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. గాలికుంటు వ్యాధి పశువులలో వచ్చే అంటువ్యాధి అని, ఈ వ్యాధి వచ్చిన పశువులలో పాల ఉత్పత్తి తగ్గిపోయి, ఉత్పాదక శక్తి కూడా తగ్గిపోతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం పాడి పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. మూడు నెలల పైబడిన పశువులకు, చూడి పశువులకు కూడా కచ్చితంగా టీకాలు వేయించడం మంచిదని తెలిపారు. కాబట్టి పశువులు ఉన్నవారు టీకాలు వేయించాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారిని యు తేజ రాణి పశువైద్య సిబ్బంది షరీఫ్ నాగేశ్వరరావు, ప్రసాద్, వేణు, శివ తదితరులు ఉన్నారు.

## నేడు బీసీల ధర్మ పోరాట దీక్ష

నార్సింగి నవంబర్ 12 తెలంగాణ పత్రిక



మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో బీసీ జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు స్థానిక ఎస్బిఐ చౌరస్తా లో గురువారం దీక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి యాదగిరి యాదవ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు విద్య,ఉద్యగ, స్థానిక సంస్థ ఎన్నికల్లో 42% రిజర్వేషన్ల సాధనకై రేపు ఉదయం నుంచి సాయంత్రం వరకు బీసీల ధర్మ పోరాట దీక్ష చేపట్టనున్నట్లు అన్నారు.కావున జరిగే బీసీల ధర్మ పోరాట దీక్షకు బీసీ సంఘాల నాయకులు,బీసీ కుల సంఘాల నాయకులు,బీసీ మేధావులు,బీసీ ఉద్యోగస్తులు,ప్రజా సంఘాల నాయకులు,బీసీ మహిళలు,బీసీ యువత,బీసీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని బీసీ ధర్మ పోరాట దీక్ష ను విజయవంతం

# కొత్త చెరువు ఆవరణ శుభ్రంగా ఉండాలి

**-డంప్ యార్డులో తడి,పొడి చెత్త వేరు చేయాలి**
**-అవసరమైన యంత్రాలు,పరికరాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి**
**-అన్ని అమ్మకాలు రైతు బజార్లో జరగాలి**
**-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

రాజన్న సిరిసిల్ల నవంబర్ 12(తెలంగాణ పత్రిక)





సిరిసిల్ల పట్టణంలోని కొత్త చెరువు ఆవరణ శుభ్రంగా ఉండాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని కొత్త చెరువును ఇంచార్జి కలెక్టర్ బుధవారం పరిశీలించారు.చెరువు కట్ట పైకి వెళ్లి,పరిసరాలు సందర్శించి,అధికారులకు పలు సూచనలు చేశారు.చెరువు పరిసరాలు మొత్తం శుభ్రం చేయాలని,చెత్తాచెదారం,చెట్లు తొలగించాలని సూచించారు.ఇక్కడ అవసరమైన యంత్రాలు,సామగ్రిపై ప్రతిపాదనలు పంపాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.పట్టణ ప్రజలు పూర్తి స్థాయిలో వినియోగించుకునేలా తీర్చిదిద్దాలని సూచించారు.

**-నిర్వహణ సక్రమంగా చేపట్టాలి**

సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని రగుడు వద్ద ఉన్న డంపింగ్ యార్డ్ ను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సందర్శించారు.తడి,పొడి చెత్త వేరు చేసే విధానం,ఆవరణ పరిసరాలు పరిశీలించారు.నిర్వహణ సక్రమంగా చేపట్టాలని అన్నారు.కంపోస్ట్ షెడ్ ను పరిశీలించి కంపోస్ట్ తయారీ వివరాలను ఆరా తీశారు.డంపింగ్ యార్డుకు కావాల్సిన యంత్రాలు,పరికరాలకు ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు.

**-రైతు బజార్ లోనే విక్రయాలు చేయాలి**

సిరిసిల్ల పట్టణంలోని రైతు బజార్ లో చికెన్,మటన్,చేపలు,కూరగాయల విక్రయాలు పూర్తి స్థాయిలో ఇక్కడే చేసేలా ఏర్పాట్లు చేయాలని ఇంచార్జి కలెక్టర్ ఆదేశించారు.రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన కూరగాయల షెడ్ ను పరిశీలించారు.స్లాటర్ హౌస్ నిర్మించి చికెన్,మటన్,చేపలు విక్రయాల పూర్తి స్థాయిలో చేసేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఈ పరిశీలనలో సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూపారెడ్డి,సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు,డీవీహెచ్ఓ రవీందర్ రెడ్డి,జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం,తహసీల్దార్ మహేష్ కుమార్,మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# జీహెచ్ఎంసీ ఆదాయానికి గండి కొట్టి జేబులు నింపుకుంటున్న మూసాపేట్ టౌన్ ప్లానింగ్ అధికారులు

కూకట్‌పల్లి నవంబర్ 12 (తెలంగాణ పత్రిక)

ఫతేనగర్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో జీహెచ్ఎంసీ నిబంధనలను ఉల్లంఘించి పెద్దఎత్తున అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయి. మూసాపేట్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ విభాగంలోని కొందరు అవినీతి అధికారులు అక్రమ కట్టడాలను కూల్చివేయకుండా నిర్మాణదారుల వద్ద నుంచి గుట్టుగా లక్షల రూపాయలు వసూలు చేసి వారికి పూర్తిగా సహకరిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పెద్దమొత్తంలో జీహెచ్ఎంసీ ఆదాయానికి స్తానిక టౌన్ ప్లానింగ్ అధికారులు గండి కొట్టి జేబులు నింపుకుంటున్నారని సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. తాజాగా జింకలవాడలోని సర్వే నెంబర్ 99లో కొండూరు అశోక్ కుమార్ పేరిట ఇంటి నెంబర్లు 11-13-173/7 పార్ట్, 11-13 -173/8 పార్ట్, 14, 15 పార్ట్ లో స్టిల్ట్ ప్లస్ 5 ఫ్లోర్ల వరకు మాత్రమే అనుమతి తీసుకుని (పర్మిట్ నెంబర్ 2240/ గల్లీలో సెట్ బ్యాక్స్ వదలకుండా అదనంగా మరో అంతస్తుతోపాటు పెంట్ హౌజ్ నిర్మిస్తుండటం స్థానికంగా దుమారం రేపుతోంది. నాలా పక్కన ఉన్న రోడ్డును చూపించి అధికారులను నమ్మించి పది, పదిహేను ఫీట్లున్న ఇరుకు సందులో బారీ భవనం నిర్మిస్తూ ఫ్లాట్లను అమాయకులకు అంటగడుతుండటాన్ని స్థానికులు జీర్ణించుకోలేకపోతున్నారు. ద్విచక్ర వాహనాలు రాకపోకలు సాగించడానికే ఇబ్బంది పడుతున్న గల్లీలో కార్లు, ఫైరింజన్ కూడా వెళ్లలేని ఇరుకు సందులో సెట్ బ్యాక్స్ వదలకుండా టీఎస్ బీ పాస్ నిబంధనలకు విరుద్ధంగా పేకమేడలా బారీ అపార్ట్మెంట్ నిర్మించడాన్ని అభ్యంతరం చెబుతూ స్థానికులు వ్యతిరేకిస్తున్నారు. ప్రశాంతంగా ఉన్న బస్తీలో పార్కింగ్, ట్రాఫిక్, డ్రైనేజీ, విద్యుత్ వంటి అనేక సమస్యలకు కారణమవుతున్న ఈ అక్రమ నిర్మాణాన్ని కూల్చివేయకుండా నో యాక్షన్.. ఓన్లీ కలెక్షన్స్ మాదిరిగా మూసాపేట్ టౌన్ ప్లానింగ్ అధికారులు వ్యవహరిస్తుండడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. ధనార్జనే ధ్యేయంగా పెట్టుకున్న నిర్మాణదారుడు నిబంధనలను ఏమాత్రం లెక్కచేయకుండా బరితెగించి రాజకీయ నాయకుల మద్దతుతో అధికారులకు అడిగినంత ముట్టజెప్పి సర్కిల్ పరిధిలో అనేక చోట్ల ఇష్టారీతిన భవనాలు నిర్మిస్తున్నట్లు స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



భారీ మొత్తాల్లో లంచాలు పుచ్చుకుంటున్న టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణదారులకు తొత్తులుగా మారి ఫిర్యాదులను బుట్ట దాఖలు చేస్తూ వారికి అండగా నిలుస్తున్నట్లు సమాచారం. సర్కార్ ఖజానాకు చిల్లు పెట్టి అక్రమ నిర్మాణాలకు ఊతమిస్తున్న అవినీతి అధికారులపై విచారణకు విజిలెన్స్, ఏసీబీకి ఆధారాలతోసహా ఫిర్యాదులు వెళ్లినట్లు తెలుస్తోంది. సర్కిల్ 23 పరిధిలో యథేచ్ఛగా వెలుస్తున్న అక్రమ నిర్మాణాలపై ఉపేక్షించకుండా చర్యలు తీసుకోవాలని బస్తీవాసులు జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులను కోరుతున్నారు.

# ప్రత్యేక లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి

**-చిరాగ్ పల్లి ఎస్.ఐ రాజేందర్ రెడ్డి**
**-జహీరాబాద్ నియోజకవర్గం,**

తెలంగాణ పత్రిక మొగుడంపల్లి మండల ప్రతినిధి నవంబర్ 12,

మొగుడంపల్లి మండలం లోని చిరాగ్ పల్లి ఎస్.ఐ రాజేందర్ రెడ్డి గారు ఈ నెల నవంబర్ 15వ తేదీ రోజున జరిగే లోక్ అదాలత్ ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరుతూ, లోక్ అదాలత్ అనేది న్యాయస్థానాల వెలుపల వివాదాలను సామరస్యపూర్వకంగా పరిష్కరించే ఒక వేదిక, దీనిని "ప్రజల న్యాయస్థానం" అని కూడా అంటారు. ఇది చట్టబద్ధమైన సంస్థ, ఇది కేసులను త్వరగా మరియు తక్కువ ఖర్చుతో పరిష్కరించడంలో సహాయపడుతుంది మరియు దీని తీర్పు (అవార్డు) అంతిమమైనది. ఆస్తి వివాదాలు, కుటుంబ సమస్యలు, చెక్ బౌన్స్ కేసులు మరియు బ్యాంకింగ్ కేసుల వంటివి లోక్ అదాలత్‌లలో పరిష్కరించబడతాయి. ప్రత్యామ్నాయ వివాద,ఇది సాంప్రదాయ న్యాయస్థాన వ్యవస్థకు ప్రత్యామ్నాయంగా పనిచేస్తుంది. మరియు కోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసులు మరియు వ్యాజ్యానికి ముందు దశలో ఉన్న కేసులను పరిష్కరించడానికి ఈ వేదికను ఉపయోగిస్తారు.లోక్ అదాలత్‌లు వివాదాలను శాంతియుత పద్ధతుల్లో పరిష్కరించుకోవడానికి సహాయపడతాయి.లోక్ అదాలత్‌లో ఇచ్చిన తీర్పు అంతిమమైనది మరియు సివిల్ కోర్టు కేసుగా పరిగణించబడుతుంది, లోక్ అదాలత్ నోటీసును విస్మరిస్తే, కేసు సాధారణ కోర్టులో కొనసాగవచ్చు, అయితే మీరు హాజరు కాకపోతే ఎక్స్-పార్టే (ఒక పార్టీ లేనప్పుడు) ఆర్డర్ జారీ చేయవచ్చు. లోక్ అదాలత్‌లో కేసును పరిష్కరించుకోవడానికి, మీరు నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటేరియట్‌లో దరఖాస్తును ఫైల్ చేయాలి. లోక్ అదాలత్‌లో ముఖ్యంగావె ఆస్తి



అభ్యర్థనలు,ఆర్థిక వివాదాలు,వైవాహిక సమస్యలు,కుటుంబ వివాదాలు ,చెక్ బౌన్స్ కేసులు,బ్యాంకు లావాదేవీలకు సంబంధించిన కేసులు లాంటివి ముఖ్యంగా పరిష్కరించబడతాయి. కావునా సమస్యలున్నా వాలందరూ లోక్ ఆధాలాత్ లో పాల్గొని సమస్యలను చెప్పుకోవాలని అయన ప్రజలకు విజ్ఞప్తి చేసారు.

# శ్రీరాంనగర్ కాలనీలో పర్యటించిన కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్

**స్థానిక సమస్యలపై పరిశీలన**

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 12 తెలంగాణ పత్రిక





పటాన్చెరు డివిజన్ పరిధిలోని శ్రీరాంనగర్ కాలనీలో ఈరోజు ఉదయం పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ స్థానిక నివాసులతో కలిసి కాలనీలో పర్యటించి, అక్కడి మౌలిక వసతుల సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు.దపర్యటనలో డ్రైనేజీ లోపాలు, రోడ్ల మధ్య గుంతలు, మ్యాన్‌హోల్ మూతల నష్టం, చెత్త పేరుకుపోవడం వంటి సమస్యలను గుర్తించిన ఆయన, జిహెచ్ఎంసి అధికారులతో వెంటనే మాట్లాడి సత్వర పరిష్కారం కల్పించాలని ఆదేశించారు. అలాగే కాలనీలో పేరుకున్న చెత్తను తక్షణమే తొలగించేలా పారిశుద్ధ్య సిబ్బందికి సూచనలు ఇచ్చారు. కాలనీలో మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నానని, ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రాధాన్యం అని కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్ రావు, మాజీ వార్డ్ మెంబర్ వీరారెడ్డి, దేవేందర్ రెడ్డి, యువరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లా కేంద్రంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ ఏక్తా పాదయాత్ర

**సంగారెడ్డి నవంబర్ 12 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....**

దేశ సమైక్యతకు ప్రతీకగా నిలిచిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా బుధవారం సంగారెడ్డిలో ఐక్యత మార్చ్ ఘనంగా జరిగింది. కేంద్ర యువజన, క్రీడా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని "మై భారత్" సంస్థ సమన్వయంతో ఐబి నుండి కలెక్టరేట్ వరకు ఈ పాదయాత్ర నిర్వహించారు. ఎంపీ రఘునందన్ రావు, జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) చంద్రశేఖర్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ అంజయ్య, వివిధ శాఖల అధికారులు, విద్యార్థులు, యువజన సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. 'వందేమాతరం 'జైహింద్' నినాదాలతో నగరం మార్మోగింది. తరువాత కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమాన్ని ఎంపీ రఘునందన్ రావు జ్యోతి వెలిగించి ప్రారంభించారు. వందేమాతరం గీతంతో కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ... ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ తో పాటు దేశానికి స్వాతంత్రం సిద్ధించిన 100వ సంవత్సరం 2047 వరకు భారత దేశాన్ని విశ్వ గురువుగా నిలపాలని లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు . సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశ సమైక్యతకు ప్రతీక. ఆయన చూపిన మార్గంలో యువత నడవాలి అన్నారు. స్వాతంత్రం వచ్చిన సమయంలో భారతదేశ 536 సంస్థానాలతో చిన్న చిన్న ముక్కలుగా ఏ ప్రాంతానికి ఆ ప్రాంవ ఉండి ప్రత్యేక రాజ్యాలుగా ఉండేదని ఆ సంస్థానాలన్నిటిని భారతదేశంలో విలీనం చేసిన మహనీయుడు అఖండ భారత నిర్మాత సర్దార్ వల్లభాయ్ పటేల్ అని అన్నారు. అన్ని సంస్థానాలు భారతదేశంలో విలీనమైనప్పటికీ మన హైదరాబాద్ సంస్థానం తోపాటు కాశ్మీర్ భారతదేశంలో విలీనం కాలేదని అన్నారు. హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేయడం కోసం ఆపరేషన్ పోలో నిర్వహించి 1948 సెప్టెంబర్ 17వ తేదీన భారతదేశంలో హైదరాబాద్ సంస్థనాన్ని విలీనం






చేసిన ఘనత సర్దార్ వల్లభాయ్ పటేల్ కు దక్కుతుందన్నారు. సంస్థానాల విలీనం ద్వారా అఖండ భారతావని నిర్మించిన ఘనత సర్దార్ వల్లభాయ్ పటేల్ కు దక్కుతుందని అన్నారు. భారతదేశాన్ని ఐక్యంగా, శక్తివంతంగా నిలబెట్టడం మనందరి బాధ్యత అని అన్నారు. దేశ సమైక్యత వెనుక పటేల్ లాంటి మహనీయుల త్యాగాలు ఉన్నాయని, ఆయన స్ఫూర్తిని ఆచరణలో పెట్టి యువత దేశ సేవలో ముందుండాలని ఈ సందర్భంగా ఎంపి రఘునందన్ రావు పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య మాట్లాడుతూ సర్దార్ పటేల్ దేశ ఏకతకు, సామాజిక సమగ్రతకు చేసిన కృషి అపూర్వం. ఆయన ఆలోచనలు నేటి తరానికి మార్గదర్శకం అని పేర్కొన్నారు. దేశ ఐక్యత, జాతీయ సమగ్రతకు ప్రతీకగా నిలిచిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవలను స్మరించుకుంటూ, ప్రభుత్వ అధికారులు ఆయన స్ఫూర్తిని తమ కర్తవ్యాల్లో ప్రతిబింబించాలని పిలుపునిచ్చారు. 1947లో దేశాన్ని ఏకం చేసిన సర్దార్ పటేల్ స్ఫూర్తిని ప్రతి భారత పౌరుడు ఆయన చూపిన మార్గం నేటి తరానికి మార్గదర్శకమని, అధికారులు ప్రజల్లో దేశభక్తి, ఐక్యతా భావాన్ని నింపేందుకు కృషి చేయాలని నేతలు పిలుపునిచ్చారు. యువతలో దేశభక్తిని పెంపొందించడం కోసం కేంద్ర ప్రభుత్వం ఏక్ బారత్ ఆత్మనిర్భార్ భారత్ పేరట ఈ యూనిటీ మార్చి



కార్యక్రమాన్ని చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. దేశ సమగ్రత కోసం భావితరాల కు స్వతంత్ర సంగ్రామంలో మహనీయులు చేసిన కృషిని తెలియజెప్పడం కోసం ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దూకదం చేస్తాయన్నారు. భిన్నత్వంలో ఏకత్వం" భారతదేశ బలమని, మన అందరం ఈ దేశానికి వరమని గుర్తిస్తూ సమైక్యతతో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమ సమన్వయకర్తగా ఉమ్మడి మెదక్ జిల్లా ఎం.రంజిత్ రెడ్డి, జిల్లా యువజన అధికారి, %వీ% భారత్, %వీశీూా%, గోల్. జిల్లా యువజన అధికారి ఖాసీం బేగ్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలోట్రైనీ కలెక్టర్లు దీపికా, ప్రతిభ, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు , వివిధ విద్యాసంస్థల అధ్యాపకులు, విద్యార్థులు, యువజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# విద్యార్థుల గీతం ఆర్కిటెక్చర్ స్కూల్ సందర్శన

**పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 12 తెలంగాణ పత్రిక**

విద్యాపరమైన ప్రోత్సాహక కార్యక్రమంలో భాగంగా కేంద్రీయ విద్యాలయం (గోల్కొండ, బోయిన్‌పల్లి) విద్యార్థులతో పాటు సంగారెడ్డిలోని సెయింట్ ఆంథోనీ జూనియర్ బాలికల కళాశాల విద్యార్థులు ఇటీవల గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్‌ను సందర్శించారు. ఓపెన్ హౌస్ కార్యక్రమంలో భాగంగా 11, 12వ తరగతి విద్యార్థులకు నిర్మాణ అభ్యాసంపై సృజనాత్మక, లోతైన అవగాహన కల్పించారు. ముఖాముఖి ప్రదర్శనల ద్వారా గీతం అధ్యాపకులు, విద్యార్థులు ఆర్కిటెక్చర్ రంగంలోని అవకాశాలు, డిజైన్ ప్రక్రియలు, సృజనాత్మక సమస్య పరిష్కారం వంటి అంశాలను వివరిస్తూ విద్యార్థులతో చర్చించారు. ఈ సందర్శన యువతలో ఆర్కిటెక్చర్



పట్ల ఉత్సుకతను రేకెత్తించడంతో పాటు, సృజనాత్మక విద్యాపరమైన రంగంగా దాన్ని ఎంచుకోవడానికి ప్రేరణనిచ్చింది. విద్యార్థుల ఉత్సాహభరితమైన భాగస్వామ్యం డిజైన్ ఆధారిత విభాగాలపై



పెరుగుతున్న ఆసక్తిని ప్రతిబింబించింది. తదుపరి తరం డిజైనర్లు, ఆవిష్కర్తలను ప్రేరేపించడానికి గీతం విశ్వవిద్యాలయం చేస్తున్న కృషిని ఈ కార్యక్రమం మరొకసారి రుజువు చేసింది.

# ఓల్డ్ రామచంద్రపురంలో మోడల్ మీట్ మార్కెట్ స్థల పరిశీలన



**పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 12 తెలంగాణ పత్రిక**

రామచంద్రపురం డివిజన్ పరిధిలోని ఓల్డ్ రామచంద్రపురంలో నిర్మించనున్న నూతన మోడల్ మీట్ మార్కెట్ స్థలాన్ని జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, "మీట్ మార్కెట్ పనులకు త్వరలోనే ఎంఎల్ఏ గారి చేత శంకుస్థాపన చేయించి, అనంతరం యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని" అధికారులను ఆదేశించారు. అలాగే మీట్ మార్కెట్ పక్కన ఉన్న బస్తీ ప్రాంతంలో ఓపెన్ డ్రైన్, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్ సమస్యలు ఉన్నాయని స్థానికులు వివరించడంతో, కార్పొరేటర్ వెంటనే సంబంధిత ఇంజనీరింగ్ మరియు జలమండలి అధికారులకు కొత్త ప్రతిపాదనలు పంపించి సమస్యలను పరిష్కరించాల్సిందిగా సూచించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# వసూల్ ఫుల్.. వసతులు నిల్



**గ్రామపంచాయతీ అధికారుల నిర్వాహకం**

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 12**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోనీ గాంధీ చౌక్ వద్ద గ్రామపంచాయతీకి చెందిన షాపింగ్ కాంప్లెక్స్ దుకాణాలను ఎంతో ఆశతో వేలంలో దక్కించుకున్నా దుకాణదారులు నిరాశ చెందుతున్నారు గ్రామ పంచాయతీకి దుకాణాల ద్వారా ఆదాయం వస్తున్న వారికి వసతులు కల్పించడంలో గ్రామపంచాయతీ అధికారుల పూర్తిగా విఫలం అయ్యారంటూ దుకాణదారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు పంచాయతీ అధికారులకు షాపింగ్ కాంప్లెక్స్ లోని దుకాణాల ముందు వాహనాలు నిలుపుతున్నారని చాలాసార్లు విన్నవించి అట్టి సమస్యను పరిష్కరించాలని పలుమార్లు విన్నవించిన పట్టించుకోవడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు షాపింగ్ కాంప్లెక్స్ తో పాటు రోజువారి కూరగాయల అమ్మే వ్యాపారస్తులు వారి ఇష్టానుసారం కూర్చుంటూ వాహనదారులకు ఇబ్బంది కలిగిస్తూ ఉన్నారంటూ స్థానికులు అధికారులకు తెలియజేసిన పట్టించుకున్న పాపాన పోవడం లేదని వాపోతున్నారు షాపింగ్ కాంప్లెక్స్ లో ఉంటున్న వ్యాపారస్తులు ఎంతో ఆశతో లక్షల ఆదాయంతో పెట్టుబడి పెట్టి దుకాణాలు పెట్టుకుంటే వారి ముందున్న వాహనాలు తొలగించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు గ్రామపంచాయతీ పైసల వసూల్ కే ప్రాధాన్యమిస్తూ గాంధీ వద్ద ఉన్న సమస్యలను పట్టించుకోవడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా గ్రామపంచాయతీ అధికారులు కూరగాయలు అమ్మేవారిని పాత గ్రామపంచాయతీ అడుగులో స్థలంలో కూర్చో పెట్టి షాపింగ్ కాంప్లెక్స్ దుకాణల ఎదురుగా వాహనాలు నిలపకుండా చేసే విధంగా చర్యలు తీసుకోవాలనీ నర్మలకు వెళ్లే ప్రధాన రహదారి పక్కన కూరగాయలు అమ్మేవారిని కూర్చోబెట్టకుండా చూడాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు?.

# ఆన్లైన్ మోసాలపై అవగాహన సదస్సు




**లక్షెట్టిపేట,నవంబర్ 12, తెలంగాణ పత్రిక :**

పట్టణంలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు షీ టీం ఆధ్వర్యంలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం సభ్యులు మాట్లాడుతూ.. మహిళల భద్రత, ఆన్లైన్ మోసాలపై, యాంటీ డ్రగ్స్ పలు ఉదాహరణలతో విద్యార్థులకు వివరించారు. ఎవరైనా చెడు గా మాట్లాడిన, ప్రవర్తించిన తల్లిదండ్రులకు చెప్పాలని సూచిస్తూ వాటి నుంచి ఎలా బయటపడటం పై అవగాహన కల్పించారు. అనంతరం మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్, ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో షీ టీమ్ సభ్యులు శ్రావణ్, జ్యోతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాలనీ అభివృద్ధికి తోడ్పాటునందిస్తా...!



**బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**

**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, నవంబర్ 12 :**

చింతల్ డివిజన్ భగత్ సింగ్ నగర్ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ సభ్యులు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కకలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... భగత్ సింగ్ నగర్ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ సభ్యులు కలిసి కట్టుగా ఉంటూ కాలనీ లోని సమస్యలను పరిష్కరించుకుంటూ కాలనీ ప్రగతి వైపుగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రషీదా మహమ్మద్ రఫీ, నూతన అధ్యక్షులు నరేందర్ గౌడ్, కార్యదర్శి ప్రతాప్ రెడ్డి, బిసు వెంకటేష్, రామకృష్ణ, వెంకట్ రెడ్డి, శ్రీధర్, నాగభూషణం,శివ పాటిల్, నర్సింహా, కృష్ణ రెడ్డి,ముప్పిడి నర్సింహా, మల్లేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ రికార్డుల తనిఖీ కోసం దరఖాస్తు చేసిన కౌన్సిల్ ఫర్ సిటిజెన్ రైట్స్ సంస్థ

**పాల్గొన్న జిల్లా ఇంచార్జి, ప్రోగ్రాం కో ఆర్డినేటర్**

**కామారెడ్డి, నవంబర్ 12 ( తెలంగాణ పత్రిక )**



కౌన్సిల్ ఫర్ సిటిజెన్ రైట్స్ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో నిజామాబాదు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వేల్పూర్ మండలం రామన్నపేట్ గ్రామ పంచాయతీ రికార్డు తనిఖీల కోసం సమాచార హక్కు చట్టం ద్వారా తనిఖీ చేయడం కోసం ఆర్ టి ఐ దరఖాస్తు చేయడం జరిగింది. సమాచార హక్కు చట్టం ప్రజలకు బ్రహ్మాస్త్రం లాంటిది అని సరైన క్రమంలో ఉపయోగించు కోవాలి అని అలాగే పంచాయతీ లకి నిధులు సరైన క్రమంలో వినియోగించ బడుతున్నాయా లేదా అలాగే నిర్దేశించిన అభివృద్ధి కార్యక్రమాలు సజావుగా సాగుతున్నాయా లేదా అనేది సమాచార హక్కు చట్టం ద్వారా తెలుసుకోవచ్చని కౌన్సిల్ ఫర్ సిటిజెన్ రైట్స్ ఆధ్వర్యంలో ఎన్నో ప్రజా ప్రయోజన కార్యక్రమాలు చేస్తున్నామని సమాచార హక్కు చట్టాన్ని గ్రామ స్థాయిలో ప్రతి పౌరుని వరకు తీసుకెళ్లడం గ్రామ స్థాయిలో అవగహన పెంచడం సంస్థ యొక్క ముఖ్య లక్ష్యం అని ప్రోగ్రాం కో ఆర్డినేటర్ భాస్కర్ రావ్ తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి శ్రావణ్, సంస్థ సభ్యులు రామకృష్ణ, సాయిలు, మల్లయ్య, కృష్ణ, రమేష్, సుమన్ పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన
# కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి

మేడ్చెల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్
నవంబర్ 12 తెలంగాణ పత్రిక



ఉప్పల్ డివిజన్ లో అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయి కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు అందులో భాగంగానే బుధవారం పరమేశ్వర్ రెడ్డి రజితపరమేశ్వర్ రెడ్డి రామంతాపూర్ శ్రీరమణ పురం లో విస్తృతంగా పర్యటించారు శ్రీరామణపురం కాలనీలో 98 లక్షలతో జరుగుతున్న స్ట్రామ్ వాటర్ డ్రైన్ అభివృద్ధి పనులను డిఈ వెన్నెల గౌడ్ ఏఈ రాజ్ కుమార్ డిఈ సాయి తరుణ్ తో కలిసి పరిశీలించారు రామంతాపూర్ శ్రీరమణ పురం చర్చి కాలనీ లో డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా కొత్త స్ట్రామ్ వాటర్ డ్రైనేజీ నిర్మాణం పనులు జరుగుతున్నాయి తొందరలోనే సీసీ రోడ్లు పనులు పూర్తి చేస్తామని కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమం లో శ్రీరమణపురం కాలనీ అధ్యక్షులు రాములు పి



రాఘవేందర్,లుకాస్,పోలిశెట్టి సుధాకర్, జానీ బాల బాబురావు సల్లా ప్రభాకర్ రెడ్డి రత్నారెడ్డి శ్రీకాంత్ రెడ్డి సత్తి రెడ్డి పూస శ్రీనివాస్ లుధు రెడ్డిహనుమంత రెడ్డి, సందీప్ భాస్కర్ సంతోష్ పాండు ,సురేష్ ,ఆనంద్ ,కృష్ణ ,రాజు సాయిబాబా,టీ నవీన్ కుమార్ బాలస్వామి జార్జ్ వినయ్, సోమశేఖర్ రెడ్డి, డేవిడ్ ,వినోద్, సాయి,,లింగం, సాయి బాబా,యాదయ్య కృష్ణ స్వామి వెంకటరెడ్డి లింగస్వామి హరిప్రసాద్ రామకృష్ణ జయపాల్ రెడ్డి వినోద్ ఆరోగ్యమ్మ, లక్ష్మి మల్లమ్మ అంజనాదేవి తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో
## రక్తపరీక్షలవిభాగంలో ఇబ్బంది పడుతున్న రో గు లు

కామారెడ్డి టౌన్, నవంబర్ 12 ( తెలంగాణ పత్రిక )

కామారెడ్డి: ప్రాంతీయ ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తపరీక్షల నమూనా కోసం రోగులు గంటల తరబడి క్యూలో నిలబడి వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. ఉదయం నుంచే వైద్య పరీక్షల కోసం ఆసుపత్రికి వచ్చే వందలాది మంది రోగులు ల్యాబ్ విభాగం ముందర కూర్చుని లేదా నిలబడి క్రమంగా తమ వంతు కోసం ఎదురుచూస్తున్నారు.ఆసుపత్రి లోపల ల్యాబ్ టెక్నీషియన్లు కావాల్సిన స్థాయిలో లేకపోవడం వల్ల ప్రతి నమూనా పరీక్ష ఆలస్యం అవుతోంది అని తెలిసింది ్స. ఎమర్జెన్సీ వార్డుతోపాటు ఔట్‌పేషెంట్ విభాగం నుండి కూడా పరీక్షలకు రిఫరల్ లభిస్తుండడంతో, సిబ్బంది పైన ఒత్తిడి మరింత పెరిగింది. ఫలితంగా ఉదయం తీసిన నమూనాల నివేదికలు తొందరగా రాకపోవడం సాధారణమైపోయింది.గ్రామీణ ప్రాంతాల నుండి బయలుదేరిన రోగులు బస్ సదుపాయాలు తగ్గిపోవడంతో, నివేదికలు వచ్చే వరకు నగరంలోనే వేచిచూడాల్సిన దుస్థితిని ఎదుర్కొంటున్నారు. వీరిలో చాలామంది రోజువారీ కూలీలు కావడం వల్ల ఆర్థిక నష్టం కూడా భరించాల్సి వస్తోంది. ల్యాబ్ విభాగలో సౌకర్యాలు పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉండి. ఇదిలా ఉండగా, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సిబ్బంది కొరతపై రిపోర్ట్ సిద్ధం చేసి ఉన్నతాధికారులకు పంపించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. జిల్లా కేంద్రంలో రోజుకు 300 వరకు రక్తనమూనాలు అంచనా పరీక్షించాల్సి రావడం, కానీ సిబ్బంది కొరతతో ఆలస్యం అనివార్య అవుతుంది అని తెలుస్తుంది. మౌలిక సదుపాయాలు ఉన్నా, మానవ వనరులు లేమి కారణంగా వైద్య సేవల్లో నాణ్యత తగ్గిపోతోంది అని తెలుస్తుంది. రోగుల ఆరోగ్యం కాపాడాలంటే తక్షణ నియామకాలు చేపట్టాలని ప్రజా సంఘాలు, ఎన్జీవోలు డిమాండ్ చేస్తున్నాయి.

## నిరుపేద యువతికి వివాహానికి పుస్తెలు వితరణ

ముస్తాబాద్ నవంబర్ 12(తెలంగాణ పత్రిక)



ముస్తాబాద్ మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన గంగాధరి కనకవ్వ–రాజనర్సయ్య యొక్క కనిష్ట పుత్రిక కళ్యాణి వివాహం ఈనెల 16వ తేదీన ఉన్నందున వారి కుటుంబ పరిస్థితులను తెలుసుకున్న ఓబీసీ మోర్చా ముస్తాబాద్ మండల అధ్యక్షుడు చిగురు వెంకన్న చిట్టినేని మాధవి వెంకటేశ్వర్లకి సమాచారం అందించి కుటుంబ పరిస్థితులు వివరించగా పుస్తెలు అందించారు.వాటిని చిగురు వెంకన్న ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా చిట్నేని మాధవి–వెంకటేశ్వరరావు లకు కుటుంబ సభ్యులు,గ్రామస్తులు తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా మండల అధ్యక్షుడు చిగురు వెంకన్న,బీజేపీ నాయకులు చిట్నేని శ్రీనివాస్ రావు,బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ జెల్లా వెంకటస్వామి,బిసి యోజన సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి ఈడుగురాళ్ల సురేష్ గౌడ్,భగత్ పటేల్,తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలకు కేరాఫ్... దుండిగల్!








**-కార్యాలయం నుంచే సెటిల్మెంట్లు...**
**-ఇక్కడ చైన్ మెన్లు చెప్పిందే వేదం...**
**-పర్మిషన్లతో పనేంటి సెటిల్మెంట్లు ఉండగా...**

తెలంగాణ పత్రిక కుత్బుల్లాపూర్ నవంబర్ 12:

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ మున్సిపల్ లో రోజురోజుకు అవినీతి అంతకంతకు పెరిగిపోతుంది. దుండిగల్ మున్సిపల్ పరిధిలోని పదుల కొద్ది అక్రమ నిర్మాణాలు తెలుస్తున్నా అధికారులు మాత్రం మామూల్ల మత్తులో జోగుతున్నారు. దుండిగల్ మున్సిపల్ లో పనిచేసే టౌన్ ప్లానింగ్ అధికారులు, చైన్ మెన్లు విధులకు హాజరైనా తమ వసూళ్ల పనుల్లో నిమగ్నం అవుతారే తప్ప ప్రజా ప్రయోజనాలపై దృష్టి పెట్టరనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నిత్యం పలు అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నా తమకు మిగిలే దాని గురించే తప్ప అక్రమ నిర్మాణాల వల్ల భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తుతాయనే ఆలోచన వీరికి లేకపోవడం గమనార్హం. ఫలితంగా అక్రమ నిర్మాణాలు రోజుకు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. దీంతో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండిపడుతున్నా అధికారులకు ఎలాంటి చలనం లేకపోవడం పలు విమర్శలకు తావిస్తుంది.

**జిం2 అనుమతులు.. కానీ నాలుగు ఐదు అంతస్తుల కట్టడాలు..!**

నిబంధనలు ఒకటే.. కానీ అమలు మాత్రం ఎక్కడా కనిపించడంలేదు. జిం2 అనుమతులు మాత్రమే తీసుకుని ఏకంగా నాలుగు, ఐదు అంతస్తుల భవనాల నిర్మాణాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని ఎక్కడ చూసినా ఈ రకమైన అక్రమ నిర్మాణాలు విస్తృతంగా సాగుతున్నాయి. నిబంధనలను అతిక్రమిస్తూ కట్టడాలు చేపట్టినా మున్సిపల్ అధికారులు మౌనం వీడటం స్థానికుల్లో తీవ్ర అనుమానాలకు తావిస్తోంది. ఎవరికి లబ్ధి? ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. స్థానికులు ఈ అక్రమ కట్టడాలను వెంటనే నిలిపివేయాలని, జిం2కు మించి నిర్మాణం చేపట్టిన భవనాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

**అడిగినంత ఇవ్వకుంటే అంతే సంగతి...!**

దుండిగల్ మున్సిపల్ లో అభివృద్ధి మాటేమో గానీ అవినీతిలో మాత్రం ముందంజలో ఉంది. ఇక్కడ టౌన్ ప్లానింగ్ విభాగంలో అవినీతి ఇస్తాను సారంగా జరుగుతుందన్న ఆరోపణలు ఉన్నాయి. ఎవరైనా ఇంటి కోసం దరఖాస్తు చేసుకుంటే ఎక్కడా లేని రూల్స్ బయటపెడతారు. అన్ని చలాన్లు, జరిమానాలు కట్టాక కూడా ఏదో ఒక కొర్రి పెట్టి మరి నిర్మాణాలను ఆపేస్తారు. తరువాత బేరం కుదిరితే అనుమతులు వస్తాయి. లేదంటే జేసీబీలు వస్తాయి. ఒకటి కాదు రెండు కాదు దాదాపుగా ఇంటి నిర్మాణాల అనుమతుల విషయంలో టౌన్ ప్లానింగ్ విభాగంలో అవినీతి అక్రమాలకు అడ్డు లేకుండా పోయింది. అక్రమ నిర్మాణాలను బెదిరిస్తారు. వీళ్లకు సెటిల్ అయిందంటే వదిలేస్తారు. ఇక్కడ భేర సాలాలన్నీ టౌన్ ప్లానింగ్ అధికారులు చైన్ మెన్లు చూసుకుంటారు. ఇందిగల్ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ లో జరుగుతున్న అవినీతి దందాను అరికట్టి సిడిఎంఏ అధికారులు దృష్టి సారించి చర్యలు చేపట్టాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. అయితే కిందిస్థాయి సిబ్బంది చేతివాటం కారణంగానే దుండిగల్ మున్సిపల్ లో అవినీతి కట్టడాలు రోజురోజుకు యదేచ్ఛగా సాగుతున్నాయని స్పష్టమవుతున్నాయి.

# ముగిసిన జిల్లా స్థాయి బాల, బాలికల జూనియర్ కబడ్డీ పోటీలు

ఇల్లంతకుంట నవంబర్ 12 తెలంగాణ పత్రిక





జిల్లా కబడ్డీ అసోసియేషన్, ఈతరం యువజన సంఘం ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గాలిపెల్లి లో నిర్వహించిన జిల్లా స్థాయి బాల, బాలికల జూనియర్ కబడ్డీ పోటీలు మంగళవారం రాత్రి ముగిశాయి. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మేకల పావని అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా స్థానిక ఎస్సై సిరిసిల్ల అశోక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు క్రమశిక్షణతో, నిబద్ధతతో ముందుకు సాగితే మంచి భవిష్యత్తు సాధించగలరని సూచించారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడల ద్వారా ఆరోగ్యం, ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి సింగరపు తిరుపతి, ఉపాధ్యక్షులు బొడ్డు రాములు, బొడ్డు నారాయణ, ఈతరం యువజన సంఘం అధ్యక్షుడు జి. నరేష్, కార్యదర్శి ఈ. సాయి గణేష్ పాల్గొని విజేతలకు అభినందనలు తెలిపారు.బాలికల విభాగంలో 14 జట్లు, బాలుర విభాగంలో 22 జట్లు పాల్గొన్నాయి.విజేతల వివరాలు,బాలికల విభాగం: ప్రథమ బహుమతి , కెజీబీవీ, ఇల్లంతకుంటద్వితీయ బహుమతి టీఎస్ మోడల్ స్కూల్, రహీం ఖాన్‌పేట బాలుర విభాగం, ప్రథమ బహుమతి చెక్కపలి,ద్వితీయ బహుమతి , టీఎస్ మోడల్ స్కూల్, రహీం ఖాన్‌పేట.ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు దేవత ప్రభాకర్, రవీందర్ రావు, సంపత్ రావు, సాన బాబు, సంతోష్, మామిడి శ్రీను, నరేష్, మదన్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లాపూర్లో అభివృద్ధి పనులను ప్రారంభించిన
# ఉప్పల్ ఎమ్మెల్యే బండారి క్ష్మారెడ్డి





మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్, నవంబర్ 12 తెలంగాణ పత్రిక

మల్లాపూర్ డివిజన్ పరిధిలోని గ్రీన్ హిల్స్ కాలనీ ఫేస్ 2 లో, 73 లక్షల రూపాయలతో డ్రైనేజి లైను పనులకు మల్లాపూర్ సర్వే నెం 110 లో, జిమ్ సెంటర్ అనుకోని ఉన్న ఖాళీ స్థలానికి 8.5 లక్షల రూపాయలతో ప్రహరి గోడ నిర్మాణపు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి ఈ సందర్భంగా గ్రీన్ హిల్స్ కాలనీ ఫేస్ 2 నెలకొన్న పలు సమస్యలను పరిశీలించారు, వాటిని దశల వారిగా పరిష్కరిస్తానని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో జివెచ్ఎంసి, కాప్రా సర్కిల్, డిఈ, రూపా, ఏఈ శ్రవంతి స్థానిక కాలనీ వాసులు సుదర్శన్, రాజేష్, అల్తాఫ్, విజయ్ గౌడ్, నిరంజన్, నాగరాజు నాయకులు, రాపోలు సతీష్, తండా వాసుగౌడ్, కుంటి కృష్ణ, ఉస్మాన్, అల్లాడి కృష్ణయాదవ్, మల్లేష్, రాములు నాయక్, రఘు, శ్రీశైలం, శ్రీనివాస్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి,సంక్షేమంలో పూర్తిగా వైఫల్యం చెందిన కాంగ్రెస్ ప్రభుత్వం

**బీఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు శీలం స్వామి**

**ముస్తాబాద్ నవంబర్ 12(తెలంగాణ పత్రిక)**

ముస్తాబాద్ మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు శీలం స్వామి పత్రిక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా శీలం స్వామి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి 6 గ్యారెంటీల పేరిట మరియు 420 హామీల పేరిట ప్రజలకు హామీలను ఇచ్చి,ప్రభుత్వం వచ్చిన తర్వాత వాటిని అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందారని అన్నారు.రాష్ట్రంలోని ఏ గ్రామంలో చూసినా కాంగ్రెస్ ప్రభుత్వ చేసిన అభివృద్ధి ఏమిలేదని,బీఆర్ఎస్ ప్రభుత్వంలో గ్రామ గ్రామాన కట్టిన ప్రభుత్వ కార్యాలయాలు,భవనాలకు కలర్లు కూడా వెపించే చేత కాని అసమర్థత కాంగ్రెస్ ప్రభుత్వానిదని,అలాగే సంక్షేమంను ప్రజలకు అందించడంలో ఈ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని అన్నారు.ఆరు గ్యారెంటీలు మహాలక్ష్మీ



పేరిట అడబిడ్డలకు అందని 2500 పథకం,రైతుకు ఏటా అందిస్తానన్న 15 వేల భరోసా మోసం,రైతు కూలీలకు అందని 12 వేలు,2 లక్షల ఋణమాఫీ పేరిట మోసం,500 వరి బోనస్ మోసం,వృద్ధులకు చేయూత పేరుతో 4 వేలు పెన్షన్ అందిస్తామని మోసం,అందరికీ అందని గృహ జ్యోతి,యువవికాసం పేరుతో యువతతో లక్షల అప్లికేషన్ లు చేపించుకొని ఆ పథకాన్ని అటుకెక్కించిన తీరు,విద్యా రంగం పేరుతో కాలేజీ వెళ్ళే అమ్మాయికు స్కూటీలు ఇస్తానని మోసం,మండలానికి ఒక ఇంటర్నేషనల్ స్కూలు పేరిట ఘరానామోసం,ప్రతి విద్యార్థికి ఐదు లక్షల విద్యా భరోసా కార్డు పేరిట విద్యార్థుల మోసం చేశారని,ఇవే కాకుండా 420 హామీలు ఇచ్చి తెలంగాణ ప్రజలందరినీ మోసం చేస్తున్నటువంటి తీరును ప్రజలు గ్రహించి,ప్రభుత్వంపై తిరుగుబాటుకు సిద్ధంగా ఉన్నారని రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని గ్రామాలలో చిత్తుచిత్తు ఓడించడానికి ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పారిపెల్లి శ్రీనివాస్,పడిగే ఆంజనేయులు,కోడె శ్రీనివాస్,సోషల్ మీడియా వారియర్ పరిధిపేట వెంకటేష్,కేటీఆర్ సేన ముస్తాబాద్ మండల అధ్యక్షుడు వంగూరి దిలీప్,భూక్య మధు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన వికాస్ రావు



**కథలాపూర్ తెలంగాణ పత్రిక నవంబర్ 12**

భారతీయ జనతా పార్టీ కార్యకర్త పోసానిపేట్ గ్రామానికి చెందిన జవిడి రఘుపతి రెడ్డి నిన్న రోడ్ ఆక్సిడెంట్ లో మరణించడంతో ఈరోజు వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ శ్రీ చెన్నమనేని వికాస్ గారు వారి ఇంటికి వెళ్లి కుటుంబాన్ని పారామర్శించి వారిని ఓదార్చారు వారి వెంట మండల అధ్యక్షులు మల్యాల మారుతి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి,గాందారి శ్రీనివాస్,కథలాపూర్ మహేష్,గడ్డం రాజేందర్,బత్తుల రవి,దండిక లింగం,ఆరే శివ,సురేష్,లింగమూర్తి,సాయిరెడ్డి,సాయి,గణేష్ పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆశీస్సులు అందరి మీద వుండాలి

**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 12 తెలంగాణ పత్రిక**

అయ్యప్ప ఆశీస్సులు అందరి మీద వుండాలి అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మీర్ పేట హౌసింగ్ బోర్డు డివిజన్ పరిధిలోని తిరుమల నగర్ లో బాలు గురు స్వామి ఆధ్వర్యంలో జరిగిన 8వ అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమం లో ఆయన





పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మీర్ పేట హౌసింగ్ బోర్డు డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్ , మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి , కాలనీ అధ్యక్షుడు మల్లేష్ గౌడ్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద అమ్మాయి పెళ్లికి పుస్తె-మట్టెలు వితరణ

**ముస్తాబాద్ నవంబర్ 12(తెలంగాణ పత్రిక)**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం చిప్పలపల్లి గ్రామంలోని కొమీరే రేణుక కూతురు పవిత్ర వివాహం నేడు(గురువారం) ఉన్నందున వారి యొక్క ఆర్థిక పరిస్థితిని మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొమ్మటి రాజమల్లు గూడెం గ్రామానికి చెందిన



చిట్నేని మాధవి-వెంకటేశ్వరరావు,విద్యాసాగర్ రావుకి తెలపడంతోనే మంచి మనసుతో నిరుపేద కుటుంబ పెళ్లి కూతురుకు బుధవారం రోజు పుస్తె-మట్టెలు అందించారు.నిరుపేద కుటుంబ సభ్యులు చిట్నేని మాధవి -వెంకటేశ్వరరావు,విద్యాసాగర్ రావుకి ధన్యవాదాలు తెలిపారు.ఇంతకుముందు కూడా చిప్పలపల్లి గ్రామంలోని అనేక రకాలుగా సహాయ సహకారాలు అందించారని వారికి చిప్పలపల్లి గ్రామం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేసారు.

## ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా అర్ధరాత్రి దర్శనాలు నిలిపివేయాల్సిన అవసరమేంటి



**బీజేపీ పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్**

**వేములవాడ, నవంబర్, 12, తెలంగాణ పత్రిక.**

బిజెపి పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ దేవాలయ హుటాహుటిన దర్శనాలు నిలిపివేయడమేంటని దేవాలయ అధికారుల తీరుపై మండిపడ్డారూ వేములవాడ రాజన్న ఆలయం మూసివేత నేపథ్యంలో వేములవాడ బిజెపి సీనియర్ నాయకులు ప్రతాపరామకృష్ణ ఆలయం ముందు బుధవారం మాటాడుతూ . అభివృద్ధికి బిజెపి పార్టీ వ్యతిరేకం కాదని,ఆలయం మూసివేస్తే ప్రత్యక్షంగా కానీ పరోక్షంగా కానీ అనేక కుటుంబాలు రోడ్డున పడతాయన్నారు. ముందుగా ఆలయంలోని దర్గాను తొలగించిన తర్వాతే దేవత మూర్తుల విగ్రహాలను ముట్టుకోవాలన్నారు. దర్శనాల నేపథ్యంలో భక్తులకు ప్రజలకు స్పష్టమైన ప్రకటన ఇవ్వాల్సిన ఆవశ్యకత అధికారులకు లేదా అంటూ ప్రశ్నించారు ఈ కార్యక్రమంలో రేగుల రాజకుమార్ మెరుగు లక్ష్మణ్ అన్నం నరసయ్య పిన్నింటి హనుమాన్లు నామాల శేఖర్ కొన్నాళ రఘుపతి నేరెళ్ల సాయి గుడిసె మనోజ్ లాల శేఖర్ సగ్గు రాహుల్ గుంటి కనకయ్య జవాజీ శేఖర్ డాక్టర్ వెంకన్న నాయకులు నేరెళ్ల కిరణ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# 150 కోట్లతో వేములవాడ రాజన్న ఆలయంతో పాటు పట్టణ అభివృద్ధి..

**రాజన్న అభివృద్ధికి సహకరించండి**

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**వేములవాడ, నవంబర్, 12 తెలంగాణ పత్రిక.**

వేములవాడ శరవేగంగా రాజన్న ఆలయ అభివృద్ధి పనులు జరుగుతున్నాయని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు.రూ.150 కోట్లతో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంతో పాటు పట్టణ అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా కొనసాగుతున్నాయని ఆయన వెల్లడించారు.ఆలయ అభివృద్ధి పనులను అకస్మాత్తుగా తనిఖీ చేసిన విప్,అధికారుల నుంచి పురోగతి వివరాలు తెలుసుకున్నారు.అనంతరం విలేకరులతో మాట్లాడుతూ. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలయాభివృద్ధిపై ప్రత్యేక చొరవ తీసుకుని అవసరమైన నిధులను మంజూరు చేశారని చెప్పారు. శృంగేరి జగద్గురు విధిశేఖర భారతి స్వామివారి సూచనల మేరకు ఆలయ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు. ఇటీవల స్వామివారు స్వయంగా వచ్చి ఆలయ పరిశీలన చేసి పలు సలహాలు ఇచ్చారని గుర్తుచేశారు.ఆలయ



నిర్మాణ పనుల కారణంగా భక్తులకు ఇబ్బంది కలగకుండా భీమేశ్వర ఆలయంలో ఆర్జిత సేవల కోసం తగిన ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. స్వామివారి కళ్యాణం, కోడే కుంకుమ పూజ, సత్యనారాయణ వ్రతం వంటి అన్ని సేవలు అక్కడ నిర్వహించేలా ఏర్పాట్లు చేసినట్టు వివరించారు.రాజన్న ఆలయం ఎదుట ఉన్న రావిచెట్టు వద్ద భక్తులకు దర్శన సౌకర్యం కల్పించినట్లు తెలిపారు.ప్రజల, భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఆలయాభివృద్ధి జరుగుతోందని, అందరి సలహాలు, సూచనలను పరిగణలోకి తీసుకుంటున్నామని ఆది శ్రీనివాస్ అన్నారు.రాజన్న భక్తులు,వేములవాడ





ప్రజలు,తెలంగాణ వ్యాప్తంగా ఉన్న భక్తులు ఆలయ అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు.

## వేములవాడ రాజన్న ఆలయంలో దర్శనాలు నిలిపివేత



**-భీమేశ్వర ఆలయంలో దర్శనానికి ఏర్పాట్లు**

**వేములవాడ, నవంబర్, 12, తెలంగాణ పత్రిక.**

దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి.ఈ నేపథ్యంలో బుధవారం రాజన్న దర్శనాలను ఆలయ అర్చక బృందం, అధికార యంత్రాంగం నిలిపివేశారు.ఈ సందర్భంగా రాజన్న ఆలయ ప్రధాన ముఖద్వారం బుధవారం తెల్లవారుజామున మూసివేశారు. భక్తుల మనోభావాలు దెబ్బ తినకుండా భీమేశ్వరాలయంలో దర్శనాలతోపాటు మొక్కులు, కల్యాణాలు, ఆర్జిక సేవలను యధావిధిగా కొనసాగిస్తామని ఆలయ అధికారులు తెలిపారు. రాజన్న ఆలయ గర్భగుడి దర్శనం ఎల్ ఈ డీ స్క్రీన్ ద్వారా భక్తులకు అందించనున్నట్లు ఈవో రమాదేవి తెలిపారు.ఆలయ అభివృద్ధికి భక్తులు పుర ప్రముఖులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# మంత్రి గారి సహకారంతో, తుమ్మల యుగంధర్ గారి పట్టుదలతో 46 వ డివిజన్ లో కొత్త విద్యుత్ కాంతులులిబాణాల

**(తెలంగాణ పత్రిక నవంబర్ 12 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)**

ఖమ్మం జిల్లా విద్యుత్ శాఖ అధికారులు నిర్వహిస్తున్న పల్లె బాట,పట్టణబాట కార్యక్రమాలలో భాగంగా ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మొట్టమొదటి సారిగా 46 వ డివిజన్ లో చేపట్టే విద్యుత్ పనులకు రామారావు,, క్రాంతి సింహా,, సబ్ ఇంజినీర్ నాగరాజు, ఫోర్ మెన్,, లైన్ ఇన్స్పెక్టర్, తదితరులు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. 46వ డివిజన్ లో ఎన్నో ఏండ్లుగా రోడ్డు కు మధ్యలో ఉన్న కరెంట్ స్తంభాలు,, ఇండ్ల మీదనుండి వెళు _న్న విద్యుత్ తీగలు, శిధిలావస్థలో ఉన్న స్తంభాలు, పెరిగిన అవసరాలకు తగ్గట్లు లేని విద్యుత్ (లోడ్) తీగల స్థానంలో కొత్త వాటిని అమర్చాలని యువ నాయకుడు తుమ్మల యుగంధర్ దృష్టికి సమస్యను తీసుకెళ్లగా వెంటనే స్పందించి ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించి,దానికి



అంచనాలు వేయించి గౌరవ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో మున్సిపల్ సాధారణ నిధుల నుండి 8,,62,677/ రూపాయల చెక్కు ను ట్రాన్స్ కో కు పంపించి ఎన్నాళ్లుగానో డివిజన్ ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యకు యుగంధర్ బాబు చరమ గీతం పాడటం జరిగింది. ఆ యొక్క పనులను ఈ రోజు డివిజన్ కాంగ్రెస్ నాయకులు , పెద్దల సహకారంతో విద్యుత్ అధికారుల ఆధ్వర్యంలో



కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించడం జరిగింది. , మా డివిజన్ సమస్యల పట్ల వేగంగా స్పందిస్తున్న యుగంధర్ కి మా డివిజన్ ప్రజలు ఎల్లవేళల కృతజ్ఞతా భావంతో ఉంటారు. ఎంతో మంది నాయకులు వచ్చారు కానీ అడిగిన వెంటనే కాదనుకున్న పనిని చేసి చూపిస్తున్న అభివృద్ధి ప్రదాతకు రెండు చేతులు జోడించి నమస్కరిస్తున్న ఇట్లు బాణాల లక్ష్మణ్ 46 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్.

## రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన :- వాలబోయిన



(తెలంగాణ పత్రిక నవంబర్ 12 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఈరోజు ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నంత శ్రేణి కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి చాంబర్లో రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ శ్రీమతి లక్ష్మీబాయి ని ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ యరగర్ల హనుమంతరావు తో పాటు మర్యాదపూర్వకంగా కలిసిన కూరగాయల కమిషన్ వ్యాపారస్తులు, కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా నాయకులు వాలబోయిన వెంకటేశ్వర్లు ముదిరాజ్ , సహచర కూరగాయల కమిషన్ వ్యాపారస్తులు డివిఎన్ శరత్ కుమార్ మరియు ఖమ్మం కు విచ్చేసిన సందర్భంగా వ్యవసాయ శాఖ కమిషనర్ ని వ్యవసాయ శాఖ అధికారులు కలవడం జరిగినది.

## మానవహారంతో గంజాయి వ్యతిరేక సంకల్పం



**14 న జరిగే కార్యక్రమాన్ని జయప్రదం చేయండి : కమిటీ నాయకుల పిలుపు**

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, నవంబర్ 12:

నవంబర్ 14న బాలల దినోత్సవం సందర్భంగా జరగబోయే మానవహార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గంజాయి వ్యతిరేక కమిటీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ ఆధ్వర్యంలో మంగళవారం నాడు జరిగిన అఖిలపక్ష, బస్తి కమిటీల గంజాయి వ్యతిరేక సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను కమిటీ ప్రతినిధులు బుధవారం జగద్గిరిగుట్ట పోలీస్ ఇన్స్పెక్టర్ బి. వెంకటేష్‌కు వివరించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ మాట్లాడుతూ బస్తి స్థాయిలో పోలీసు అధికారులు, స్థానిక నాయకులు, ప్రజలు, విద్యార్థులు పాల్గొనేలా గంజాయి వ్యతిరేక అవగాహన కార్యక్రమాలు కొనసాగించాలని, అదే విధంగా బాలల దినోత్సవం రోజు ఐక్యతకు ప్రతీకగా మానవహారం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. 14 న చేపట్టబోయే కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని, నేరాల రహిత సమాజ నిర్మాణానికి ఇది బాటలువేస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీఐ వెంకటేష్ మాట్లాడుతూ, "పోలీసు సిబ్బంది కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. ప్రతి బస్తిలో గంజాయి వ్యతిరేక సమావేశాలను నిర్వహిస్తాం" అని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో సహాయ కార్యదర్శులు హరినాథ్, రాములు, కాంగ్రెస్ నాయకుడు సాయి పంతులు, బిఆర్ఎస్ నాయకుడు సాజిద్, జనసేన నాయకుడు సతీష్, లేనిన్ నగర్ నాయకులు సదానందం, సాయిలు, రాజు, రవీందర్, శ్రీనివాస్ నగర్ ఖాయుమ్, మైసమ్మ నగర్ బ్రహ్మనంద చారి, కృష్ణ, వెంకటేష్, సోమయ్య నగర్ కుమారస్వామి, శ్రీనివాస్, ప్రజానాట్యమండలి బాబు, ట్రాన్స్‌పోర్ట్ యూనియన్ అధ్యక్షులు శ్రీనివాస్ చారి, బీరప్ప నగర్ చారి, దేవమ్మ బస్తి వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో గాయపడిన వ్యక్తినికి పరామర్శ



నవంబర్ 12 కొణిజర్ల (తెలంగాణ పత్రిక)

కొనిజర్ల మండలం: పెద్దగోపతి గ్రామ పంచాయతీలో అనంతారం గ్రామానికి చెందిన నాయిని శ్రీనివాసరావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి విశ్రాంతి తీసుకుంటున్న శ్రీనివాసరావును పరామర్శించిన కొనిజర్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఊటుకూరి రంజిత్ పెద్దగోపతి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దొడ్డ బాబురావు, నున్న సత్యనారాయణ అనంతారం గ్రామానికి చెందిన శ్రీను ను పరామర్శించి అన్ని విధాలుగా అండగా ఉంటామని ఆకుటుంబానికి మనోధైర్యం కల్పించారు ఈ కార్యక్రమంలో తడికమల్ల సుధాకర్,నక్క వెంకట్, విజయ్,వెంకటేశ్వర్లు, కిట్టయ్య,రమేష్, సైదారావు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎంపిడిఓను సన్మానించిన మండల కాంగ్రెస్ నాయకులు

**అధ్యక్షులు శైలందర్ రెడ్డి**

వెల్గటూర్ నవంబర్ 12(తెలంగాణ పత్రిక)



వెల్గటూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటిపర్తి శైలెందర్ రెడ్డీ ఆధ్వర్యంలో బుధవారం నూతన ఎంపిడిఓ వెంకట ప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మండల నాయకులతో కలిసి నూతన ఎంపిడిఓ వెంకట ప్రసాద్ కీ శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మెరుగు మురళి గౌడ్, మాజీ సింగల్ విండో చైర్మన్ పొనుగోటి రామ్మోహన్ రావు, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మెన్ గొల్ల తిరుపతి, మాజీ ఉపసర్పంచ్ గుండాటి సందీప్ రెడ్డీ, ఎస్సి సెల్ అధ్యక్షుడు రవి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జూపాక ప్రవీణ్,సప్ప లింగయ్య, నాయకులు వెలగందుల సంతోష్, మన్నే జితేందర్, గుమ్ముల అజయ్, గ్రామ శాఖ అధ్యక్షుడు కునే సంతోష్, గాలే హరీష్, గంగుల సుధాకర్, తిరుకొగిలా రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు పై రైతులకు పలు సూచనలు చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**17 % లోపు తేమ వచ్చాక ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలి.**

**నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు తరలింపు**

పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ 12 ( తెలంగాణ పత్రిక )



రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని 17 % లోపు వచ్చిన తర్వాత కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో సూచించారు. రైతులు వరి కోతల తర్వాత మంచిగా ధాన్యాన్ని ఆరబెట్టుకొని మాత్రమే ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, పొలం నుండి నేరుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావద్దని కలెక్టర్ కోరారు. 17% లోపు ధాన్యంలో తేమ వచ్చేవరకు ఆర పెట్టుకోవాల్సి ఉంటుందని లేకపోతే ధాన్యం కాంటా ఆలస్యంగా 4 నుంచి 5 రోజుల తర్వాత జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యం వేరే రైతులు తీసుకుని వస్తే మీ కంటే వెనుక వచ్చిన ఆరిన వడ్లను కంటా పెట్టడం జరుగుతుందని. మన తర్వాత వచ్చిన వారి ధాన్యం కొనుగోలు చేస్తున్నారని రైతులు బాధపడుతూ ఫిర్యాదు చేయడం వల్ల ప్రయోజనం ఉండదని కలెక్టర్ తెలిపారు. రోజంతా ఆరబెట్టిన ధాన్యం పై రాత్రిపూట ప్లాస్టిక్ కవర్లు కప్పుకోవాలని లేకపోతే, రాత్రి పూట ఆరిన ధాన్యం లో మరల తేమ శాతం పెరిగే అవకాశం ఉంటుందని కలెక్టర్ సూచించారు.రైతులు ఆరిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని వస్తే అదే రోజు కాంటా వేసి సంబంధిత మిల్లులకు కూడా ధాన్యాన్ని తరలిస్తారన్నారు.రైతులు కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బంది పడకుండా ఉండాలంటే ధాన్యాన్ని ఆర బెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలని మనవిచేస్తున్నట్లు కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## నాణ్యమైన ధాన్యం కొనుగోలు త్వరగా పూర్తి చేయాలి.

**-కొనుగోలు చేసిన ధాన్యం అదే రోజు రైస్ మిల్లులకు తరలించాలి**

**-సుల్తానాబాద్ మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన పర్యటించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి, ప్రతినిధి , నవంబర్ 12 ( తెలంగాణ పత్రిక )



ధాన్యం కొనుగోలు కేంద్రాలకి వచ్చిన ధాన్యం నాణ్యత ప్రమాణాలు రాగానే త్వరగా కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షఅన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సుల్తానాబాద్ మండలంలోని చిన్న బొంకూరు గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూకొనుగోలు కేంద్రాలలో నాణ్యత ప్రమాణాలను పరీక్షించి నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని,కొనుగోలు చేసిన ధాన్యాన్ని అదేరోజు రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.



కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని, రైతులకు 48 గంటల లోగా చెల్లింపులు జరిగేలా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అవసరమైన వసతులు కల్పించాలన్నారు. సన్న రకం ధాన్యం కొనుగోలు ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. రైస్ మిల్లుల వద్ద ఎటువంటి జాప్యం లేకుండా దిగుమతి అయ్యేలా చూడాలని అన్నారు. హమాలీల సమస్య లేకుండా జాగ్రత్త వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి కే. శ్రీనాథ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాహితీ లోకానికి తీరని లోటు

**-పెద్దపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రజా కవి అందెశ్రీకి ఘన నివాళి**

పెద్దపల్లి ,ప్రతినిధి నవంబర్ 12 ( తెలంగాణ పత్రిక )



ప్రజా కవిగా కీర్తి అందుకున్న అందె శ్రీ అకాల మరణం తెలంగాణ సమాజానికి, సాహితీ లోకానికి తీరని లోటు. బుధవారం ప్రెస్ క్లబ్ లో జర్నలిస్టులు అందె శ్రీ కి ఘన నివాళిలు అర్పించారు. అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడ్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కొల్లూరి గోపి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన సాంస్కృతిక ఉద్యమంలో కవిగా తన పాటలతో, సాహిత్యంతో అందె శ్రీ కీలక పాత్ర పోషించడన్నారు. అందె శ్రీ తెలంగాణ ఉద్యమ భావజాలాన్ని జయ జయ హే తెలంగాణ గేయ రూపంలో రచించిన గీతం యావత్ తెలంగాణ ప్రజల్లో చిరస్థాయిగా ఉంటుందన్నారు. నివాళులు అర్పిస్తూ అందెశ్రీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తూ దుఃఖ సాగరంలో ఉన్న వారి కుటుంబ సభ్యులకు ప్రెస్ క్లబ్ తరపున ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు తిర్రి తిరుపతి గౌడ్, కోశాధికారి అరెల్లి మల్లేష్, కాల్వ రమేష్, లైశెట్టి రాజు, రాజమల్లు, తిర్రి సుధాకర్ గౌడ్, వంశీ కృష్ణ, నాగపూరి తిరుపతి, తోట సతీష్, అనకట్ల ప్రసా ద్, మాచర్ల వంశీ, అడ్డగుంట రాజేందర్,మారుపాక అంజి, మేకల సంతోష్, నాగిశెట్టి శ్రీనివాస్, కత్తర్ల తిరుపతి, ఉమేష్, సాబీర్ పాషా, ఆర్.తిరుపతి, జీ.సాయి వంశీ, షెకిల్ తదితరులు పాల్గొన్నారు.



## న్యాయవాదుల సమస్యలు పరిష్కారానికి కృషి



**-బార్ కౌన్సిల్ అభ్యర్థి పొన్నం అశోక్ గౌడ్**

పెద్దపల్లి, ఆర్సి నవంబర్ 12 (తెలంగాణ పత్రిక)

న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎల్లవేళలా కృషి చేస్తానని హైకోర్టు బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు,మాజీ అసిస్టెంట్ సొలిసిటర్ జనరల్, తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కమిటీ లీగల్ సెల్ చైర్మన్, పొన్నం అశోక్ గౌడ్ అన్నారు.తెలంగాణ బార్ కౌన్సిల్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న అశోక్ గౌడ్ బుధవారం సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ న్యాయవాదులతో సమావేశమయ్యారు.బార్ కౌన్సిల్ ఎన్నికలలో మద్దతు ఇచ్చి తనను గెలిపించాలంటూ అశోక్ గౌడ్ న్యాయవాదులను కోరారు. ఈ సందర్భంగా అశోక్ గౌడ్ మాట్లాడుతూ,న్యాయవాదులకు అందించే డెత్ బెనిఫిట్ ను రూ.లు 15 లక్షలు చెల్లించెందుకు, న్యాయవాదులకు ఆరోగ్య భీమా సౌకర్యాన్ని 2 లక్షల నుండి 5 లక్షలకు పెంచడానికి, జూనియర్ న్యాయవాదులకు స్టైఫండ్ ఇప్పించేందుకు ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకువస్తామని, న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.బార్ కౌన్సిల్ సభ్యులుగా మొదటి ప్రాధాన్యత ఓటు వేసి తనను గెలిపించాలని న్యాయవాదులను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎజిపి దూడం ఆంజనేయులు,బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి బోయిని భూమయ్య, న్యాయవాదులు భూసారపు బాల కిషన్ ప్రసాద్,మదూరి ఆంజనేయులు,ఆవుల లక్ష్మీ రాజం, పడాల శ్రీరాములు, జోగుల రమేష్,అవునూరి సత్యనారాయణ,కోడం అజయ్, సామల రాజేంద్ర ప్రసాద్, ఆవుల శివకృష్ణ, గుడ్ల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఈర్ల స్వరూప-సురేందర్ ను పరామర్శించిన ఎమ్మెల్యే విజ్జన్న సతీమణి పావని

పెద్దపల్లి,ప్రతినిధి నవంబర్ 12 (తెలంగాణ పత్రిక)

పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప సురేందర్ కుమారుడు విశ్వతేజ్ బుధవారం రోజున మరణించగా వారి నివాసానికి వెళ్ళి విశ్వతేజ్ పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు ఈర్ల స్వరూప- సురేందర్ ను పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని తెలిపి ఆ





భగవంతుడు ఈర్ల స్వరూప-సురేందర్ వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని స్థానిక పెద్దపల్లి ఎమ్మెల్యే సతీమణి పావని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు,డైరెక్టర్లు,సింగిల్ విండో చైర్మన్లు,డైరక్టర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ భూములు మాయం ...

-అవినీతికి అడ్డగా మారిన రెవిన్యూ కార్యాలయం...
-అక్రమ పట్టాలను రద్దు చేయాలి... గొండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి



వెంకటాపురం (తెలంగాణ పత్రిక) నవంబర్ 12

ఏజెన్సీ ప్రాంతమైన ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో ప్రభుత్వ భూములు గిరిజనేతరుల కబంధ హస్తాల్లో ఉన్నాయని పూనెం సాయి ఆరోపించారు.వెంకటాపురం మండలం మరికాల సర్వేనెంబర్ 9 లో బడ గిరిజనేతరుల అక్రమ పట్టాలను రద్దు చేయాలని,జి ఎస్ పి ఆధ్వర్యంలో తాసిల్దార్ వేణుగోపాల్ కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి మాట్లాడుతూ.షెడ్యూల్ ప్రాంతమైన వెంకటాపురం మరికాల (జెడ్) సర్వే నెంబర్ 9లో 1/70 చట్టానికి విరుద్ధంగా వలస బడా గిరిజనేతరులకు రెవిన్యూ అధికారులు ఎలా? పట్టాలు ఇచ్చారని ఆయన మండిపడ్డారు.అక్రమార్కులతో అవినీతి అధికారులు కూడా చేదోడు వాదోడుగా నిలుస్తూ ఏజెన్సీ చట్టాలను తుంగలో తొక్కుతున్నారని ఆయన అన్నారు.దొడ్డి దారిన పట్టాలు పొందేందుకు గిరిజనేతరులు ప్రయత్నాలు చేస్తుంటే వారికి అధికారులు కూడా వత్తాసు పలుకుతూ ప్రభుత్వ భూములను వారి సొత్తు చేస్తున్నారని,అలా ఏజెన్సీ ప్రభుత్వ భూములు మొత్తం గిరిజనేతరుల కబంధహస్తాల్లోకి చేరుతున్నాయని ఆయన ఆరోపించారు. మరికాల జెడ్ రెవెన్యూ రికార్డు ఆధారంగా సర్వే నెంబర్ 9 లో ఉన్న భూమి మొత్తం ప్రభుత్వం పరిధిలో ఉండాలి,కానీ రెవిన్యూ అధికారుల చేతివాటంతో ప్రభుత్వ భూమిని గిరిజనేతరులకి వారసత్వ భూములుగా రెవిన్యూ అధికారులు చిత్రీకరించారని ఆయన వాపోయారు.ఈ సమస్యను పూర్తిస్థాయిలో జిల్లా కలెక్టర్ విచారణ జరిపి అక్రమ పట్టాలు రద్దు చేయాలని,అలాగే భూమిలేని ఆదివాసులకు ఆ భూమిని కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు.లేని పక్షంలో పూర్తి వాస్తవ రికార్డ్ ఆధారాలతో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి, గొండ్వాన సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.జి ఎస్ పి ములుగు జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్ ,తదితరులు ఉన్నారు.

## పి డి ఎస్ యు నూతన కమిటీ ఎన్నిక

లక్షెట్టిపేట, నవంబర్ 12, తెలంగాణ పత్రిక:

పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం పి డి ఎస్ యు ఏరియా మహా సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పి డి ఎస్ యు మంచిర్యాల జిల్లా ప్రధానకార్యదర్శి శ్రీకాంత్ మాట్లాడుతూ... పి డి ఎస్ యు అమరవీరుల ఆశయాలను పునికి పుచ్చుకొని శాస్త్ర విద్య సాధనకై, విద్యార్థుల హక్కులకై, విద్యార్థుల సమస్యలపై భూమి బుక్తీ, విముక్తి కోసం న్యాయమైన ప్రజా పోరాటాలు చేస్తూ నూతన ప్రజాస్వామ్య విప్లవం తీసుకురావడంలో విద్యార్థి, యువకులు ఈ సమాజంలో జరుగుతున్న అసమానతలపై నిత్య పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. మండల అధ్యక్షులుగా ఏ.సంజయ్ కుమార్, ఉపాధ్యక్షులు మణికంఠ , ప్రధాన కార్యదర్శి బి. శివరాం, సహాయ కార్యదర్శి జె.రోహిత్, కోశాధికారి ఎమ్. సాయి సాగర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షులు పి.సికిందర్, జిల్లా నాయకులు కే. కార్తీక్, వంశీ, అంజి విద్యార్థులు పాల్గొన్నారు.
ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పి డి ఎస్ యు నూతన కమిటీ ఎన్నిక





లక్షెట్టిపేట, నవంబర్ 12, తెలంగాణ పత్రిక:

పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం పి డి ఎస్ యు ఏరియా మహా సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పి డి ఎస్ యు మంచిర్యాల జిల్లా ప్రధానకార్యదర్శి శ్రీకాంత్ మాట్లాడుతూ... పి డి ఎస్ యు అమరవీరుల ఆశయాలను పునికి పుచ్చుకొని శాస్త్ర విద్య సాధనకై, విద్యార్థుల హక్కులకై, విద్యార్థుల సమస్యలపై భూమి బుక్తీ, విముక్తి కోసం న్యాయమైన ప్రజా పోరాటాలు చేస్తూ నూతన ప్రజాస్వామ్య విప్లవం తీసుకురావడంలో విద్యార్థి, యువకులు ఈ సమాజంలో జరుగుతున్న అసమానతలపై నిత్య పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. మండల అధ్యక్షులుగా ఏ.సంజయ్ కుమార్, ఉపాధ్యక్షులు మణికంఠ , ప్రధాన కార్యదర్శి బి. శివరాం, సహాయ కార్యదర్శి జె.రోహిత్, కోశాధికారి ఎమ్. సాయి సాగర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షులు పి.సికిందర్, జిల్లా నాయకులు కే. కార్తీక్, వంశీ, అంజి విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు ఉచితంగా స్కూల్ బ్యాగుల పంపిణి

పెద్దపల్లి, ఆర్సి నవంబర్ 12 (తెలంగాణ పత్రిక)



లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి ఎం. జె.ఎఫ్.ఆధ్వర్యంలో బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్దపల్లి విద్యార్థులకు సీనియర్ లయన్ క్లబ్ డైరెక్టర్ లయన్ రాజ్ కుమార్ అగర్వాల్ ఆర్థిక సహకారంతో వారి తండ్రి స్వర్గీయ సీతారామ్ అగర్వాల్ జ్ఞపకార్థం 10,000/- రూపాయల విలువ గల(50) స్కూల్ బ్యాగులను అందించారు ఈ సందర్భంగా బ్యాగ్స్ ని స్పాన్సర్ చేసిన సీనియర్ లయన్ క్లబ్ డైరెక్టర్ రాజ్ కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ,లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు నోట్ బుక్స్, బ్యాగ్స్ పంపిణి చేయడమే కాకుండా పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ,దానగుణం కలవారు నిజమైన ధనవంతులన్నారు.లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి వారు పాఠశాలలో పేద పిల్లలకు స్కూల్ బ్యాగులు ఉచితంగా అందించడం అభినందనీయమ్మన్నారు.ఢఈ కార్యక్రమంలో స్కూల్ బ్యాగ్స్ దాత లయన్ రాజ్ కుమార్ అగర్వాల్ లయన్స క్లబ్ అఫ్ పెద్దపల్లి ఎం.జె.ఎఫ్.ప్రసిడెంట్ లయన్ బోడకుంట రాంకిషన్ సెక్రెటరి మీసాల సత్యనారాయణ, ఇమిడియేట్ పాస్ట్ ప్రెసిడెంట్ వేల్పుల రమేశ్,మైక్రో క్యాబినేట్ మెంబెర్ బెల్లంకొండ జైపాల్ రెడ్డి, ఆర్.సి.రేకులపల్లి శశాంక, సీనియర్ సభ్యులు కావేటి రాజగోపాల్,ఉపాధ్యక్షులు లయన్ జక్కుల సాయిలు,వైద హరిప్రసాద్,లయన్ వనపర్తి శ్రీనివాస్ ఇంటిరియర్,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయురాలు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా గుంతలు...పట్టించుకోని అధికారులు





సదాశివపేట, నవంబర్ 12,(తెలంగాణ పత్రిక )

సదాశివపేట పట్టణంలో నేషనల్ హైవే కబ్రాస్తాన్ ఎదురుగా, మోమిన్ పేట్ రోడ్డు సెంట్ ఆంటోనీస్ స్కూల్ ఎదురుగా భారీ గుంతలు పడ్డ పట్టించుకోని అధికారులు. ముఖ్యంగా వర్షాలు పడేటప్పుడు ఈ గుంతలు నీటితో నుండి ప్రమాదాలకు కారణం అవుతున్నాయి. ద్విచక్ర వాహనదారులు కింద పడి గాయాలపాలవుతున్నారు. కొందరు స్థానికులు స్వయంగా గుంతలను పూడ్చి వేసిన శాశ్వతపరిష్కారం కోసం అధికారుల స్పందన కోసం ఎదురుచూస్తున్నాను. రోడ్లపై ఉన్న పెద్ద పెద్ద గుంతల వల్ల ప్రమాదానికి దారి తీస్తున్నాయని ద్విచక్ర వాహనదారులు గొంతులో పడి గాయల ఫాలో అవుతున్నారని ప్రాణ నష్టం కూడా జరుగుతుందని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చి, మరమ్మత్తులు చేయాలి. ప్రమాదకరంగా మారిన రోడ్లపై శాశ్వత పరిష్కారం చూపాలి. త ద్వారా ప్రజల భయం లేకుండా ప్రయాణించగలరు

## నోటరైజ్డ్ అఫిడవిట్ అవసరం లేదు

జిల్లా కలెక్టర్ రాజర్షి షా

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక-నవంబర్ 12 :-

విద్య, ఉద్యోగ, సంక్షేమ పథకాల కోసం అవసరమైన మీసేవ ధ్రువపత్రాలు (నివాసం, ఆదాయం,ఈవర్క్ఎస్ , ఈబీసీ, ఓబీసీ, కుటుంబ సభ్యుల ధ్రువపత్రం, జననం/మరణం లేట్ రిజిస్ట్రేషన్ మొదలైనవి) పొందడానికి ఇకపై నోటరైజ్డ్ అఫిడవిట్ అవసరం లేదని జిల్లా కలెక్టర్ రాజర్షి షా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తహసీల్దార్ కార్యాలయాల్లో నోటరైజ్డ్ అఫిడవిట్ అడగడం వలన పేద ప్రజలకు అదనపు ధన వ్యయం, సమయ నష్టం జరుగుతున్నదని జిల్లా యంత్రాంగం దృష్టికి రావడంతో, ఇకపై అలాంటి అఫిడవిట్‌లు లేదా గజిటెడ్ ఆఫీసర్ ధృవీకరణ సమర్పించాల్సిన అవసరం లేకుండా మినహాయింపు ఇచ్చినట్లు చెప్పారు. ఇవి లేని పక్షంలో సెల్ఫ్ అఫిడవిట్ జతపరిచినచో తహసీల్దార్‌లు సర్టిఫికేట్‌లను త్వరితగతిన ధృవీకరించి జారీ చేయాలని ఆదేశించడం జరిగిందని తెలిపారు. అయితే, ఈ సడలింపును దుర్వినియోగం చేసి తప్పుడు పత్రాలు సమర్పించే వారిపై సంబంధిత సర్టిఫికేట్ రద్దు చేయడంతో పాటు చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ విషయమై వివరాల కోసం -డిస్ట్రిక్ట్ మేనేజర్ బి. రవి (ఫోన్: 9989201470)ని సంప్రదించాలని సూచించారు



అయితే ఈ మినహాయింపు కుల ధ్రువీకరణ పత్రాలకు వర్తించదని, ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

# బిస్లరీ పరిశ్రమలో తొలగించిన కార్మికులను వెంటనే పునర్నియమించాలి : సిఐటియు





పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 12 తెలంగాణ పత్రిక

ట్రేడ్ యూనియన్ యాక్ట్ ప్రకారం యూనియన్ ఏర్పరుచుకునే హక్కు కార్మికులకు ఉందని, యూనియన్ ఏర్పాటు చేసుకున్నందుకే కార్మికులను తొలగించడం చట్ట విరుద్ధమని పాశమైలారం పారిశ్రామిక క్లస్టర్ (సిఐటియు) కన్వీనర్ అతిమేల మాణిక్ తీవ్రంగా విమర్శించారు. బుధవారం ఐడిఏ పాశమైలారంలోని బిస్లరీ పరిశ్రమ ముందున సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ బిస్లరీ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలో ఇటీవల కార్మికులు ట్రేడ్ యూనియన్ యాక్ట్ 1926 ప్రకారం యూనియన్ ఏర్పాటు చేసుకున్నారని తెలిపారు. అయితే యాజమాన్యం కక్షపూరితంగా వ్యవహరిస్తూ యూనియన్‌లో సభ్యత్వం వదిలేయాలని, యూనియన్ రద్దు చేసుకోవాలని 50 రూపాయల బాండ్‌పేపర్‌పై సంతకాలు చేయాలని కార్మికులపై ఒత్తిడి తేవడం చట్టవిరుద్ధమని మండిపడ్డారు. కార్మిక శాఖ, పోలీసు అధికారులకు యూనియన్ ఏర్పాటును అధికారికంగా తెలియజేసినా, యాజమాన్యం వేధింపులకు, తొలగింపులకు పాల్పడడం దుర్మార్గమని పేర్కొన్నారు. చట్టాన్ని ఉల్లంఘిస్తూ కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న బిస్లరీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే పోరాటాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పారిశ్రామిక క్లస్టర్ నాయకులు రాజు, వెంకటేష్, శ్రీనివాస్, దుర్గయ్య, బిస్లరీ ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ సెక్రటరీ శేఖర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ నాగరాజు, కోశాధికారి నవీన్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లాలో 12వ తేదీ నుండి 19వ తేదీ వరకు వయోవృద్ధుల వారోత్సవాలు

సంగారెడ్డి నవంబర్ 12 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.....



ఈరోజు అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం పురస్కరించుకొని జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం సంగారెడ్డి లో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా పోస్టర్స్ ఆవిష్కరించడం జరిగింది కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి లలితా కుమారి మాట్లాడుతూ ఈనెల 12 నుండి 19 వరకు వయోవృద్ధుల దినోత్సవ వారోత్సవాలు జరుగుతాయని తెలియజేశారు ఈ ఉత్సవాలలో సీనియర్ సిటిజన్స్ అందరూ పాల్గొనాలని తెలియజేశారు తల్లిదండ్రులు వయోవృద్ధుల పోషణ మరియు సంక్షేమ చట్టం 2007, సీనియర్ సిటిజన్ కొరకు ఏర్పాటు చేయబడిందని తెలియజేశారు. ఈ సంక్షేమ చట్టం గురించి అందరూ అవగాహన కలిగి ఉండాలి అందరికీ తెలియజేయాలని కోరారు. సమాజంలో తల్లిదండ్రులు పిల్లల వలన ఎదుర్కొంటున్న సమస్యల కొరకు వృద్ధుల పోషణ మరియు సంరక్షణ కొరకు ప్రత్యేకమైనటువంటి టోల్ ఫ్రీ నెంబర్? ఏర్పాటు చేయబడింది ఈ టోల్ ఫ్రీ నెంబర్ ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఆర్డిఓ సూర్య రావు, వయో వృద్ధుల, దివ్యాంగుల శాఖ సీనియర్ అసిస్టెంట్ వెంకటేశం, వయోవృద్ధులు మరియు దివ్యాంగులు,ట్రాన్స్ జెండర్స్ శాఖ ఫీల్డ్ రెస్పాన్స్ అధికారి సతీష్,జిల్లా బాలల సంరక్షణ అధికారి రత్నం కమ్యూనిటీ ఎడ్యుకేటర్ ఉమేరా సహిష్ట, సీనియర్ సిటిజన్ అసోసియేషన్ సభ్యులు విజయ రావు, అశోక్ కుమార్ సంగయ్య కృష్ణ సత్తయ్య నరసింహారెడ్డి, ఖాదర్ మైనుద్దీన్ పాల్గొన్నారు జిల్లా సంక్షేమ అధికారి కే లలిత కుమారి.ద మహిళ శిశు దివ్యాంగులు మరియు వయోవృద్ధుల ట్రాన్స్ జెండర్స్ శాఖ అధికారి సంగారెడ్డి జిల్లా.

# భారతీయ జనతా యువమోర్చ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్స్





పెద్దపల్లి,ఆర్సి నవంబర్ 12 (తెలంగాణ పత్రిక)

పెద్దపల్లి పట్టణంలోని ప్రభుత్వ కళాశాల మైదానంలో జిల్లా స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభమైన భారతీయ జనతా పార్టీ సీనియర్ కార్యకర్తలైన పుట్ట మొండయ్య,రాజం ఓదెలు యాదవ్, పిన్నింటి రాజు,గుజ్జుల రాజ నరేందర్ రెడ్డి,కొంతం శ్రీనివాసరెడ్డి,ఆదికేశవరావు స్మారకార్థం భారతీయ జనతా యువ మోర్చా ఆధ్వర్యంలో ఈ టోర్నమెంట్లో నిర్వహించడం జరుగుతుంది, ఈ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి మాట్లాడుతూ క్రీడాకారులను ఉద్దేశించి భారతదేశంలో నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో క్రీడల్లో అగ్రగామిగా నిలుస్తుందని భారత ప్రభుత్వం క్రీడలకు ప్రోత్సాహాలు అందజేస్తుందని,గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా లింక అభివృద్ధి చెందాలని తెలియజేశారు.అలాగే భారతీయ జనతా పార్టీ సీనియర్ కార్యకర్తలను తలుచుకుంటూ వారి సేవలు చిరస్మరణీయమని ప్రజాసేవలో వారు భారతీయ జనతా పార్టీకి వినలేని సేవలందించారని వారిని గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ ఆర్గనైజర్ బెజ్జంకి దిలీప్ కుమార్,నల్ల మనోహర్ రెడ్డి,శివంగారి సతీష్,,మహేందర్ యాదవ్,నిర్మల గౌడ్,మిట్టపల్లి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.ఈ టోర్నమెంట్ విజేతలకు మొదటి బహుమతిగా రూ.50,000 వేలు రెండవ బహుమతిగా రూ.25,000 వేలు నిర్ణయించారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ కాలనీ లో వారం రోజుల నుండి నీటి సరఫరా బంద్

-కాలనీ వాసులు నీళ్ళ కోసం పరేషాన్ అవుతున్నా ఇంకా కళ్ళు తెరవని పంచాయతీ అధికారులు

-వాంకిడి, నవంబర్ 12 (తెలంగాణ పత్రిక):-



వాంకిడి గ్రామ పంచాయతీ అంబేద్కర్ కాలనీలో గత వారం రోజులుగా నీటి సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. శివ కేశవాలయం ఎదుట ఉన్న బోర్‌వెల్ మోటార్ దెబ్బతినడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి సారి మోటార్ చెడి పోయినప్పుడు పంచాయతీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. మిషన్ భగీరథ ద్వారా కూడా నీటి సరఫరా జరగకపోవడంతో పరిస్థితి మరింత క్లిష్టమైందని, కాలనీలో ఉన్నా చేతి పంపు ద్వారా కూడా తగినంత నీరు అందక నీళ్ల కోసం వేరే కాలనీలో వెళ్ళి నీళ్లను తీసుకొని వస్తున్నారు. మోటార్ మరమ్మత్తు పూర్తయ్యే వరకు కాలనీలో నీటి ట్యాంకర్ ను ఏర్పాటు చేసి తాగునీటి సమస్యను పరిష్కరించాలని, కాలనీవాసులు పంచాయతీ అధికారులను కోరుతున్నారు.

# జిల్లా గ్రంథాలయమునకు మాక్సిన్ స్టాండ్ ను బహుకరించిన గ్రూప్ ఫోర్ లో ఉద్యోగం సాధించిన వి, నాగరాజు



కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 12 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,

జిల్లా కేంద్ర గ్రంథాలయం భద్రాద్రి కొత్తగూడెం నందు చదివి గ్రూప్ ఫోర్ లో ఉద్యోగం సాధించిన,వి నాగరాజు, తాను గ్రంథాలయంలో చదివి మంచి ఉద్యోగం సంపాదించుకున్నాను అని గ్రంథాలయంలు తనకు ఎంతగానో సహాయ పడినవి అని కృతజ్ఞతలు తెలిపారు గ్రంథాలయమునకు మాక్సిన్ స్టాండ్ ను బహుకరించారు వీరిని ఉద్దేశించి గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి మాట్లాడుతూ, నిరుపేద కుటుంబంలో నుంచి కష్టపడి చదివి ఉద్యోగాలు సాధించటం నేటీ పోటీ ప్రపంచంలో ఆదర్శంగా తీసుకొని అందరూ చదివి మంచి ఉద్యోగాలు సంపాదించుకోవాలని వితరణగా ఇచ్చిన నాగరాజును ప్రశంసించి శుభాకాంక్షలు తెలియజేసినారు ఈ కార్యక్రమంలో గంథపాలకురాలు జి మణి మృదుల విద్యార్థినీ విద్యార్థులు పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి విభాగాలలో కాంట్రాక్ట్ కార్మికులను తగ్గించాలననే ఆలోచనని విరమించుకోవాలి

-సింగరేణి కాలరీస్ కాంట్రాక్టర్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు, ఎండి రాసుద్దిన్, ఏ, వెంకన్న



కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 12 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,

సింగరేణి లో ఉన్నటువంటి డిపార్ట్మెంట్లలో కాంట్రాక్ట్ కార్మికుల్ని తగ్గించడం కోసం ఆయా రంగాలను ఎత్తివేస్తుందని ఇది సరైన పద్ధతి కాదని వారిని సింగరేణిలో నే యధావిధిగా కొనసాగించాలని సింగరేణి,ఎండి రాశుద్దిన్,ఏ వెంకన్న,కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు పిలుపునిచ్చారు,
ఈరోజు కొత్తగూడెం లోని ఐ ఎఫ్ టి యు , కార్యాలయంలో జరిగిన రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ, సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు అనేక విభాగాలలో గత 30 సంవత్సరాలుగా పనిచేస్తున్నారు. ఇదే పనిని నమ్ముకొని జీవిస్తున్నారు. సింగరేణి యాజమాన్యం కాంట్రాక్టు కార్మికులను తొలగించాల్సి వస్తే ఇతర విభాగాలలో ఉపాధి కల్పించాలి.32 వేలకు పైగా ఉన్నటువంటి కాంట్రాక్ట్ కార్మికులను మరోపక్క 40 వేల మంది ఉన్నటువంటి పర్మనెంట్ కార్మికుల్ని తగ్గించుకుంటూ సింగరేణి మొత్తం కూడా తన బాధ్యతను మరిచిపోయి బొగ్గు మీదనే కేంద్రీకరించకుండా ఇతర రంగాలపై వచ్చిన లాభాలను పెట్టుబడి పెట్టడం చేస్తూ ఇక్కడ కార్మికుల్ని నిర్వీర్యం చేస్తూ వారి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కుదింపు విధానాన్ని తీసుకొస్తూ చేతులు దులుపుకునే ఆలోచనలను తీసుకొని వస్తుంది. ఇది సరైన పద్ధతి కాదని సింగరేణి యాజమాన్యనికి, తెలియజేస్తుంది. లేనియెడల సింగరేణి పరిరక్షణ కోసం ఉద్యమం చేయవలసి వస్తుందని తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డి బ్రహ్మానందం,ఐఎఫ్టియు రాష్ట్ర సహాయ కార్యదర్శులు జే సీతారామయ్య,గౌని నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు అశోక్ ,రాష్ట్ర నాయకులు కొండపల్లి శ్రీనివాస్, ఎన్,సంజీవ్,తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన గౌడ సంఘం రాష్ట్ర నాయకులు...

వీణవంక ప్రతినిధి, నవంబర్ 12(తెలంగాణ పత్రిక).



వీణవంక మండలం ఎలుబాక గ్రామానికి చెందిన గీత కార్మికుడు నల్లగోని కొమరయ్య గత మూడు రోజుల క్రితం వృత్తిలో భాగంగా తాడిచెట్టు పై నుండి కిందపడి మృతి చెందగా, ఇతని పరామర్శించడం కొరకు సర్దార్ సర్వాయి పాపన్న రాష్ట్ర అధ్యక్షులు కోడూరు పరుశురాములు,దోమ్మటి రాజమల్లు గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బొంగోని రాజయ్య గౌడ్ మృతి ని కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది. వారి కుటుంబానికి ప్రభుత్వం నుండి పది లక్షలు ఎక్స్గ్రేషియా ఇచ్చి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్చేయడంజరిగింది.రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఎక్స్గ్రేషియా 1200 కోట్ల రూపాయలు విడుదల చేసి గీత కార్మిక కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సర్దార్ సర్వాయి పాపన్న వీణవంక మండల అధ్యక్షుడు తిప్పని సమ్మయ్య గౌడ్ నియోజకవర్గ అధ్యక్షులు నల్లగొని రాజారాం గౌడ్, ఉపాధ్యక్షులు చేపూరి మొగిలి గౌడ్, మండల గౌరవ అధ్యక్షులు పల్లె రాజమల్లు గౌడ్ మండల కోశాధికారి బుర్ర రాములు గౌడ్,మండల్ నాయకులు తిప్పని సందయ్య గౌడ్, వొల్లాల శ్రీకాంత్ గౌడ్, గ్రామ గౌడ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# సంబురంగా గాజుల పండుగ

ముధోల్: 12నవంబర్(తెలంగాణ పత్రిక)



మండల కేంద్రమైన ముధోల్ లోని జై మార్కండేయ పద్మశాలి ఫ్యామిలీ గాజుల పండుగను మహిళలు సంబురంగా జరుపుకున్నారు. గురువారం మండల కేంద్రంలోని బస్వ గార్డెన్ లో పద్మశాలి ఫ్యామిలీ మహిళలు సభ్యులు చేరుకొని ఒకరినొకరు గాజులను వేసుకుంటూ ప్రేమను వ్యక్తం చేసుకున్నారు. గాజుల పండుగ తో కుటుంబ అందరూ ప్రేమనురాగాలను పంచుకొని ఆనందంగా గడిపారు. చేతులకు గోరింటాకు పెట్టుకొని మురిసిపోయారు. రోజంతా ఉల్లాసంగా ఉత్సాహంగా ఆట పాటలతో సంతోషంగా గడిపీ సహా పంక్తి భోజనాన్ని చేశారు.

# డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంపెయిన్ సీఎంపిఎఫ్ పెన్షనర్ల కొరకు డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంప్ ల నిర్వహణ సద్వినోగం చేసుకోండి

ఐ ఎన్ టి యు సి కొత్తగూడెం ఏరియా,వైస్ ప్రెసిడెంట్, ఎండి రజాక్

కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 12 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,

కేంద్ర ప్రభుత్వం వారి ఆదేశాల మేరకు డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంపెయిన్ 4.0 లో భాగముగా దేశవ్యాప్తంగా అన్ని సంస్థల పెన్షనర్స్ లో "డిజిటల్ సాధికారత" పెంచాలనే ఉద్దేశం తో పెన్షనర్స్ అందరూ తమ ఆండ్రాయిడ్ మొబైల్ నుండే మొబైల్ అప్పికేషన్ ద్వారా సిఎంపిఎఫ్/ సిపిఆర్ఎంఎస్ డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ సమర్పించేందుకు అవగాహన కల్పించేందుకు క్యాంపులను,నిర్వహించవలసినదిగా ఆదేశించారు.దానికి అనుగుణంగా సింగరేణి సంస్థ



కోల్ మైన్ ప్రావిడెంట్ ఫండ్ సంస్థల ఆధ్వర్యంలో డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంప్ లను నిర్వహించబోతున్నారుఅని ఇందులో భాగముగా కొత్తగూడెం ఏరియాలో తేదీ. 14.11.2025 నాడు ఉదయం 10.00 గం ఎఎ లకు డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంప్ ను ఆర్.సి.ఓ.ఏ క్లబ్, రుద్రంపూర్, కొత్తగూడెం ఏరియా నందు నిర్వహించడం జరుగుతుంది. కావున, సిఎంపిఎఫ్ పెన్షన్ పొందుతున్న సింగరేణి మాజీ ఉద్యోగులు మరియు సిపిఆర్ఎంఎస్ కార్డ్ ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని, ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా ఐ ఎన్ టి యు సి యూనియన్ వైస్ ప్రెసిడెంట్ ఎం డి రజాక్ కొత్తగూడెం ఏరియా లోని సింగరేణి మాజీ ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని ప్రకటనలో తెలిపారు.

# ప్రైవేట్ ఉద్యోగి రామానుజయ మృతి - భార్యకు తీవ్ర గాయాలు

సదాశివపేట, నవంబర్ 12,(తెలంగాణ పత్రిక)

మహారాష్ట్ర నుండి హైదరాబాద్కు వస్తున్న దంపతులకు సదాశివపేట పరిధిలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో భర్త మృతి చెందగా భార్య తీవ్రంగా గాయపడింది. వివరాల్లోకి వెళితే నీ కొడుకు పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం మున్సిపాలిటీ నరసయ్య అగ్రహారం, గర్వ వీధికి చెందిన పరాంకుశం రామానుజయ (53) అనే వ్యక్తి ప్రైవేట్ ఉద్యోగిగా ఎస్ఆర్స్ ఇన్ఫ్రా డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్, మహారాష్ట్రలో పనిచేస్తున్నాడు. ఆయన తన భార్య అనురాధతో కలిసి బుధవారం తెల్లవారుజామున స్వంత కారు (నంబరు 1656)లో హైదరాబాద్ వైపు వస్తుండగా, సదాశివపేట మండలం వెంకటాపూర్ బ్రిడ్జి వద్ద ఎదురుగా వస్తున్న






వాహనాన్ని తప్పించబోయి, వెనుక నుండి మరో గుర్తు తెలియని వాహనాన్ని ఢీకొట్టాడు.ఈ ఘటనలో రామానుజయ తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతిచెందగా, భార్య అనురాధకు తీవ్రమైన గాయాలయ్యాయి. ఆమెను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.మృతుడి కుమారుడు పరాంకుశం నాగజ్యోతి నవీన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సదాశివపేట పోలీసు ఇన్స్పెక్టర్ డి. వెంకటేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# జూలూరుపాడు పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్

-రోడ్డు ప్రమాదాలు మరియు సైబర్ నేరాలపై పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు నిత్యం అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలి

కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 12 (తెలంగాణ పత్రిక )

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ జూలూరుపాడు పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను,పరిశీలించారు.అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు.అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు





తీసుకోవాలని సూచించారు.రోడ్డు ప్రమాదాలు,సైబర్ నేరాలపై నిత్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో లోని ప్రజలకు అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని సూచించారు.పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు,సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జూలూరుపాడు సీఐ శ్రీ లక్ష్మి,ఎస్సై రవి మరియు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, ప్లేట్లు, గ్లాసుల పంపిణీ.





మణుగూరు నవంబర్ 12, తెలంగాణ పత్రిక

బి టి పి ఎస్ ఉద్యోగుల ఆధ్వర్యంలో మణుగూరు మండలంలోని తిర్లాపురం పంచాయతీ పరిధిలోని ప్రాథమిక పాఠశాలలో బుధవారం బి టి పి ఎస్ హెల్పింగ్ హ్యాండ్స్ టీం ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. బి టి పి ఎస్ చీఫ్ ఇంజనీర్ భూక్య. బిచ్చన్న ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో ముచటిస్తూ "బి టి పి ఎస్ హెల్పింగ్ హ్యాండ్స్ టీం గత మూడు సంవత్సరాలుగా ప్రత్యేక చొరవతో పలు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ వస్తోందనీ అట్టి సేవా కార్యక్రమాలలో భాగంగా తిర్లాపురం ప్రాథమిక పాఠశాలలో సుమారు వందమంది విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేయడం అట్టి కార్యక్రమానికి తనను ముఖ్యఅతిథిగా ఆహ్వానించడం సంతోషంగా ఉందన్నారు విద్యార్థుల బాధ్యతను కూడా ఈ సందర్భంగా ఆయన గుర్తు చేస్తూ చదువును ఇష్టంగా చదువుకోవాలి కాని, కష్టంగా చదవ కూడదని అన్నారు. అదే విధంగా విద్యార్థిని విద్యార్థులు సెల్ఫోన్కు దూరంగా ఉండి చదువుపై దృష్టి పెట్టి, బాగా చదివి తల్లిదండ్రులకు, గురువులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలనీ ఆయన ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమంలో హెల్పింగ్ హ్యాండ్స్ టీం సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మానవత్వాన్ని చాటుతున్న సీఐ శివకుమార్



వనపర్తి జిల్లా ఆత్మకూరు తెలంగాణ పత్రిక నవంబర్ 12

అమరచింత మండల పరిధిలోని జూరాల ప్రాజెక్టుపై ఇంతలా మయంగా మారిన సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సిఐ శివకుమార్ తన మానవత్వాన్ని చాటుకుంటూ తన సొంత ఖర్చులతో గుంతలు పడిన రోడ్డుపై కంకర వేయించి మరమ్మతులు చేపట్టారు ఈ సందర్భంగా ఆత్మకూర్ సిఐ శివకుమార్ మాట్లాడుతూ గద్వాల నుండి మహబూబ్ నగర్ నారాయణపేట నుండి గద్వాల జిల్లాకు వాహనాలు ప్రతినిత్యం తిరగడంతో రద్దీ ఎక్కువ కావడంతో డ్యామ్ పై గుంతల మయమైన రోడ్డును కంకర వేయించి ప్రజలందరికీ సౌకర్యంగా ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నామని వారన్నారు జూరాల డ్యామ్ ప్రధాన రహదారి కావడంతో ప్రజల ఇబ్బందులు చూడలేకే ఈ కార్యక్రమాన్ని చేపట్టామని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో వారితోపాటు పోలీస్ సిబ్బంది ఆ ఏరియా ప్రయాణికులు పాల్గొన్నారు.

# కిసాన్ యాప్ రద్దు కోసం జిల్లా రైతులు శాంతి ర్యాలీలో పాల్గొనాలి

-బొట్టుపల్లి జయరాం

-వాంకిడి, నవంబర్ 11 (తెలంగాణ పత్రిక):-

ఈ నెల 15న శనివారం జిల్లా కేంద్రంలో నిర్వహించే రైతుల శాంతి ర్యాలీని విజయవంతం చేయాలని జిల్లా రైతులందరు ర్యాలీలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు పిలుపునిచ్చారు. వాంకిడి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన



మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కిసాన్ యాప్ను వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కిసాన్ యాప్ కారణంగా రైతులు స్లాట్ బుకింగ్ సమస్యల వల్ల రైతులు తమ పత్తిని సిసిఐకి సకాలంలో విక్రయించలేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఎకరానికి 15 క్వింటాళ్ల పత్తిని తేమతో సంబంధం లేకుండా కొనుగోలు చేయాలని ఆయన కోరారు. అలాగే జిల్లాలో పత్తి దళారీ వ్యవస్థను పూర్తిగా రద్దు చేసి, పత్తి కొనుగోళ్లు సిసిఐ ద్వారానే జరగాలని బొట్టుపల్లి జయరాం డిమాండ్ చేశారు.



# మెడికల్ కళాశాల క్యాంపస్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్



కామారెడ్డి, నవంబర్ 12, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కేంద్రంలోనూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ వైద్య కళాశాల క్యాంపస్ ను జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్ బుధవారం సందర్శించారు.జిల్లా కేంద్రం లోని దేవునిపల్లి లో నూతనంగా నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ వైద్య కళాశాల క్యాంపస్ను జిల్లా కలెక్టర్ సందర్శించి,నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సూచించి, సంబంధిత శాఖాధికారులకు పలు సూచనలు సలహాలు చేశారు ఈ సందర్భంగా నిర్మాణం లో ఉన్న మెడికల్ కాలేజి మొత్తం కలియ తిరుగుతూ ప్రధాన కళాశాల భవనం, బాలికల హాస్టల్, బాలుర హాస్టల్, డైనింగ్ హాల్ భవనాలను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. పనుల పురోగతిపై , వైద్య కళాశాలకు కావలసిన మంచి నీటి వసతి గురించి మిషన్ భగీరథ , మున్సిపల్ అధికారులను ఆదేశించారు మార్చి లోగా నాణ్యతతో కూడిన నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ మధుమోహన్, మోహన్ మునిసిపల్ కమిషనర్ కామారెడ్డి, మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, పబ్లిక్ హెల్త్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## పెద్ద చెరువును అప్పగించాలని ఎమ్మెల్యేకు వినతి



**ముధోల్:12నవంబర్(తెలంగాణ పత్రిక)**

ముధోల్ మండలంలోని చించాల గ్రామ పెద్ద చెరువును గ్రామపంచాయతీకి అప్పగించాలని గురువారం గ్రామస్తులు ఎమ్మెల్యే రామారావు పటేల్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవలే గ్రామ సభలో జిల్లా పంచాయతీ అధికారి, ఎంపీ ఓ, సెక్రెటరీ ఆధ్వర్యంలో గ్రామ సభను ఏర్పాటు చేసి పెద్ద చెరువును గ్రామ పంచాయతీకి అందజేయాలని తీర్మానం చేయడం జరిగింది. పెద్ద చెరువు కింద దాదాపు 100 ఎకరాలు పంటలు పండిస్తారన్నారు. దీనికి గ్రామస్తులందరూ ఏకగ్రీవంగా గ్రామసభలో ఒప్పుకున్నారు. దీంతో పెద్ద చెరువును గ్రామస్తులకు అప్పగించాలని ఫిషరీస్ ఈడి, జిల్లా కలెక్టర్ కు దృష్టికి తీసుకెళ్లి గ్రామపంచాయతీ పెద్ద చెరువును అప్పగించాలని వినతిపత్రంలో కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో పెండ్యాల సత్యనారాయణ, గట్టుపల్లి సర్వేశ్, భీమేందర్ తో పాటు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## రోడ్డు భద్రత పై అవగాహన కలిగి ఉండాలి



**సదాశివనగర్, నవంబర్12(తెలంగాణ పత్రిక):**

రోడ్డు భద్రత నియమాలపై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని సదాశివనగర్ మండల ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ రాజారెడ్డి అన్నారు.జాతీయ రోడ్డు భద్రత అవగాహన సదస్సు రవాణా శాఖ అధికారులతో కలిసి నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ప్రమాదాలు నివారించడానికి రోడ్డు భద్రతపై అవగాహన పెంచుకోవాలన్నారు.ప్రతీ ఒక్కరు ట్రాఫిక్ నియమాలు పాటించి పోలీసులకు సహకరించాలన్నారు.జాగ్రత్తగా రోడ్డు దాటడం,ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవడం చిన్నతనం నుంచే అలవాటు చేసుకోవాలన్నారు.ప్రయాణ సమయంలో విధిగా హెల్మెట్ ధరించాలన్నారు.కార్యక్రమంలో రవాణాశాఖ అధికారులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చెకుముకి సామర్ధ్య పరీక్ష



**తెలంగాణ పత్రిక శ్రీరంగాపూర్ మండల్ తేదీ 12 నవంబర్ 2025**

బుధవారం రోజు మండల పరిధిలోని శ్రీరంగాపూర్ జడ్పీ హైస్కూల్ నందు ఈరోజు విద్యార్థిని, విద్యార్థులకు చెకుముకి సామర్థ పరీక్ష ఇంచార్జ్ హెడ్మాస్టర్ వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ పరీక్షలో 85 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది. ఇలాంటి పరీక్షల ద్వారా విద్యార్థుల యొక్క శక్తి సామర్థ్యాలు, నైపుణ్యం, ఆలోచన శక్తి పెంచడానికి బాగా దోహదపడుతుంది అని ప్రధానోపాధ్యాయులు తెలియజేశారు. ఈ పరీక్షలోని విజేతలుగా ఇంగ్లీష్ మీడియం లో టెన్త్ విద్యార్థిని మొదటి విజేతగా కుమారి సౌమ్యశ్రీ, రెండవ విజేతగా అమృత, 9వ తరగతి నుండి మొదటి విజేతగా ఎండి అఫ్సర్, రెండో విజేతగా శివకుమార్, ఎనిమిదవ తరగతి నుండి మొదటి విజేతలుగా కుమార్ మరియు కావేరి రెండవ విజేతగా కుమారి చందన, అలాగే తెలుగు మీడియంలో పదవ తరగతి నుండి మొదటి విజేతగా చరణ్ తేజ, రెండో విజేతగా జగన్ నిలిచినట్టుగా స్కూలు హెడ్మాస్టర్ వివరించారు అందుకు విద్యార్థినీ విద్యార్థులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జయంత్ రెడ్డి ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది.

## ఆన్ లైన్ ద్వారా విద్యుత్ బిల్లుల చెల్లింపు సులభం

**కామారెడ్డి టౌన్, నవంబర్ 12 ( తెలంగాణ పత్రిక )**

రోజు రోజుకు సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందుతున్న తరుణంలో విద్యుత్ బిల్లుల చెల్లింపుల విషయంలో వినియోగదారులు ఆన్ లైన్ ద్వారా చెల్లించడానికి ఆసక్తి చూపుతున్నారని కామారెడ్డి సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ శ్రావణ్ కుమార్ తెలిపారు . వినియోగదారుల సౌలభ్యం కోసం నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (టీజీఎన్‌పీడీసీఎల్) డిజిటల్ చెల్లింపుల విధానాన్ని విస్తృతంగా అందుబాటులోకి తీసుకొచ్చిందని, ప్రతి ఏటా 10 శాతం విద్యుత్ వినియోగదారులు తమ తమ నెల వారి విద్యుత్ బిల్లులను టి జి పి యనపి డి సి ఎల్ యాప్ , టి. వ్యాలెట్ , గూగుల్ పే, ఫోన్ పే, పే టీమ్ వంటి తదితర డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా చెల్లిస్తున్నారని తెలిపారు . గత ఏడాది 2024 సంవత్సరంలో 5,77,350 మంది వినియోగదారులు ఆన్ లైన్ ద్వారా చెల్లింపు చేయగా ఈ ఏడాది 2025 సంవత్సరంలో ( నవంబర్ 11 వరకు ) 5,49,382 మంది వినియోగదారులు చెల్లించరాని



తెలిపారు .**ప్రయోజనాలు :** కార్యాలయ కౌంటర్లకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఎక్కడి నుంచైనా చెల్లింపు చేసే సౌకర్యం. కేవలం రెండు నిమిషాల్లో ఆలస్యం లేకుండా చెల్లించవచ్చు. తక్షణంగా లావాదేవీ నమోదు. ప్రతి నెల విద్యుత్ బిల్లుల సమాచారం వినియోగదారునికి చేరవేయడం

**పారదర్శకమైన అకౌంటింగ్ వ్యవస్థ.**

**సురక్షితమైన మరియు నమ్మదగిన చెల్లింపుల విధానం.**

విద్యుత్ వినియోగదారులు తమ ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్ లోని ప్లే స్టోర్ లో టీజీఎన్‌పీడీసీఎల్ అని టైప్ చేసి డౌన్ లోడ్ చేసుకొని అందులో విద్యుత్ బిల్లు పై ఉన్న యుఎస్సి నంబర్ నమోదు చేసుకొని ప్రతి నెల విద్యుత్ బిల్లులను చెల్లించాలని కోరారు . అలా చెల్లించడం వలన ప్రతి నెల చెల్లించవలసిన మొత్తం అప్రమత్త సమాచారం ముందే పంపిస్తుందని స్పష్టం చేశారు.టీజీఎన్‌పీడీసీఎల్ వినియోగదారులకు మరింత నాణ్యమైన సేవలు అందించడంలో భాగంగా సులభతరం చేయడం, ఆధునీకరించడం దిశగా నిరంతరం కృషి చేస్తుందని కామారెడ్డి సూపెరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ శ్రావణ్ కుమార్ వివరించారు.

## అక్రమ చొరబాటుదారులపై చర్యలు తీసుకోవాలి బీజేపీ శ్రేణులు

**తెలంగాణ పత్రిక/దమ్మపేట (నవంబర్ 12):**

దమ్మపేట మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో దమ్మపేట తహసీల్దార్ కి మరియు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వారికి వినతి పత్రం అందించారు, ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ నవంబర్ 10 వ తేదీ సోమవారం రోజున దేశ రాజధాని ఢిల్లీలో ఉగ్రవాదులు బాంబు దాడి జరిపి పలువురు మరణించేటట్లు చేశారు అని, మరలా ఇలాంటి దాడులు ఎక్కడ పునరావృతం కాకుండా చూడాలనే ఉద్దేశ్యంతో దమ్మపేట మండల పరిధిలో కొంత కాలం నుంచి కొందరు కొత్త వ్యక్తులు తిరుగుతున్నారు అని ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కావున అక్రమ చొరబాటుదారులు ఎవరైనా కొత్తగా ఉంటే వారిని గుర్తించి వారిపై







వెంటనే చర్యలు తీసుకోవాలని దమ్మపేట బిజెపి పార్టీ నాయకులు కోరడం జరిగినది, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలియని వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలి అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వరరావు, నియోజకవర్గ నాయకులు తంబళ్ల రవి, నాగరాజు, ఉడతనేని విశ్వేశ్వరరావు, గూడా ముత్యాలరావు, కారం రత్నా కుమారి, బెల్లం కృష్ణవేణి, నాగుల చందు, సొరకాయల సీతారాములు, గ్రంధి రాఘవేంద్ర గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## సభ్యులు కట్టుబాట్లు పాటించి స్వావలంబన దిశగా ముందుకు సాగాలి

**కామారెడ్డి టౌన్, నవంబర్ 12 ( తెలంగాణ పత్రిక )**

కామారెడ్డి మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో సిఆర్పిల బ్రీఫింగ్ సమావేశం సోమవారం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశంలో గౌరవ డిఆర్డిఓ శ్రీ సురేందర్ ముఖ్య అతిథిగా పాల్గొని సభ్యులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభ్యులు సమావేశాలను సక్రమంగా నిర్వహించి, సమాఖ్య నిబంధనలు మరియు కట్టుబాట్లను కచ్చితంగా పాటించాలని సూచించారు. ప్రతి మండల సమాఖ్య, గ్రామ సంఘాలు, చిన్న సంఘాలు ఉన్నత గ్రేడ్‌లో కొనసాగేలా కృషి చేయాలని సూచించారు.ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించాలన్నారు. సభ్యురాళ్లు బ్యాంకులు, స్త్రీనిధి, గ్రామ సంఘాల ద్వారా తీసుకున్న రుణాలను జీవనోపాధుల అభివృద్ధికి వినియోగించుకోవాలని, నూతన జీవనోపాధులపై శిక్షణ తీసుకుని పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని పిలుపునిచ్చారు.మహిళలు ఉత్పత్తి చేసే ప్రతి వస్తువుకు ప్రత్యేకమైన బ్రాండింగ్ రూపొందించుకోవాలని, మార్కెట్‌లో నిలదొక్కుకునే ఉత్పత్తులను సృష్టించాలని సూచించారు. రైతు సేవా కేంద్రాలు, ప్యాది సెంటర్లు, సోలార్ బంకులు, పెట్రోల్ బంకులు, సూపర్ మార్కెట్లు, పెరటి కోళ్ల పెంపకం వంటి వ్యాపారాలను మహిళలే నిర్వహించగలరని ఆయన నమ్మకం వ్యక్తం చేశారు.ప్రతి సభ్యురాలు ఆరోగ్యపరమైన శ్రద్ధ వహించి, ఇందిరమ్మ ఇండ్లను సద్వినియోగం



చేసుకుని స్వగృహ నిర్మాణం పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఆర్డిఓ శ్రీమతి విజయలక్ష్మి, డిపిఎం (ఐబి) శ్రీనివాస్ , జిల్లా సమాఖ్య పాలకవర్గ సభ్యులు, ఎపిఎంలు, మండల సమాఖ్య మరియు గ్రామ సమాఖ్య పాలకవర్గ సభ్యులు, సీసీలు, వివోఏలు పాల్గొన్నారు.

## మంథని గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష







**-గురుకుల పరిసరాలను పరిశుభ్రం చేయాలి**

**-పెద్దపల్లి,ప్రతినిధి నవంబర్12 ( తెలంగాణ పత్రిక )**

గురుకుల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని లోని గురుకులం పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ హాస్టల్ లో అందించే భోజనం నాణ్యత పెంచాలని , విద్యార్థులకు రుచికరంగా వంటలు చేయించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. హాస్టల్ ప్రాంగణంలో ఉన్న పిచ్చి మొక్కలను వెంటనే తొలగించాలని కలెక్టర్ ఆదేశించారు. రాబోయే 10వ తరగతి పరీక్ష లలో ప్రతి ఒక్క విద్యార్థి ఉత్తీర్ణత సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రతిరోజు స్టడీ అవర్స్ నిర్వహించాలని ముఖ్యమైన పాఠ్యాంశాలను రివిజన్ చేయించాలని కలెక్టర్ సూచించారు జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలి.






-నాణ్యతతో రాజీపడేది లేదు.
-తేడా వచ్చిన ఉపేక్షించేది లేదు.
-రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి
పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.

ఏటూరునాగారం(ములుగు) నవంబర్12
తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయం అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టి ఎట్టిపరిస్థితుల్లోనూ డిసెంబర్ 20 లోగా పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. బుదవారం ములుగు జిల్లా ఎస్ ఎస్ తాడ్వాయి మండలం మేడారం కు హెలికాప్టర్ లో 11 గంటల 30 నిముషాలకు చేరుకున్న రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, ఎస్సీ,ఎస్టీ, గిరిజన సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, చీఫ్ మినిస్టర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ కేఎస్ శ్రీనివాసరాజు గార్లకు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.,స్.పి. శబరిష్ పుష్ప గుచ్చాలు ఇచ్చి ఘన స్వాగతం పలికారు. అనంతరం రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, ఎస్సీ,ఎస్టీ, గిరిజన సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్ లు మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను, దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయం అభివృద్ధి పనులను మంత్రులు క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అనంతరం మంత్రులు మేడారం హరిత కాకతీయ హొటల్ లో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ లతో కలసి సంబంధిత శాఖల ఉన్నత స్థాయి అధికారులు, గుత్తేదార్లతో మేడారం జాతర అభివృద్ధి పనుల పురోగతి, మాస్టర్ ప్లాన్ రూపకల్పన పై కూలంకషంగా సమీక్షించి సమర్ధవంతంగా నిర్వహించుటకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మేడారం లో కోనసాగుతున్న అభివృద్ధి పనులపై, ప్రాకారం లోపల,సివిల్ పనులు, గద్దెల ఎత్తు పెంచడం, నిర్మాణం , ప్రధాన ద్వారాలు, ఆర్చ్, వాచ్ టవర్లు, ప్రాకారనికి చుట్టూ సిసి రోడ్డు పనులను సమాంతరంగా చేపట్టి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలన్నారు. దీనికితోడుగా గ్రీనరీ, ప్లాంటేషన్ చేయాలన్నారు. ావలసిన గ్రానైట్ వేగవంతంగా తెప్పించుకోవాలని అన్నారు.ెన్ మెటీరియల్ పెంచి 24 గంటలు పనులు జరగాలన్నారు. మేడారం లో రోడ్డు నిర్మాణ పనులు డివైడర్లు, ప్లాంటేషన్ తో సహా నెల రోజుల్లో పూర్తి కావాలి. మాస్టర్ ప్లాన్ లో భాగంగా మొదటి విడతలో క్యూ లైన్ షేడ్స్, 4 రోడ్డు లైన్ల విస్తరణ, టెంపర్ అభివృద్ధి, గద్దెల వద్ద భక్తుల కెపాసిటీ 3 వేల నుండి 10 వేలకు పెంచనున్నట్లు తెలిపారు. 19 ఎకరాలు భూ సేకరణ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి కోరిన విధంగా జంపన్నవాగు పై చెక్ డ్యామ్ ల ఏర్పాటుకు ఇరిగేషన్ అధికారులు తక్షణమే ప్రతిపాదనలు రూపొందించాలన్నారు. శాశ్వత బస్టేషన్ ఏర్పాటుకు ప్రతిపాదించాలని, పర్యాటక శాఖ ద్వారా జంపన్నవాగు అభివృద్ధి, సుందరికరణ ప్రతిపాదనలు సిద్ధం చెయాలన్నారు. పశు సంవర్ధక శాఖ ద్వారా 4 అధునాతన పశు వదశాలల ఏర్పాటు చేయాలని తెలిపారు. మేడారం చుట్టుప్రక్కల రహదారులకు మరమ్మతులు చేయాలి. మేడారం కు వచ్చే ప్రధాన రహదారిలో ఎలాంటి అడ్డంకులు ఉండకుండా ప్రధాన రహదారిలో అక్కడక్కడ మిగిలి ఉన్న పనులతో పాటు మల్లంపల్లి బ్రిడ్జి, కటాక్షపూర్ బ్రిడ్జి పై ప్రత్యేక శ్రద్ధ చూపి డిసెంబర్ 15 లోగా పూర్తి కావాలని నేషనల్ హై వే అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనుల ప్రగతిని పరిశీలించేందుకు ఈ నెల 22 న వస్తామని, నిర్దేశిత ఆయా పనులు పూర్తి కావాలని అన్నారు. నాణ్యతతో రాజేపడేది లేదని, తేడా వస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో చీఫ్ మినిస్టర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ కేఎస్ శ్రీనివాసరాజు,దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్, దేవాదాయ శాఖ కమిషనర్ ఎస్.హారీష్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్ పి శబరిష్, డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్లు (రెవెన్యూ) సి హెచ్ మహేందర్ జి, (స్థానిక సంస్థలు) సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆర్ అండ్ బి, పి ఆర్ ఈ ఎన్ సి, ఆర్డీఓ వెంకటేష్, ప్రజా ప్రతినిధులు, పూజారులు, జిల్లా అధికారులు, ఆర్కిటెక్చర్, గుత్తేదారులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా మేడారంలో జరుగుతున్న అభివృద్ధి పనులను జాతరకు పక్షం రోజుల ముందుగానే అన్ని పనులను పూర్తి చేస్తామని, గిరిజన పూజార్ల సూచన మేరకే పునరుద్ధరణ పనులు చేపడుతున్నామని అన్నారు. ముందస్తు మొక్కులు చెల్లించుకునే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పనులను పూర్తి చేస్తామని అన్నారు. వచ్చే రెండు వందల సంవత్సరాల కాలం పాటు శాశ్వతంగా నిలిచిపోయే విధంగా అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని, 25 రోజుల క్రితం పనులు ప్రారంభం కాగా ఆయా పనులు వేగవంతంగా జరుగుతున్నాయని స్పష్టం చేశారు. ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకుని అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని, భవిష్యత్ లో 10 కోట్ల మంది భక్తులకు సరిపోయే విధంగా అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. మేడారంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, మేడారం మాస్టర్ ప్లాన్ పై త్వరలో ముఖ్యమంత్రి సమక్షంలో సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని, ఎంత డబ్బు ఖర్చు అయినా అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తూనే పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. గిరిజనుల సాంప్రదాయాలకు అనుగుణంగా అమ్మవార్ల గద్దెల ప్రాంతాన్ని తీర్చిదిద్దుతామని, అన్ని పనులను పూర్తి చేసి రానున్న మేడారం మహా జాతరను విజయవంతం చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతున్నాయని, గతంలో జరగని అభివృద్ధి కార్యక్రమాలను నేటి ప్రజా ప్రభుత్వం చేస్తున్నదని వివరించారు. చరిత్రలో నిలిచిపోయే విధంగా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, రాష్ట్ర పండుగగా గుర్తించిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను జాతీయ పండుగ గుర్తించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అభివృద్ధి కార్యక్రమాలను సంబంధిత అధికారులు నిర్లక్ష్యం చేయకుండా నిర్ధేశించిన సమయంలో సమన్వయంతో పూర్తి చేయాలని సూచించారు. రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి ఏ. లక్ష్మణ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమ్మ వాళ్ళను దర్శించుకుని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని అన్నారు. చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ, గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ దేవుళ్ళ ప్రాంతాలలో గిరిజనుల సాంప్రదాయ పద్ధతి ప్రకారమే గద్దెల పునరుద్ధరణ పనులు కొనసాగుతున్నాయని, గిరిజనుల అస్తిత్వం,ఆత్మగౌరవానికి విలువలు ఇస్తూనే పనులు చేపడుతున్నట్లు , మరో వారం రోజుల్లో గా గద్దెల ప్రాంతం ఒక రూపానికి వస్తుందని వివరించారు. భక్తులు విశ్వాసం నమ్మకంతో అమ్మవార్లను దర్శించుకోవడానికి వస్తున్నారని, వారి విశ్వాసం దెబ్బ తినకుండా ఆదివాసీల అస్తిత్వం కాపాడుకుంటూ పనులు పూర్తి చేస్తామని అన్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టి అనుకున్న సమయంలోగా పూర్తి చేయాలన్నారు. ముఖ్యంగా ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. అనంతరం సాయంత్రం 3 గంటల 40 నిమిషాలకు మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, చీఫ్ మినిస్టర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ కేఎస్ శ్రీనివాసరాజు, దేవాదాయ శాఖ కమిషనర్ ఎస్.హారీష్ హెలికాప్టర్ ద్వారా హైదరాబాద్కు బయలుదేరారు.

## శిశు గృహ సకినందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి సౌజన్య తనిఖీ






సంగారెడ్డి నవంబర్ 12 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి......

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి జి. భవానిచంద్ర గారి ఆదేశాల ప్రకారం ఈ రోజు శిశు గృహా ,సఖి నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి బి. సౌజన్య గారు గారు తనికి నిర్వహించటం జరిగినది. ఈ తనికి లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి బి. సౌజన్య గారు మాట్లాడుతూ పిల్లలకు అన్ని చట్టలపైనా అవగాహనా ఉండాలి అన్నారు. అందరు క్రమశిక్షణగా ఉండాలి అన్నారు. పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు అదేవిదంగా వారి యొక్క బాగోగులను కూడా చూడాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి అని తేలిపారు. విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించండి అన్నారు. మంచి చదువులు చదివి ఉన్నత ఎదుగుదల ఎదగాలని అన్నారు. విద్యార్థులకు, ఉపాధ్యాయులు న్యాయ పరమైన విషయాలలో ఉచిత న్యాయ సహాయం అందిస్తామని ఏదైనా న్యాయ




సహాయం కోరినచో న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయం, సంగారెడ్డిని సంప్రదించగలరు.

## ఇందిరమ్మ ఇండ్ల ప్రగతి పరిశీలన

- ఎంపీడీవో కృష్ణయ్య

ఊరుకొండ నవంబర్ 12 (తెలంగాణ పత్రిక)



నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలంలో బుధవారం రోజు ఇందిరమ్మ ఇండ్ల ప్రగతి పరిశీలన నిమిత్తం జగబోయినపల్లి, బాల్యలోక్యాతాండా గ్రామాలను ఎంపీడీవో కృష్ణయ్య సందర్శించడం జరిగింది. జగబోయినపల్లి గ్రామంలో మొత్తం 14 ఇండ్లు మంజూరు కాగా బుధవారం రోజు వరకు బేస్మెంట్ పూర్తి అయినవి 1 ఇల్లు,గోడలపని నడుస్తున్నవి 8 ఇండ్లు,స్లాబ్ వేయబడినవి 1 ఇల్లు,పాత బెనిఫిషరీలు ఇద్దరు,ఇందిరమ్మ ఇండ్ల నమూనా కొలతలు మించి కట్టుకున్నవారు ఒకరు,ఇంకా ఇల్లు కట్టుకోవడం ఇష్టం లేక ప్రారంభించనిది ఒకరు. ఈ జగబోయినపల్లి గ్రామానికి వివిధ దశల్లో పూర్తి అయిన ఇండ్లకు మొత్తం రూ. 10. లక్షలు విడుదల అయ్యాయని అన్నారు. అలాగే బాల్యలోకృతాండా గ్రామంలో మొత్తం 6 ఇండ్లకు గాను బిలో బేస్మెంట్ లెవెల్ 2, బేస్మెంట్ పూర్తి అయినవి 2 ఇండ్లు గోడలపని పూర్తి అయినవి 2. బాల్యలోకృతాండా గ్రామానికి బుధవారం రోజు వరకు మొత్తం రూ. 2 లక్షలు విడుదల అయ్యాయని అన్నారు. వివిధ దశల్లో ప్రగతిలో ఉన్న లబ్దిదారులు త్వరగా పనులు పూర్తి చేసుకొనుటకు ఎంపీడీవో సూచనలు చేయడం జరిగింది. ఈ సందర్శనలో లక్ష్మణ్ నాయక్ ఎంపీఓ, హరికృష్ణ, మహేష్ పంచాయతీ కార్యదర్శులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ స్థాయి సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.



Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# వైద్య విద్యార్థులు నైతిక విలువలు సేవాభావంతో ఉండాలి






**కామారెడ్డి జిల్లా కలెక్టర్**

**కామారెడ్డి , నవంబర్ 12, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డిజిల్లా కేంద్రం లోని ప్రభుత్వ వైద్య కళాశాల ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం 100 మంది విద్యార్థుల కోసం వైట్ కోట్ సెరిమనీకడవెరిక్ ఓత్" కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన గావించి నూతన విద్యార్థులకు వైట్ కోటు లను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు వైద్య వృత్తిలో నైతిక విలువలు, క్రమశిక్షణ, సేవాభావంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వ వైద్య కళాశాల ఘనంగా నిర్వహించినందులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. వాల్య , వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ . కుమారి , హీరమాన్ (అసిస్టెంట్ డైరెక్టర్ – అడ్మినిస్ట్రేషన్), అధ్యాపకులు, సిబ్బంది ,విద్యార్థులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్



**కామారెడ్డి , నవంబర్ 12, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డిజిల్లా కేంద్రంలోని నర్సంపల్లి గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్. బుధవారం నర్సంపల్లి గ్రామం లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి పరిశీలించారు .ఈ సందర్భంగా కొనుగోలు చేసిన ధాన్యాన్ని ట్యాబ్ ఎంట్రీ చేయాలనీ,వెంట వెంటనే లారీలలో లోడ్ చేసి మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. అన్నారు.రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా రైతుల నుండి కొనుగోలు చేసిన అనంతరం ఎప్పటికప్పుడు లారీలలో లోడ్ చేయించి మిల్లులకు తరలించాలని, ఇప్పటివరకు ఎంత ధాన్యం కొనుగోలు చేశారని అడిగి తెలుసుకున్నారు.తేమశాతం చెక్ చేయాలనీ, ప్రతిరోజూ సంబంధిత అధికారులు మండల అధికారులు కేంద్రాలను పర్యవేక్షించాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు టాబ్ ఎంట్రీ లు పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరను అందిస్తూ ఏ – గ్రేడ్ ధాన్యం క్వింటాలుకు 2389 రూపాయలు, సాధారణ రకానికి 2369 రూపాయల చొప్పున కనీస మద్దతు ధర చెల్లించడం తో పాటు సన్న రకానికి అదనంగా 500 రూపాయల చొప్పున బోనస్ అందించడం జరుగుతుందని తెలిపారు .కలెక్టర్ వెంట సివిల్ సప్లై వెంకటేశ్వర్లు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తిలో అత్య-పత్య క్రీడలు...



**ఈనెల 14,15 తేదీలలో క్రీడలు నిర్వహిస్తున్నాం...**

**అత్య-పత్య రాష్ట్ర కార్యదర్శి ముకేష్ ...**

**తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి) నవంబర్ 12**

కల్వకుర్తిలో అత్య-పత్య క్రీడలను మొట్టమొదటిసారిగా కల్వకుర్తిలో నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర కార్యదర్శి ముకేష్ తెలిపారు. 9వ అత్య-పత్య ఫెడరేషన్ కప్,రాష్ట్ర అత్య పత్య సంఘం, నాగర్ కర్నూల్ జిల్లా అత్యపత్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర కార్యదర్శి ముకేష్ తెలిపారు. కల్వకుర్తిలో మొట్టమొదటిసారిగా గ్రామీణ ప్రాంతాల్లో అత్య-పత్య క్రీడలను ప్రోత్సహించాలని ఉద్దేశంతోనే కల్వకుర్తి ప్రాంతానికి చెందిన అంజయ్య,ప్రసాద్, పరమేష్ ల సహకారంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 14,15 తేదీలలో జరిగే క్రీడలకు రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ క్రీడలలో సూపర్ 8 రాష్ట్రాలు మాత్రమే పాల్గొంటారని అందులో తెలంగాణ రాష్ట్రం కూడా ఉందని తెలిపారు. అత్యపత్య క్రీడలకు సంబంధించి గ్రామీణ ప్రాంతాల్లో బాగా ప్రాచుర్యం పొందిందని తెలిపారు. కార్యక్రమంలో నిర్వాహకులు అంజయ్య ప్రసాద్ పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి



**తల్లాడ (తెలంగాణ పత్రిక) నవంబర్12**

తల్లాడ స్థానిక సిపిఎం ఆఫీసులో పార్టీ మండల కమిటీ సమావేశం రాజబోయన సైదులు అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో డివిజన్ కార్యదర్శి సేలం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను వంద రోజుల్లో అమలు చేస్తామని నేటికి 23 నెలలు 700 రోజులు అయినా నేటికీ అమలు కాలేదని గత బిఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిన మాదిరిగానే ఈ ప్రభుత్వం కూడా ప్రజలను మోసం చేస్తుందని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేని పక్షంలో ప్రజల తరఫున ఇచ్చిన హామీలు అమలు అయ్యేవరకు పోరాటానికి సిపిఎం పార్టీ సిద్ధంగా ఉందని అన్నారు గ్రామాల్లో సమస్యలు పేరుకుపోయాయని వెంటనే స్థానిక ఎన్నికలను నిర్వహించి గ్రామాల్లో నెలకొన్న స్థానిక సమస్యలను పరిష్కరించాలని అన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వర రావు నల్లమోతు మోహన్ రావు పులి కృష్ణయ్య సేలం పకీరమ్మ మన్నేపల్లి రామారావు చల్లా నాగేశ్వరరావు షేక్ మస్తాన్ పారసాని వెంకటయ్య పాటిబండ్ల సత్యనారాయణ గండమాల ఆనందరావు కట్టా దర్గయ్య అనుమల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపోరాట దీక్షని విజయవంతం చేయండి

**-బీసీజేఏసీ చైర్మన్ చీర బిక్షపతి, కన్వీనర్ కట్ల విష్ణు**

**-పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- నవంబర్ 12. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-**



మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రంలో రాష్ట్ర బీసీనాయకులు పెదకాసు కుమారస్వామి ఆధ్వర్యంలో బీసీ ధర్మదీక్ష పోరాట కార్యక్రమం ఏర్పాట్ల సమాలోచన కార్యక్రమంలో భాగంగా, బీసీ నాయకులు మాట్లాడుతూ.. బీసీలకు విద్య, ఉద్యోగ, స్థానిక ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లు పెంచడానికి, పార్లమెంట్ లో రాజ్యాంగ సవరణచేసి తొమ్మిదో షెడ్యూల్లో చేర్చాలనే ప్రధానడిమాండ్ తో, గూడూరు మండల బీసీ జేఏసీ ఆధ్వర్యంలో, బీసీల ధర్మ పోరాట దీక్ష రేపు స్థానిక అంబేద్కర్ ప్రాంగణంలో నిర్వహించ తలపెట్టినందున పెద్ద ఎత్తున బీసీ బాంధవులు, బీసీ నాయకులు, కుల సంఘాల నాయకులు, వివిధ రాజకీయ పార్టీలో ఉన్న బీసీ నాయకులు, విద్యార్థి, ఉద్యోగ సంఘాల నాయకులు, సబ్బండ బీసీ ప్రజానీకమంతా ఈ ఒక్కరోజు జరిగే బీసీల ధర్మాదీక్షలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ ముఖ్యనాయకులు ముక్తవరపు సత్యనారాయణ, గుర్రపు యాకాంబ్రం, నూకల ఉపేందర్, వల్లెపు శ్రీనివాస్, జిల్లా యకయ్య, మాదాసు రమేష్, పోతరాజు రవి, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయిలో సత్తా చాటిన భిక్కనూర్ మండల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు




**భిక్నూర్, నవంబర్ 12 ( తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి )**

నిజామాబాద్ జిల్లా ఇందల్వాయి మండలంలోని తిరుమనపల్లిలో జరిగిన నెట్ బాల్ జిల్లా స్థాయి అండర్ 17 బాలుర బాలికల విభాగంలో భిక్కనూరు మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు సంబంధించి బాలికలు మూడవ స్థానంలో నిలిచారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు గంగారెడ్డి తెలిపారు. నవంబర్ 21 నుండి 23 వరకు నల్గొండలో నిర్వహించబడే రాష్ట్రస్థాయి పోటీలకు పదవ తరగతి విద్యార్థులు అర్హత సాధించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. పాఠశాలకు గౌరవం తీసుకువచ్చిన విద్యార్థులకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మంత్రి పొంగులేటి



**జర్పుల సింధుకు రూ. 1.75లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత**

**(తెలంగాణ పత్రిక నవంబర్ 12 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)**

కూసుమంచి : తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి బుధవారం కూసుమంచి మండలంలో పర్యటించారు. పర్యటనలో భాగంగా పలు గ్రామాల్లోని బాధిత కుటుంబాలను పరామర్శించి సానుభూతి తెలిపారు. ధర్మతండాకు చెందిన జర్పుల సింధు అనారోగ్యంతో బాధపడుతుండగా గతంలో మంత్రి ఇచ్చిన హామీ మేరకు ప్రత్యేక చొరవతో రూ. 1.75 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కును ఆమె కుటుంబ సభ్యులకు స్వయంగా అందజేశారు.



సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సహాయం అందించినందుకు ఈ సందర్భంగా వారు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా మంగళితండాకు చెందిన బానోత్ మంగ్యా నాయక్, ధర్మతండాకు చెందిన ధరావత్ రామోజీ నాయక్, చేగొమ్మ గ్రామానికి చెందిన బొలికొండ శ్రీనివాస్ తల్లి, చిర్రా పెద్ద వెంకన్న మరణించడంతో వారి కుటుంబాలను పరామర్శించి ధైర్యం చెప్పారు. మంగళితండాలో విద్యుత్ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన బాధిత కుటుంబాలకు రూ.10 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ప్రజల కష్టసుఖాల్లో తాను ఎప్పుడూ అండగా ఉంటానని, బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ తోడుంటుందని మంత్రి పొంగులేటి భరోసా ఇచ్చారు.

# డ్రై ఫ్రూట్స్ తో సంపూర్ణ ఆరోగ్యం

**నిర్వాకులు జి, మల్సూర్**

**శ్రీ ఆంజనేయ డ్రైఫ్రూట్స్ మిల్లెట్స్ ప్రారంభం**

**సూర్యాపేట టౌన్**

విటమిన్లు, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్ల తో కూడిన డ్రైఫ్రూట్స్ మిల్లెట్స్ ఉపయోగించడం వలన సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని శ్రీ ఆంజనేయ డ్రైఫ్రూట్స్ మిల్లెట్స్ నిర్వాహకులు గుగులోతు మల్సూర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని వాణిజ్య భవన్ ఎదురుగా శ్రీ ఆంజనేయ డ్రై ఫ్రూట్స్ మిల్లెట్స్ నూతన ప్రారంభించి మాట్లాడారు. రోగ నిరోధక శక్తి రక్తహీనత లేకుండా గుండెను మెరుగుపరిచేలా, బరువును నియంత్రించడానికి డ్రై ఫ్రూట్స్ మిల్లెట్స్ ఆఫర్ తొమ్మిది రకాల డ్రైఫ్రూట్స్ 999 రూపాయలకే లభిస్తాయని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బాణోతు రవి తదితరులు పాల్గొన్నారు.

# పూజసామాగ్రి టెంకాయలు విక్రయించేందుకు బహిరంగ వేలం పాట

**ఇబ్రహీంపట్నం నవంబర్ 12 (తెలంగాణ పత్రిక ):-**



ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నందు టెంకాయలు,పూజ సామాగ్రి విక్రయించేందుకు ఈ నెల 21న బహిరంగ వేలం పాట ఉంటుందని దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్య నిర్వహణ అధికారి దేవరశెట్టి ప్రవీణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా కొబ్బరి కాయలు,పూజ సామాగ్రి విక్రయించేందుకు టెండర్ ఉంటుందని,ఈ బహిరంగ వేలం పాటలో పాల్గొనదలచిన వారు ఒక గంట ముందు 5వేల రూపాయలు ధరావత్తు సొమ్ము నగదు రూపంలో చెల్లించి వేలం పాటలో పాల్గొనాలని,అయితే వేలం దక్కించుకున్న వారు కాకుండా మిగతా సభ్యులందరికీ ధరావత్తు సొమ్ము వెంటనే తిరిగి ఇవ్వబడుతుందని అన్నారు.బహిరంగ వేలం పాట 21-11-25 న శుక్రవారం ఉంటుందని వేలం పాట కాలపరిమితి 01-12-25 నుండి 30-11-26 వరకు సంవత్సర కాలం ఉంటుందని తెలిపారు.వేలం పాటలో పాల్గొన దల్చిన వ్యక్తులు మరిన్ని వివరాల కొరకు ఆలయ ఈవో అధికారి 9866142822 నెంబర్ ను సంప్రదించాలని కోరారు.

# పిడుగు తాకి గాయపడిన విద్యార్థికి మంత్రి మానవతా సహాయం

**పిడుగు తాకి గాయపడిన విద్యార్థికి మంత్రి మానవతా సహాయం**
**ఎంత ఖర్చైనా సరే... పిల్లవాడి ప్రాణం ముఖ్యం**
**సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**
సికింద్రాబాద్/కంటోన్మెంట్/ తెలంగాణ పత్రిక నవంబర్ 12:

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ధరూర్ క్యాంపు ఎస్సీ బాలుర వసతిగృహంపై గత సెప్టెంబర్‌లో పిడుగు పడటంతో విద్యార్థి బొల్లె హిమేష్ చంద్ర (8వ తరగతి) తీవ్రంగా గాయపడ్డాడు. టెర్రస్‌పై ఆరేసిన దుస్తులు తీసుకురావడానికి వెళ్లిన హిమేష్ పై ఒక్కసారిగా పెద్ద శబ్దంతో పిడుగు పడింది. క్షణాల్లోనే మంటలు వ్యాపించి,అతని చేతులు,వెన్ను తీవ్రంగా కాలిపోయాయి.

**అప్రమత్తతో వెంటనే స్పందించిన సిబ్బంది**

వసతిగృహ సిబ్బంది వెంటనే బాలుణ్ని జిల్లా ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు ప్రాథమిక చికిత్స అనంతరం కరీంనగర్ ఆసుపత్రికి, ఆపై పరిస్థితి విషమించడంతో సికింద్రాబాద్ యశోద ఆసుపత్రికి తరలించారు. పిడుగు ప్రభావంతో భవనం పైకప్పు, గోడలు పగిలిపోయాయి. స్లాబ్ పెచ్చు లూడి మంచాలపై పడగా ఆ సమయంలో విద్యార్థులు బయట ఉండటంతో పెద్ద ప్రమాదం తప్పింది. మొదట ట్రాన్స్‌ఫార్మర్ పేలిందని భావించిన అధికారులు,విద్యుత్ శాఖ ఏఈడీ జవహర్‌లాల్ నాయక్ పరిశీలనలో భవనంపై నేరుగా పిడుగు పడినట్లు తేలింది.

**చలించిన మంత్రి అడ్లూరి వెంటనే అధికారులకు ఆదేశాలు**

ఈ ఘటన విషయం తెలిసిన వెంటనే ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పందించారు. ఇప్పటివరకు 5 సార్లు మంత్రి పరామర్శ.. తీవ్ర గాయాలైన పాలైన విద్యార్థి పట్ల



మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటివరకు దాదాపు 5 సార్లు స్వయంగా తన సిబ్బందిని వెంటబెట్టుకొని ఆస్పత్రి సంబందించి వైద్యులంబిస్తున్న చికిత్సను తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించేలా ఎప్పటికప్పుడు ఆయన వైద్యులకు ఆదేశాలు జారీ చేశారు లిజిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్‌కు ఫోన్ చేసి ఆదేశిస్తూ ..విద్యార్థికి అత్యుత్తమ వైద్యం అందించండి. ఎంత ఖర్చైనా సరే, పిల్లవాడి ప్రాణం ముఖ్యం అని స్పష్టంగా చెప్పారు. దీంతో అధికారులు వెంటనే చర్యలు తీసుకొని, హిమశ్‌కు ప్రత్యేక వైద్యం అందేలా యశోద ఆసుపత్రిలో చేర్పించారు. వైద్యులు నెలరోజులపాటు చికిత్స అందించి ప్లాస్టిక్ సర్జరీ చేశారు. చికిత్స ఖర్చు దాదాపు ?18 లక్షలు కావడంతో, సాధారణ కుటుంబం భరించలేని స్థితి ఏర్పడింది. విషయం తెలిసిన మంత్రి అడ్లూరి మానవతా దృక్కోణంతో నిర్ణయం తీసుకున్నారు. బాలుడి ప్రాణం కంటే డబ్బు ముఖ్యం కాదు.

**మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

మొత్తం వైద్య ఖర్చును సంక్షేమ శాఖఎస్సీ డిడి నిధుల నుండి చెల్లించాలంటూ మంత్రి ఆదేశాలు జారీ చేశారు. దాంతో ఎస్సీ డిడి కమిషనర్ క్షితిజ యశోద ఆసుపత్రికి చెల్లించాల్సిన బిల్లును చెక్కు రూపంలో అందజేశారు.

**కన్నీటి పర్యంతుడైన తండ్రి**




హిమేష్ చంద్ర స్వగ్రామం మల్యాల మండలంలోని మద్దుట్ గ్రామం. అతని తండ్రి బొల్లె శ్రీనివాస్, ఉపాధి కోసం గల్ఫ్ దేశంలో కూలీగా పనిచేస్తున్నారు. కుమారుడు ప్రాణాపాయ స్థితిలో ఉన్న వార్త విన్న ఆయన కన్నీళ్లు పెట్టుకున్నారు. మంత్రి చొరవతో కుమారుడు కోలుకున్నాడని తెలుసుకున్న తండ్రి భావోద్వేగంతో మాట్లాడుతూ నా బిడ్డ ప్రాణం నిలబెట్టింది ప్రభుత్వం. అడ్లూరి లక్ష్మణ్ చూపిన దయ, మానవతా గుణం మా కుటుంబం ఎప్పటికీ మరచిపోలేదు.

**ప్రాణం నిలబెట్టిన మానవతా సహాయం**

యశోద ఆసుపత్రిలో నెలరోజుల చికిత్స అనంతరం హిమేష్ చంద్ర పూర్తిగా కోలుకొని ఇంటికి చేరుకున్నాడు. ప్రస్తుతం అతని ఆరోగ్యం నిలకడగా ఉంది. ఒక చిన్నారి ప్రాణాన్ని రక్షించడంలో మంత్రి అడ్లూరి చూపిన మానవతా స్పందన, దయా హృదయం జగిత్యాల ప్రజల హృదయాలను తాకింది. ప్రజల మధ్య ఇప్పుడు ఒకే మాట వినిపిస్తోందిమానవత్వమే అసలైన గొప్పతనం. అది చూపించారు అడ్లూరి లక్ష్మణ్ అని ఈ సంఘటన,మానవతా విలువలకు ప్రతీకగా నిలిచింది. ఈ ఘటనతో జగిత్యాల జిల్లా ప్రజల అభిమానాన్ని ప్రేమను చూరగొన్నారని జిల్లా వాసులు చెబుతున్నారు..

## హెూంగార్డు రాజపేట సతీష్ అనారోగ్యంతో మృతి

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- నవంబర్ 12. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-



మహబూబాబాద్ జిల్లా, గూడూరు గ్రామపంచాయతీ పరిధి శివాలయం వీధికి చెందిన హెూంగార్డు రాజపేట సతీష్ అనారోగ్యంతో మృతి చెందగా, వారి ఇంటికి వెళ్లి పార్థివదేహానికి నివాళులు అర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన, గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి, మాజీ ఎంపీపీ, సర్పంచ్ నూనావత్ రమేష్ నాయక్.



వారితో పాటు మండల నాయకులు కట్ల విష్ణు, ఎండి. ఖదీర్, మాజీ వార్డు సభ్యుడు హెచ్ శివ, గోపగాని యాదగిరి, మాజీ సిటి యూత్ ప్రెసిడెంట్ మండల మల్లేష్, యుగంధర్, గొడుగు మునేష్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## న్యూస్ పేపర్ డిస్ట్రిబ్యూటర్లు కమిషన్ పెంపు కోసం రాష్ట్ర కమిటీ సిరిసిల్లలో సమావేశం




**-రాష్ట్ర అధ్యక్షులు వనమల సత్యన్న**
-సిరిసిల్ల ప్రతినిధి, నవంబర్12, తెలంగాణ పత్రిక

తెలంగాణ రాష్ట్ర ప్రింట్ మీడియా డిస్ట్రిబ్యూటర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం సిరిసిల్ల సమావేశం జరిగింది ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ పేపర్ చదవడం పెరగాలి సెల్ ఫోన్ నియోగం తగ్గించాలి సెల్ఫోన్ వినియోగం వలన ఎన్నో అనారోగ్యలు జరుగుతున్నాయి వాటిని తగ్గించాలంటే పేపర్ వినియోగం పెరగాలి ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి ఉప్పు రాజేందర్ రాష్ట్ర ఆర్గనైజర్ కార్యదర్శి రణం రవీందర్ గౌడ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కురికాల ప్రసాద్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు పోచపల్లి రాజు ఉపాధ్యక్షులు తడుక చంద్రశేఖర్ ప్రధాన కార్యదర్శి గొల్లపెల్లి మల్లేశం అన్ని జిల్లాల అధ్యక్షులు దాదాపు 40 మంది పేపర్ ఏజెంట్లు బాయ్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఓణీల వేడుకలో పాల్గొన్న కెమెరా సుగుణ ఫరీద్



(తెలంగాణ పత్రిక నవంబర్ 12 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఖమ్మం నగరంలోని 41వ డివిజన్‌లో ధారా బాబు ఇంటి వద్ద వారి కుమార్తె, కుమారుడి ఓణీల వేడుక వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి 11వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కెమెరా సుగుణ, ఓబీసీ సెల్ నగర అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, ఎర్రబెల్లి నాగేశ్వరరావు, షేక్ అబ్దుల్లా, నూనె అరవింద్, సయ్యద్ ఫరీద్ ఖాద్రి తదితర నాయకులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

## గారపాటి పుట్టినరోజు సందర్బంగా అన్నదానానికి లక్ష 1,16 రూపాయలు వితరణ

తెలంగాణ పత్రిక దమ్మపేట నవంబర్ 12



భద్రాద్రి కొత్తగూడెం, దమ్మపేట మండలం, మందలపల్లి వాస్తవ్యులు గారపాటి సూర్యనారాయణ,శ్రీమతి అనురాధ దంపతులు మరియు వారి కుటుంబ సభ్యులు నవంబర్ 21న గారపాటి సూర్యనారాయణ పుట్టినరోజు సందర్భంగా రూ :1,00,116/- రూపాయలులి వాడపల్లి ,ఆత్రేయ పురం మండలం ,కోనసీమ జిల్లా ,శ్రీ వెంకటేశ్వర స్వామి వారి నిత్యా అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి విరాళంగా ఆలయ ఈ ఓ నల్లం సూర్య చక్రధరరావు కు అందజేశారు .

# రైతులు దళారుల చేతిలో మోసపోవద్దు.

**-ముద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జడల నగేష్ గౌడ్**
-(తెలంగాణ పత్రిక నవంబర్ 12 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

రైతులు దళారుల చేతిలో మోసపోవద్దని ప్రభుత్వం కేటాయించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ముద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జడల నగేష్ గౌడ్ పేర్కొన్నారు బుధవారం మండల పరిధిలోని పాతర్లపాడు జల్లేపల్లి గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో వరి కొనుగోలు ధాన్యం కేంద్రాలను ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఇందిరా క్రాంతి పథకం ఏపీఎం కలకోట సంపత్ కుమార్ మాట్లాడుతూ ఆయా గ్రామాల్లో ఉన్న రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించుకుంటే 500 రూపాయలు బోనస్ అదనంగా వస్తుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్ ఐ పవన్ కుమార్ జిపిఓ దీవెన సీసీ రాములమ్మ పోట్ల కిరణ్ జడల రమేష్ ఆర్ వెంకటరెడ్డి జిపిఓ దీవెన దడిదల వెంకన్న దివ్య శ్రీనివాస్ దడిదల రమేష్ అశోక్ నరేష్ లింగయ్య రవి గుర్రాల రాముడు కాడబోయిన శైలజ మౌనిక



ఏటీఎం కలకోట సంపత్ కుమార్ వివో ఏలు తదితరులు పాల్గొన్నారు

## చుంచుపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడిగా, ముత్యాల రాజేష్,నియమాకం

**-రేగా కాంతారావుకు ధన్యవాదాలు తెలిపిన చుంచుపల్లి-1 మండల అధ్యక్షులు,ముత్యాల రాజేష్**
-కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 12 (తెలంగాణ పత్రిక )

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,**



చుంచుపల్లి మండలంలో బి ఆర్ ఎస్ పార్టీకి కొత్త అధ్యక్షుడు %-%1 ముత్యాల రాజేష్ నియామకం. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా బి ఆర్ ఎస్ పార్టీ బూతు స్థాయి నుండి జిల్లా స్థాయివరకు పార్టీ నిర్మాణం వేగంగా కొనసాగుతోంది. మాటకారి మోసకారి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేక చేతులెత్తిన ఈ సమయంలో ప్రజాక్షేత్రంలో బిఆర్ఎస్ కార్యకర్తలు సీనియర్ నాయకుల సమన్వయంతో ప్రజల పక్షాన నిలబడి ఆరోగ్య హామీలతో పాటు అనేక సమస్యలపై చైతన్య స్ఫూర్తిని పెంపొందిస్తున్నారు. ఈ క్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు పార్టీకి కమిటెడ్‌గా పనిచేసే నాయకుల అభిప్రాయం ప్రకారం చుంచుపల్లి మండల బి ఆర్ ఎస్ అధ్యక్షుడిగా,ముత్యాల రాజేష్ నియమితులయ్యారు. తనపై నమ్మకం ఉంచి మండల అధ్యక్ష బాధ్యతలు అప్పగించినందుకు ముత్యాల రాజేష్ తెలంగాణ జాతిపిత కేసీఆర్ బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కి జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఆయనను ప్రత్యేకంగా అభినందించారు.

## ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు

యాచారం నవంబర్ 12 (తెలంగాణ పత్రిక):-

యాచారం మండలం,మాల్ గ్రామ కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని ఆయన నివాసంలో బుధవారం మర్యాదపూర్వకంగా



కలిశారు.మాల్ పశువుల సంత,కొత్తగా 50 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యేని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పడకంటి కవిత శేఖర్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లిక్కి రాజారెడ్డి,వికలాంగుల మండల అధ్యక్షులు డేరంగుల ఈశ్వర్,మాల్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిరి గాలయ్య,నాయకులు బెల్లంకొండ శంకర్ పాల్గొన్నారు.

## సంచార సారథి పోర్టల్ ఎంతోఉపయోగం:

# టెలికం అదనపు డీజీ నాగేశ రావు..

**సికింద్రాబాద్/కంటోన్మెంట్/ తెలంగాణ పత్రిక నవంబర్ 12:**

సైబర్ నేరాలను నియంత్రించడంతోపాటు వినియోగదారులు కోల్పోయిన చరవాణి లు తిరిగి పొందేందుకు సంచార సారథి పోర్టల్ ఎంతగానో దోహదపడుతుందని తెలుగు రాష్ట్రాల టెలికం అదనపు డీజీ నాగేశ్ రావు స్పష్టం చేశారు.సికింద్రాబాద్ ప్యారడైజ్ వద్ద ఉన్న బిఎస్ఎన్ఎల్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మీడియాతో మాట్లాడుతూ తెలుగు ప్రజలలో దూరసంచార విభాగానికి సంబంధించి మరింత అవగాహన కల్పించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. సంచార సారథి పోర్టల్ సిఈఐఆర్ సహకారం తో దొంగలించబడిన మొబైల్ ఫోన్లను సులభంగా గుర్తించి తిరిగి వినియోగదారులకు అందించేందుకు ఈ ప్రక్రియ ఉపయోగ పడుతుందని అన్నారు. ఇటీవల కాలంలో తెలుగు రాష్ట్రాల్లో నాలుగు లక్షలకు పైగా సెల్ ఫోన్లు వినియోగదారులు కోల్పోయినట్లు ఫిర్యాదులు వచ్చిన క్రమంలో దాదాపు లక్ష ఫోన్లను ఈ యాప్ ద్వారా తిరిగిఅందించినట్లు పేర్కొన్నారు.సంచార సారథి పోర్టల్ లోని చక్షు మాడ్యూల్ ద్వారా సైబర్ మోసాలను గుర్తించి వ్యక్తిగత డేటా దొంగిలించే కాల్స్,ఆర్థిక మోసాలను నివారించవచ్చు అని అన్నారు. ప్రజలంతా సంచార సారథి పోర్టల్ వినియోగించు కోవాలని ఆయన సూచించారు.సైబర్ నేరాల పట్లఎప్పటి కప్పుడు అప్రమత్తంగా ఉంటూ తగిన జాగ్రత్తలు పాటించాలని,విదేశాల నుండి లేదా అనుమానాస్పద




కాల్స్ వచ్చినప్పుడు వెంటనే వారు ఎక్కడినుండి చేస్తున్నారో కనుక్కోవచ్చని వివరించారు.సంబుద్ధ గ్రామపంచాయతీ ప్రాజెక్టు కింద తెలంగాణలో 258 గ్రామాలు ఎంపిక చేసి కనెక్షన్లు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు...

# శ్రీ విశ్వ జ్యోతి స్కూల్లో ఉత్సాహంగా క్రీడోత్సవాలు







**వెంకటాపురం (తెలంగాణ పత్రిక ) నవంబర్ 12 (ములుగు జిల్లా):**

వెంకటాపురం మండలంలోని ప్రముఖ విద్యాసంస్థ శ్రీ విశ్వ జ్యోతి స్కూల్లో క్రీడోత్సవాల రెండవ ఉత్సాహంగా సాగింది. ఈ క్రీడలను స్కూల్ కరస్పాండెంట్ %డ% ప్రిన్సిపల్ ఎస్. రామకృష్ణ ప్రారంభించారు. విద్యార్థుల్లో, క్రీడా స్ఫూర్తిని పెంపొందించేలా ప్రోత్సాహం అందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ, "చదువుతోపాటు క్రీడల్లో కూడా పిల్లలు ముందంజలో ఉండాలి. మంచి శరీర దారుఢ్యం, చురుకైన మేధస్సు కలిగిన విద్యార్థులే సమాజానికి ఆదర్శంగా నిలుస్తారు" అని తెలిపారు. క్రీడా కార్యక్రమాల్లో స్కూల్‌కు చెందిన అందరూ టీచర్లు చురుకుగా పాల్గొని పిల్లలతో కలిసి ఆటలను ఉత్సాహంగా నిర్వహించారు. పిల్లల ఆనందం, ఉత్సాహం స్కూల్ ప్రాంగణం మొత్తాన్ని హర్షధ్వనులతో మార్మోగించింది. నవంబర్ 14 ౦ పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి (చిల్డ్రన్స్ డే)ని పురస్కరించుకుని ఈ క్రీడోత్సవాలు నిర్వహిస్తున్నామని ప్రిన్సిపల్ మరియు టీచర్లు తెలిపారు. పిల్లలలో క్రీడాస్ఫూర్తి, జట్టు భావం, సానుకూల దృక్పథం పెంపొందించడమే ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశ్యమని వారు చెప్పారు.

# సిసిఐ కొనుగోలు కేంద్రం వద్ద పత్తి రైతుల ఆందోళన

**నర్సంపేట నవంబర్ 12 తెలంగాణ పత్రిక**

రైతే రాజు రైతే దేశానికి వెన్నుముక అని ప్రభుత్వాలు ఎంతగానో పొగుడుతాయి కానీ రైతు పండించిన పంట మార్కెట్కు తీసుకెళ్లి అమ్ముకునే కాడ మద్దతు రేటు కాడికి వచ్చేసరికి మాత్రం కొర్రీలతో రైతులను ఇబ్బంది పెడుతున్నారని, పత్తి రైతులు ఆవేదన వ్యక్తం చేశారు, వివరాల్లోకి వెళ్తే నర్సంపేట పట్టణ కేంద్రంలో పత్తి సీసీఐ కొనుగోలు కేంద్రం వద్ద 12 శాతం కన్నా ఎక్కువగా ఉన్నదని రంగు మారిందని గింజ పొడవు లేదంటూ నాన రకాల ఇబ్బందులకు గురి చేస్తు తీసుకునేందుకు నిరాకరిస్తున్నారని పత్తి రైతులు బమ్మెలెత్తుతున్నారు, అదేవిధంగా రైతు బానోతు హరి బొలెరో వాహనంలో పత్తి తీసుకురాగా తేమ 12% వచ్చింది కానీ సిసిఐ వాళ్ళు రంగు మారిందంటూ ఇబ్బందికి గురి చేశారంటూ ఉద్వేగానికి లోనయ్యారు, బానోతు హరి మాట్లాడుతూ అధిక వర్షాలతో పత్తి దెబ్బ తిన్నదని





ప్రతి ఏటా ఎకరాకు 12 క్వింటాళ్ల నుండి 16 క్వింటాళ్ల వరకు దిగుబడి వచ్చేదని అలాంటిది ఈ సంవత్సరం చాలా నష్టపోయామని కొద్దో గొప్పో వెళ్ళిన పత్తిని సిసిఐ కొనుగోలు కేంద్రానికి తీసుకువస్తే 12% లోపు తేమ ఉంటేనే పత్తి కొనుగోలు చేస్తామని సిసిఐ అధికారులు తెగేసి చెప్తున్నారని, రైతు హరి ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ప్రత్యేకత పరిస్థితుల్లో రైతుల ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం సడలింపు ఇవ్వాలని కోరుతున్నాను.... నర్సంపేట సిసిఐ ఇన్చార్జి అధికారిని వివరణ కోరగా పత్తి తేమశాతం 8%8110 9%8028 10%7947 11%7866 12%7785 ఈ విధంగా ఉండేలా రైతులు చూసుకోవాలని అన్నారు, ఈ నిబంధనలను రైతులు తప్పక పాటించాలని తెలిపారు.

# పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న ను పరామర్శించిన రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

**కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 12 (తెలంగాణ పత్రిక)**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,**





పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు,కొండం వెంకన్న గౌడ్ తల్లి,కొండం వెంకమ్మ, ఇటీవల మరణించారు.పాల్వంచ మండలం పరిధిలోని జగన్నాధపురం గ్రామంలో ఆమె కుమారుడు అయోధ్య బాబు, గృహంలో ఆమె చిత్రపటానికి,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, పూలమాల వేసి నివాళు లర్పించారు.ఆమె కుమారులు,కొండం పుల్లయ్య, కొండం అర్జునరావు,కొండం వెంకన్న, కొండం అయోధ్య బాబు,లను పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బద్ది కిషోర్,పైడిపల్లి మహేష్,గద్దల రమేష్,మాలోత్ నందా నాయక్,చౌగాని పాపారావు, వై వెంకటేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ వర్కర్స్ ప్రమాద బీమా బకాయిని వెంటనే చెల్లించాలి



**సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పెరుమాళ్ళపల్లి పల్లిమోహన్ రావు**

**(తెలంగాణ పత్రిక నవంబర్ 12 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)**

గ్రామపంచాయతీ వర్కర్స్ ప్రమాద బీమా బకాయిని వెంటనే చెల్లించాలని సిఐటియు ఆధ్వర్యంలో ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్ కు వినతి పత్రం అందజేశారు. గ్రామపంచాయతీ వర్కర్స్ కు రాష్ట్ర ప్రభుత్వము ప్రమాద బీమా కింద పోస్టల్ ద్వారా 520 రూపాయలు ప్రతి సంవత్సరము కార్మికులకు చెల్లించటం జరుగుతుంది కానీ ఈ ప్రమాద బీమా బకాయి రెండు నెలలుగా చెల్లించటం లేదు దీనివలన ఏ ఉద్దేశంతో అయితే ప్రభుత్వం ప్రవేశపెట్టిందో అది నీరు గారి పోతుందని బీమా బకాయి ఉన్నందువల్ల చనిపోయిన కార్మికులకు భీమ వర్తించటం లేదని ఇప్పటికైనా ఈ విషయంలో ప్రభుత్వం అధికారులు చొరవ అధికారులుతీసుకొని వెంటనే గ్రామపంచాయతీ వర్కర్స్ యొక్క పెండింగులో ఉన్న రెండు నెలల బీమా బకాయిని చెల్లించి ఆదుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు ఈ కార్యక్రమం లో సి ఐ టి యు జిల్లా నాయకులు షేక్ బషీరుద్దీన్ జిల్లా ఉపేందర్ వశపొంగు వీరన్న గ్రామపంచాయతీ వర్కర్స్ షేక్ పాష షేక్ బషీర్ ఉప్పులయ్య ఎల్లయ్య శ్రీను గురవయ్య ఉపేందర్ సంగయ్య గోపి శ్యాము రవి తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ ప్రజల గొంతుక అందెశ్రీ



**-చార్లెట్ నార్త్ కరోలినాలో అందెశ్రీకి ఘన నివాళులు**

**-అందెశ్రీ గొప్పతనం గురించి కొనియాడిన టిపిసిసి ఎన్ ఆర్ ఐ సెల్ కన్వీనర్ యల్మా రెడ్డి నరేందర్ రెడ్డి**

**( తెలంగాణ పత్రిక నవంబర్ 12 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)**

ప్రముఖ రచయిత అందెశ్రీ మృతి తెలంగాణ సమాజానికి తీరనిలోటని తిరుమలాయపాలెం మండలం ఏలువారిగూడెం గ్రామానికి చెందిన టిపిసిసి ఎన్ఆర్ఐ సెల్ కన్వీనర్ యల్మారెడ్డి నరేందర్ రెడ్డి తమ యొక్క ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం అమెరికాలో చార్లెట్ నార్త్ కరోలిన లో అందెశ్రీ చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా యల్మారెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, అందెశ్రీ గొప్పతనం గురించి తన భావోద్వేగంతో కూడిన స్వరంతో వివరించారు. జయ జయహే తెలంగాణ గీతం రచించిన అందెశ్రీ, తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించినట్లు తెలిపారు. అందెశ్రీకి ఇటీవల రూ.కోటి పురస్కారం అందించిన ప్రభుత్వం, అందెశ్రీ అసలు పేరు అందె ఎల్లయ్య అని అన్నారు. కాకతీయ యూనివర్సిటీ నుంచి గౌరవ డాక్టరేట్, అశువు కవిత్వం చెప్పడంలో అందెశ్రీ దిట్ట అని అన్నారు. 2006లో గంగ సినిమాకు అందెశ్రీకి నంది పురస్కారం అందుకున్నట్లు తెలిపారు. అందెశ్రీకి ముగ్గురు కుమార్తెలు, కుమారుడు ఉన్నారన్నారు. 2014లో అకాడమిఆఫ్ యూనివర్సల్ గ్లోబల్ పీస్ డాక్టరేట్, 2015లో దాశరథి సాహితీ పురస్కారం అందుకున్న అందెశ్రీ అని తెలిపినారు. అందెశ్రీ మృతి దళిత బహుజన సమాజానికి తీరనిలోటని, తెలంగాణ సమాజానికి తీరని లోటని, భవిష్యత్తు తరాలు ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని, ఈ సందర్భంగా టిపిసిసి ఎన్ఆర్ఐ సెల్ కన్వీనర్ యల్మారెడ్డి నరేందర్ రెడ్డి సమస్త తెలంగాణ ప్రజానీకానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నవీన్ మలిపెద్ది పవన్ కాదారి కృష్ణ పుట్టల్ దిలీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# కోర్టులో హెూంగార్డుగా పనిచేస్తున్న సతీష్ మృతి

**పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- నవంబర్ 12. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-**



మహబూబాబాద జిల్లా, గూడూరు మండల కేంద్రానికి చెందిన రాజాపేట సతీష్, మహబూబాబాద్ కోర్టులో హెూంగార్డుగా పనిచేస్తున్నారు. బుధవారం రోజు తెల్లవారు జామున అనారోగ్యకారణం వల్ల మృతి చెందారు. ఇట్టి మృతి పై స్థానిక గూడూరు పోలీస్ స్టేషన్ ఎస్సై బి. గిరిధర్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు.

## అంతిమ యాత్రలో పాల్గొన్న బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు డాక్టర్ బానోతు సారంగపాణి



నల్లబెల్లి నవంబర్ 12 తెలంగాణ పత్రిక

నల్లబెల్లి మండలం రుద్ర గూడెం బిఆర్ఎస్ గ్రామ పార్టీ నాయకులు నానెబోయిన బిక్షపతి తమ్ముడు నానెబోయిన రాజయ్య అనారోగ్యంతో మృతి చెందగా వారి భౌతిక దేహానికి పూల మాల వేసి, నివాళులు అర్పించి, వారి అంతిమయాత్రలో పాల్గొన్న బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బానోతు సారంగపాణి, పాక్స్ చైర్మన్ చెట్టు పల్లి మురళీధర్, క్లస్టర్ ఇంచార్జ్ లు గందే శ్రీనివాస్ గుప్తా,ఇంగ్లీ శివాజీ,గ్రామ పార్టీ అధ్యక్షుడు మురాల ప్రతాప్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ నూటెంకి సూరయ్య, మాజీ సర్పంచులు నానెబోయిన రాజారాం యాదవ్,నూనావత్ మగ్య, పాక్స్ డైరెక్టర్ మంద రాజిరెడ్డి, గ్రామ యూత్ అధ్యక్షులు కన్నెబోయిన.దిలీప్, మండల యూత్ ఉపాధ్యక్షుడు,అనిశెట్టి వినోద్, తోట మొగిలి, రఘుసల లింగయ్య, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, మండల, గ్రామ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు అంతిమయాత్ర లో పాల్గొన్నారు.

## బీసీలను మోసం చేస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు



-రాజ్యాంగ సవరణ ద్వారానే 42% రిజర్వేషన్ కల్పించాలి!
-సీఎం రేవంత్ రెడ్డి అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలి!
-బీసీలు సంఘటితంగా పోరాడాలి!
-ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ మాదాసి సురేష్!
-బీసీల ధర్మ పోరాట దీక్షకు సంఘీభావం!

ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి నవంబర్ 12 తెలంగాణ పత్రిక

బీసీలకు విద్య,ఉద్యోగాలతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించే విషయంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు అన్ని రాజకీయ పార్టీలు మోసం చేస్తున్నాయని ప్రజాసంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్ ధ్వజమెత్తారు.బుధవారం కాకతీయ యూనివర్సిటీలో బీసీ విద్యార్థి జేఏసీ జిల్లా అధ్యక్షుడు ఆరేగంటి నాగరాజు ఆధ్వర్యంలో చేపట్టిన బీసీల ధర్మ పోరాట దీక్ష 3వ రోజుకు చేరుకుంది. ఈ దీక్షలో పాల్గొని సంఘీభావం ప్రకటించిన మాదాసి సురేష్ మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని, న్యాయస్థానాల్లో నిలువవని తెలిసినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం మోసపూరిత విధానంతో అసెంబ్లీ తీర్మానంతో పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లు2018ను తీసుకువచ్చిందన్నారు.విద్య, ఉద్యోగాలతో పాటు స్థానిక ఎన్నికలకు సంబంధించిన రెండు బిల్లులతోపాటు ఆర్డినెన్స్ ను సైతం హైకోర్టు కొట్టి వేసిందని,రాజ్యాంగ సవరణ ద్వారానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ను కల్పించి, రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్లో పొందపరచాలని అందుకు కేంద్ర ప్రభుత్వంపై బిజెపి నాయకులతోపాటు అన్ని రాజకీయ పార్టీల నాయకులు ఒత్తిడి తేవాలని అందుకు సీఎం రేవంత్ రెడ్డి అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లాలని డిమాండ్ చేశారు.42 శాతం రిజర్వేషన్ సాధించేవరకు బీసీలంతా ధర్మ పోరాట దీక్ష స్ఫూర్తిగా సంఘటితంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డెమొక్రటిక్ స్టూడెంట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఉప్పుల శివ, కేయూ స్కాలర్ కాయిత నాగరాజు,బీసీ విద్యార్థి జేఏసీ నాయకులు శేర్ల రవితేజ,ఠాకూర్ అజయ్,బొంత రాజశేఖర్,ముడిత రాంబాబు అప్పోజు హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండగా ఇందిరమ్మ ఇండ్ల పథకం

కామారెడ్డి, నవంబర్ 12, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలం కళ్యాణి గ్రామానికి చెందిన వెంకవ్వ కుటుంబం ఇన్నాళ్లుగా పూరి గుడిసెలో జీవనం సాగిస్తూ, ఒక సొంత ఇంటి కోసం ఎదురుచూస్తూ ఉన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద, ఎమ్మెల్యే మదన్ మోహన్ గారి కృషి, పర్యవేక్షణతో ఆ కుటుంబానికి ఇల్లు మంజూరు కావడంతో పాటు, రెండు లక్షల రూపాయలు వారి బ్యాంకు ఖాతాలో జమ కావడం జరిగింది.సొంత ఇంటి కల నిజమై ఆనందంతో మురిసిపోయిన వెంకవ్వ గారి కుటుంబసభ్యులు, తమ జీవితంలో వెలుగు నింపినందుకు ఎమ్మెల్యే మదన్ మోహన్ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఇందిరమ్మ పథకం ద్వారా ప్రతి నిరుపేద కుటుంబం సొంత ఇల్లు కలను సాకారం చేయడం లక్ష్యంగా, ఎమ్మెల్యే మదన్ మోహన్ గారు నిరంతరం కృషి చేస్తున్నారు. ఆయన కృషితో ఎల్లారెడ్డి నియోజకవర్గ వ్యాప్తంగా ఇళ్ల నిర్మాణాలు వేగవంతంగా సాగుతూ, గ్రామీణ కుటుంబాల జీవితాల్లో కొత్త ఆశలను నింపుతున్నాయి.

## మాదక ద్రవ్యాల నివారణ పట్ల అవగాహన కల్పించాలి..జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదలి

వరంగల్ జిల్లా
నవంబర్ 13

జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో బుధవారం ఏర్పాటు చేసిన జిల్లా నార్కోటిక్ కమిటీ మీటింగ్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, మాదక ద్రవ్యాల రవాణా నియంత్రణ నివారణ పట్ల అవగాహన కల్పించాలి సంబంధిత అధికారులను ఆదేశించారు .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలు, కాలేజీల, ప్రాంగణంలో విద్యార్థిని విద్యార్థులకు మత్తు పదార్థాల విక్రయ దారులను కనిపెట్టాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.అదేవిధంగా జిల్లాలో స్ఫూర్తి కార్యక్రమంలో నార్కోటిక్ అధికారులను భాగంచేసి విద్యార్థిని విద్యార్థులకు అవేర్నెస్ కల్పించాలని అన్నారు. ప్రస్తుత విద్యార్థులు రేపటి బావిభారత పౌరులుగా తీర్చిదిద్దుటకు విద్యాలయాలు, సమాజం మంచి మార్గం నిర్దేశకాలు అవ్వాలని, అందుకు సంబంధిత శాఖల అధికారులు,టీచర్లు,తల్లిదండ్రులు బాధ్యత తీసుకొని వారి రోజువారి దినచర్య ఆధారంగా వారి ప్రజ్ఞను అంచనావేసి వారిని భవిష్యత్ తరాలకు. వారసులు గా తీర్చి దిద్దాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.జిల్లాలోని ట్రస్పోర్ట్ శాఖలు రైల్వే ,బస్సు స్టాండ్స్ ఏరియాలను తరచూ పోలీసులు పెట్రోలింగ్ చేసినట్లు అయితే మత్తు పదార్థాల నివారణ అరికట్టవచ్చున్నారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో అనునిత్యం మత్తు పదార్థాలు రవాణా లో పెట్రోలింగ్ చేయాలని ,స్కూల్స్ కాలేజీల లోని కూడా తరచూ అవేర్నెస్ కల్పించాలని డీసీపీ ఈస్ట్ జోన్ అధికారి అంకిత్ కుమార్ సక్వాల్ సంబంధిత అధికారులకు పలు సూచనలు ఇచ్చారు.స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం వారోత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఏసిపి వరంగల్ శుభం, నర్సంపేట ఏసిపి రవీందర్ రెడ్డి, వర్ధన్నపేట ఏసీపి నరసయ్య, బి రమేష్ చందర్, డిప్యూటీ డిఎంహెచ్ ఓ డాక్టర్ ప్రకాష్, డాక్టర్ భరత్ కుమార్ సైకాలజిస్ట్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి రేవంత్ గారిని కలిసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గారు



నర్సంపేట నవంబర్ 12 తెలంగాణ పత్రిక

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని జూబ్లీహిల్స్ లోని తన నివాసంలో నేడు నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు..ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు, రహదారులు, నీటి వనరులు, విద్య సంస్థల అభివృద్ధి, ప్రజా సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో చర్చించి వివరాలను అందజేశారు..అఈ కార్యక్రమంలో నల్లగొండ పార్లమెంట్ సభ్యులు భువనగిరి కుందూరు రఘువీర్ రెడ్డి , భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు..

## పాలకీడు మండలన్ని అభివృద్ధి పథంలో ఉంచుతాము



నవంబర్ 12 ( తెలంగాణ పత్రిక )

సర్వతోముఖాభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్నాన్నని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి యన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.పాలకీడు మండలంలో పలు రోడ్డు పనులకు అలాగే సబ్ స్టేషన్ నిర్మాణం పనులకు ఆయన బుధవారం శంకుస్థాపన చేశారు. పాలకవీడు మండలం, మూసి ఒడ్డు సింగారంలో రూ. 01.08 కోట్లతో మూసి ఒడ్డు సింగారం నుండి రోళ్ల వారి గూడెం వరకు బీటి రోడ్డు,యల్లాపురం లో రూ. 03.02 కోట్లతో 33/11 కెవి సబ్ స్టేషన్ నిర్మాణానికి అలాగే బెట్టే తండాలో రూ. 03.50 కోట్లతో బెట్టెతండ నుండి శూన్య పహాడ్ వరకు బిటి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ గిరిజనులు ఎక్కువగా ఉండే పాలకీడు మండలంలో రూ.400 కోట్లతో 10,000 ఎకరాలకు నీరు అందించే జవహర్ జానపహాడ్ లిఫ్ట్ ఇరిగేషన్, బెట్టే తండా లిఫ్ట్ ఇరిగేషన్ పనులు త్వరలో పూర్తయి గిరిజన రైతులకు సాగునీరు అందజేసి మండలాన్ని సస్యశ్యామలం చేస్తానన్ని తెలిపారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి వ్యవసాయ, గృహ అవసరాలకు ఎలాంటి అంతరాయము లేకుండా మెరుగైన విద్యుత్ సేవలు అందించేందుకు నూతన సబ్ స్టేషన్ లు నిర్మించామని మంత్రి తెలిపారు.కష్ట కాలంలో పాలకీడు మండలం నాకు అండగా ఉందని కృతజ్ఞతగా మీ ఉత్తమన్న ఈ ప్రాంత ప్రజల జీవితాలలో వెలుగులు నింపేందుకు నిరంతరం కృషి చేస్తాడని ఇంకా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఎస్పి కే నరసింహ, ఆర్డీఓ శ్రీనివాసులు,పీ ఆర్ ఈ ఈ వెంకటయ్య, టి జి ఎస్ పీ డి సి యల్ డి ఈ వెంకట కిష్టయ్య,తహసీల్దార్ కమలాకర్,అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, తదితరులు ఉన్నారు.

## బోధన్ ట్రాఫిక్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం.

తెలంగాణ దినపత్రిక : నవంబర్ 12.



బోధన్ పట్టణ బస్టాండ్ వద్ద బుధవారం రోజున ట్రాఫిక్ పోలీస్ శాఖ ఏసిపి మస్తాన్ అలీ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్స్ వాన్ డ్రైవర్స్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎసిపి మాట్లాడుతూ ఆటో డ్రైవర్స్ లకు రవాణా నిబంధనలను తెలియజేస్తూ మోటార్ వెహికల్ చట్టం 1988 సెక్షన్ 185 నీ తెలంగాణ ప్రభుత్వం సవరణ చేస్తూ 2019 సం " లో ఆగస్టు 9వ తేదీన ప్రభుత్వం అమలు చేసింది. వాహనదారులు డ్రాగన్ డ్రైవ్ పట్టుబడిన వారికి మొదటిసారి 10000 రూపాయలు జరిమానా రెండవసారి 15000 రూపాయలు జరిమానా మోటార్ వెహికల్ చట్టాన్ని సవరణ చేస్తూ ప్రభుత్వం నిబంధనలు విడుదల చేసింది . ఈ సవరణ చట్టాన్ని అనుసారంగా వాహన దారులకు డ్రైవింగ్ లైసెన్స్, భీమా, వాహన ఫిట్నెస్ , వంటివి తప్పనిసరిగా వాహనదారులు తమ వెంట ఉంచుకోవాలని మోటార్ వెహికల్ సవరణ చట్టం 2019 సంవత్సరము అనుసారంగా వాహనదారులు అన్ని ట్రాఫిక్ నియమాలను పాటించాలని అన్నారు .ఈ సమావేశంలో ఎసిపి సయ్యద్ అలీ, డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలను పూర్తిగా వివరించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ట్రాఫిక్ శాఖ ఏసిపి మస్తాన్ అలీ, బోధన్ ట్రాఫిక్ సిఐ చందర్ రాథోడ్, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది, ఆటో యూనియన్ డ్రైవర్స్, తదితరులు పాల్గొన్నారు.



## ఈర్ల స్వరూప సురేందర్ ను పరామర్శించిన రాష్ట్ర మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ ఎమ్మెల్యే విజయరమణ రావు

పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ 12 ( తెలంగాణ పత్రిక )



పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప సురేందర్ కుమారుడు విశ్వతేజ్ బుధవారం రోజున మరణించగా రాష్ట్ర మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్థానిక ఎమ్మెల్యే విజయ రమణ రావుతో కలిసి విశ్వతేజ్ పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి ఈర్ల స్వరూప సురేందర్‌ను పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు అనంతరం అంతిమయాత్రలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు, డైరెక్టర్లు, సింగిల్ విండో చైర్మన్లు, డైరక్టర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట జిల్లా కేంద్రంలో మినీ రవీంద్రభారతిని నిర్మాణంచేయాలి...

-ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల వెంకన్న...



నవంబర్ 12 ( తెలంగాణ పత్రిక )

సూర్యాపేట జిల్లా కేంద్రంలో కళా ప్రదర్శనలు,సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ కోసం మినీ రవీంద్ర భారతిని నిర్మాణం చేయాలని ప్రజానాట్యం మండలి జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈరోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలోనీ ఎం వి ఎన్ భవన్ లో ప్రజానాట్యమండలి డివిజన్ మహాసభ జరిగింది.మహాసభకు హాజరైన ఆయన మాట్లాడుతూ సూర్యపేట జిల్లా కేంద్రం సాంస్కృతిక,జానపద కళాకారులకు నిలయమని పేర్కొన్నారు. సూర్యాపేట జిల్లాలో ఔత్సాహిక కళాబృందాలు సుమారు 200కు పైగా నమోదయ్యాయని అన్నారు.